@vaartanews @mvnewstv www.mivaartanews.com TGBIL/25/A0512

మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం

హైదరాబాద్
మంగళవారం 26 ఆగస్టు 2025

సంపుటి : 1
సంచిక : 55
పేజీలు : 12 వెల : 5/-



మీ వార్త తెలుగు డిజిటల్ దినపత్రిక
విలేకరులు కావలెను
ఈ క్రింది నెంబర్లకు వాట్సప్ ద్వారా తమ వివరాలు పంపగలరు
9515342857, 8919771016

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తన్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది



SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL


# పల్లె ఎన్నికలకు అంతా సిద్ధం




- పల్లెల్లో లీడర్లుగా ఎదగడానికి రాజకీయ ప్రాబల్యమున్న మద్దతు ధరలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు ఇప్పటినుండి తాము పోటీ చేస్తున్నట్టు ప్రకటించుకుని గ్రామాల్లో రచ్చబండ చర్చలు
- అధికార పార్టీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని తమ మద్దతు ధరలను గెలిపించుకోవాలని అన్ని జిల్లాల పార్టీ నాయకత్వాన్ని కోరుకుంది
- గత ఎన్నికల్లో ఓడిపోయిన బిఆర్ఎస్ బిజెపి పార్టీ కూడా స్థానిక సంస్థల్లో ఎక్కువ గెలిచి తమ చాటుకోవాలని సత్తా ఉన్న అభ్యర్థుల కోసం అన్వేషణ చేస్తుంది.

హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం వచ్చే నెలలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు కసరత్తు చేస్తున్న నేపథ్యంలో నిర్మల్ జిల్లాలో పల్లెల్లో ఎన్నికల వేడి రాజుకుంది. పల్లెల్లో లీడర్లుగా ఎదగడానికి రాజకీయ ప్రాబల్యమున్న మద్దతు ధరలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు ఇప్పటినుండి తాము పోటీ చేస్తున్నట్టు ప్రకటించుకుని గ్రామాల్లో రచ్చబండ చర్చలు ప్రారంభించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మొట్టమొదటిసారిగా ఈ ఎన్నికలు జరగడంతో అధికార పార్టీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని తమ మద్దతు ధరలను గెలిపించుకోవాలని అన్ని జిల్లాల పార్టీ నాయకత్వాన్ని కోరుకుంది. గత ఎన్నికల్లో ఓడిపోయిన బిఆర్ఎస్ బిజెపి పార్టీ కూడా స్థానిక సంస్థల్లో ఎక్కువ గెలిచి తమ చాటుకోవాలని సత్తా ఉన్న అభ్యర్థుల కోసం అన్వేషణ - మిగతా3లో


# దేశానికి అతిపెద్ద సంపద యువతే

- ఉస్మానియా తెలంగాణ పునర్నిర్మాణానికి సిద్ధంగా ఉందాలి
- వర్సిటీలో కలియతిరిగిన రేవంత్
- అవసరమైతే 1000 కోట్లు ఇస్తాం
- ఉస్మానియా వర్సిటీని ఆక్స్‌ఫర్డ్ స్థాయిలో అభివృద్ధి చేస్తా
- యువ నాయకత్వం దేశానికి అవసరం
- విద్యార్థులకు నేను ఇచ్చేది నాణ్యమైన విద్య మాత్రమే
- తలరాతలు మారాలంటే చదువు ఒక్కటే మార్గం
- నేను సీఎం అయ్యాక సామాజిక బాధ్యతగా వర్సిటీలకు వీసీలను నియమించాను.
- "పీవీ నరసింహారావు, చెన్నారెడ్డి, జైపాల్‌రెడ్డి, ఉస్మానియా వర్సిటీ నుంచి వచ్చిన వారే




హైదరాబాద్

ఉస్మానియా యూనివర్సిటీ అభివృద్ధిపై పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటామని, అవసరమైతే రూ.1000 కోట్లు కావాలన్నా ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఓయూను స్థాయిని స్టాన్‌ఫర్డ్, ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయాల స్థాయికి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. విద్యాశాఖ కోసం ఏడాదికి రూ.40 వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. నేటి ఉదయం ఉస్మానియా వర్సిటీలో రూ.90 కోట్లతో కొత్తగా నిర్మించిన దుందుభి, బీమా హాస్టల్ భవనాలను రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం అక్కడే డిజిటల్ లైబ్రరీ, రీడింగ్ రూమ్‌లకు శంకుస్థాపన చేసిన సీఎం రేవంత్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఉస్మానియా యూనివర్సిటీ లేకపోతే తెలంగాణ రాష్ట్రమే ఉండేది కాదు. ఈ యూనివర్సిటీ తెలంగాణ చరిత్రకు నిలువెత్తు సాక్షిగా నిలవాలి. యూనివర్సిటీ అభివృద్ధి కోసం ప్రత్యేకంగా ఇంజనీర్స్ కమిటీని ఏర్పాటు చేసి - మిగతా3లో




## పీఎం మోదీ డిగ్రీ వివరాలు బహిర్గతం చేయాల్సిన అవసరం లేదు

- ఢిల్లీ హైకోర్టు
- ప్రధాని నరేంద్ర మోదీ విద్యార్హతలపై గత కొన్ని సంవత్సరాలుగా వివాదం కొనసాగుతోంది.
- అయితే ఆదేశాలను సవాల్ చేస్తూ హైకోర్టును ఆశ్రయించింది ఢిల్లీ యూనివర్సిటీ.
- మోదీ డిగ్రీ వివరాలను కోర్టుకు అందించేందుకు యూనివర్సిటీ సిద్ధంగా ఉన్నా, అవి అపరిచితులతో పంచుకోవడం గోప్యత ఉల్లంఘన అవుతుందని ఢిల్లీ యూనివర్శిటీ తరపున వాదించిన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా

# మరి మీ ఎంపీలు కూడా ఓట్ చోరీతోనే గెలిచారా?

- మహేష్ కుమార్ ఓట్ చోరీ అంటున్నారు కదా..
- ఇది ఓట్ చోరీ కాదు.. రాహుల్ గాంధీ బ్రెయిన్ చోరీ
- ముస్లింలకు రిజర్వేషన్‌లు పెంచి బీసీల రిజర్వేషన్‌లు తగ్గించే కుట్ర కాంగ్రెస్ చేస్తోంది
- రాష్ట్రంలో కృత్రిమ యూరియా కొరతకు కాంగ్రెస్ కుట్రలు చేస్తుంది
- మంత్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సృష్టిస్తున్న కృత్రిమ కొరత

నిజామాబాద్

తెలంగాణలో సైతం ఓట్ చోరీ జరిగిందంటూ టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ చేసిన వ్యాఖ్యలకు రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామ్ చందర్ రావు స్ట్రాంగ్ కౌంటరిచ్చారు. మహేష్ కుమార్ ఓట్ చోరీ అంటున్నారు కదా.. ఇది ఓట్ చోరీ కాదు.. రాహుల్ గాంధీ బ్రెయిన్ చోరీ అంటూ మండిపడ్డారు. ఏ ఓటర్ లిస్టుతో కాంగ్రెస్ అధికారం చేపట్టిందో అదే ఓటర్ లిస్ట్‌తోనే బీజేపీ కూడా గెలిచిందన్నారు. ఈరోజు(సోమవారం, ఆగస్టు 25) నిజామాబాద్ బీజేపీ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న రామ్ చందర్‌రావు.. కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు. ప్రధానంగా లోక్‌సభ ఎన్నికల్లో ఓట్ చోరీ జరిగిందనే - మిగతా3లో





## ఇవేం దిక్కుమాలిన జోకులు

- బహిరంగ క్షమాపణలు చెప్పండి!
- సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లపై బహిరంగ క్షమాపణలు చెప్పాలని
- వారికి జరిమానాలు కూడా విధించాలని కోర్టు ఆదేశం
- కమెడియన్లకు సుప్రీం కోర్టు ఆదేశం

# 'బండి సంజయ్ సహా బీజేపీ ఎంపీలు దొంగ ఓట్లతో గెలిచారు



- తెలంగాణలో బండి సంజయ్ సహా, బీజేపీ ఎంపీలు దొంగ ఓట్లతో గెలిచారు
- ఆ మాటకు నేను ఇప్పటికీ కట్టుబడి ఉన్నారు
- మాకు తెలంగాణ బీజేపీ ఎంపీల గెలుపుపై అనుమానాలున్నాయి
- ఎలక్షన్ కమిషన్‌కు లేఖ రాస్తాం
- మా నిజామాబాద్ జిల్లాలోనూ దొంగ ఓట్లున్నాయి

కరీంనగర్

తెలంగాణలో బీజేపీ ఎంపీలు దొంగ ఓట్లతో గెలిచారని సంచలన ఆరోపణలు చేశారు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్. రాష్ట్రంలో బీజేపీ ఎంపీల గెలుపుపై తమకు అనుమానాలు ఉన్నాయని అన్నారు. అలాగే, బీహార్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం రాబోతుంది అంటూ జోస్యం చెప్పారు. టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తాజాగా మాట్లాడుతూ.. తెలంగాణలో బండి సంజయ్ సహా, బీజేపీ ఎంపీలు దొంగ ఓట్లతో గెలిచారు. ఆ మాటకు నేను ఇప్పటికీ కట్టుబడి ఉన్నారు. మాకు తెలంగాణ బీజేపీ ఎంపీల గెలుపుపై అనుమానాలున్నాయి. ఎలక్షన్ కమిషన్‌కు లేఖ రాస్తాం. మా నిజామాబాద్ జిల్లాలోనూ దొంగ ఓట్లున్నాయి. అది నేను నిరూపిస్తాను. మహారాష్ట్రలో కోటి దొంగ ఓట్లు నమోదు చేశారు. నిజామాబాద్‌లోనూ మహారాష్ట్ర ప్రజలకు ఓట్లు ఉన్నాయి. కరీంనగర్‌లోనూ ఓ డబల్ బెడ్ రూమ్ ఇంట్లో 69 ఓట్లు ఉన్నట్టు మా దృష్టికి వచ్చింది. ఓట్లు చోరీ చేసే అవసరం కేవలం బీజేపీకే ఉంది. బీహార్ ఎన్నికల్లోనూ అవకతవకలకు ఆస్కారం లేకుండా ప్రజల్ని చైతన్యపర్చేందుకే రాహూల్ గాంధీ పాదయాత్ర చేస్తున్నారు.

# ప్రధాని జైలుకెళ్లినా.. రాజీనామా చేయాల్సిందే



- 'రాజ్యాంగ సవరణ'పై విపక్షాలకు అమిత్ షా కౌంటర్
- వాదోపవాదాల్లేకుంటే చట్టసభలు జీవంలేని రాతి భవనాలే
- నైతికత గురించి నాకు చెప్పొద్దు..
- "విపక్షాలు ఇప్పటికీ కూడా జైలుకు వెళ్తే సులభంగా ప్రభుత్వాలు ఏర్పాటుచేయగలమని అనుకుంటున్నారు.
- ధన్‌ఖడ్ రాజీనామా.. ఎక్కువగా లాగొద్దు




## 3,4 తేదీల్లో జీఎస్టీ కౌన్సిల్ సమావేశాలు

- కేంద్ర ప్రభుత్వం తీసుకురాబోతున్న ST సంస్కరణలపై చర్చ
- మార్పులు, సామాన్య ప్రజలకు లభించే ఉపశమనం కాకుండా, కౌన్సిల్ ప్రభుత్వం ప్రతిపాదించిన 2-రేట్ ఊూ నిర్మాణంపై కూడా

# యూరియా కోసం బారులు తీరిన రైతన్నలు

- ఎరువుల కోసం ఆధార్ కార్డ్ చెప్పుల లైన్లు
- రాత్రింబవళ్ళు పడిగాపులు కాసి కాసి నశించిన రైతులు
- ప్రజా పాలన అంటే ఇదేనా

**సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం ఆగస్టు 25 మీ వార్తా ప్రతినిధి :** హత్నూర మండలం కాసాలా దౌల్తాబాద్, ప్రాథమిక వ్యవసాయ శాఖ సహకార సంఘం హత్నూర, షాపుల ఎదుట ఉదయాన్నే ఆరు గంటల సమయంలో రైతులు లైన్లో క్యూలు ఆధార్ కార్డులతో వేచి చూస్తున్నారు. ఇంత గోసా ఎప్పుడు పడలేదని రైతులు మండిపడ్డారు.పలు రైతులు మాట్లాడుతూ.. నాట్లు వేసిన నుంచి వరి వేసినట్లే ఉన్నాయని అన్నారు. సమయానికి యూరియా లేకపోవడం వల్ల అనేక సమస్యలు ఎదుర్కొంటున్నామని తెలిపారు. కలుపు తీసే సమయం కాబట్టి రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంచాలని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.హత్నూర మండలంలో వివిధ గ్రామాల రైతులు యూరియా కోసం ఇబ్బందులు ఎదుర్కోవడం చాలా దురదృష్టకరమైన విషయం యూరియా కొరతను అరికట్టడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని చెప్పడానికి వీడియోలే నిదర్శనం రైతులు




సత్యసాయి ఫర్టీలైజర్ దౌల్తాబాద్

వేసిన పంటలకు సరిపడా ఎరువులు దొరకడం లేదన్నారు ఎరువుల కోసం వ్యవసాయ పనులు వదులుకొని దుకాణాల వెంట తిరగాల్సి వస్తోందన్నారు. దుకాణాదారులు రైతులకు ఒకటి రెండు బస్తాలకంటే ఎక్కువ ఇవ్వడం లేదని, ఇచ్చే యూరియా బస్తాలకు రైతుల ఆధార్ కార్డులు పాస్బుక్ జిరాక్స్ తీసుకొని క్యూ నిలబడితేనే ఒక్కొక్కరికి రెండు చొప్పున ఇస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రైతులు యూరియా కోసం పడిగాపులు కాస్తున్నారు. అరకొరగా అందుబాటులో ఉన్న యూరియా కోసం ఉదయం నుంచి సాయంత్రం వరకు రైతులు నిరీక్షిస్తున్నారు. రోజంతా యూరియా కోసం క్యూలో ఉన్నా రైతులకు పలు ఆంక్షలు పెడుతూ రెండు బస్తాలు అందజేసి అధికారులు చేతులు దులుపుకొంటున్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ గతంలో




ఎన్నడూ యూరియా కొరత లేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో సరిపడా యూరియా దొరకడం లేదన్నారు. యూరియా కోసం ఇబ్బందులు పడుతున్నా సీఎం రేవంత్‌రెడ్డి పట్టించుకోవడం లేదని విమర్శించారు. కేసీఆర్ పాలనలోనే రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉండేవని గుర్తుచేశారు.

# రాజకీయాలకు అతీతంగా సీఎంఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ





- ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్

నిర్మల్ జిల్లా (ఆగస్టు 25) మీ వార్త ప్రతినిధి

రాజకీయాలకతీతంగా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేయనున్నట్లు ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ తెలియజేశారు. సోమవారం భైంసా లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఒక్క 103మంది లబ్ధిదారులకు 23లక్షల 63 వేల రూపాయలు సిఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయాన్ని అందించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజలు అనారోగ్యం బారిన పడితే ప్రభుత్వం తరఫున సహాయం అందించడమే ముఖ్యమంత్రి సహాయ నిధి ధ్యేయమన్నారు. ఇందులో ఎ లాంటి రాజకీయాలకు తావు లేదని ప్రజలు నేరుగా వచ్చి తమ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. గతంలో ఎన్నడు లేనివిధంగా వేలాది చెక్కులను 20 నెలల కాలంలో అందించడం జరిగిందన్నారు. సహకరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, జిల్లా ఇన్చార్జిమంత్రికి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. పేద ప్రజల సంక్షేమమే తన ధ్యే%శ్రీ% యమని విద్య, వైద్యం, సాగు నీరు అందించడమే ధ్యేయంగా ముందుకు సాగుతానన్నారు. ఎన్నికల అప్పుడే రాజకీయాలని సంక్షేమ ఫలాలు అర్హులైన పేదవారికి అందించడమే తన ధ్యేయమన్నారు. కార్యక్రమంలో బిజెపి మండలాల అధ్యక్షులు రావుల రాము, సిరం సుష్మారెడ్డి, లక్ష్మారెడ్డి, పోతన్న, నాయకులు సురేష్ జాధవ్, గణేష్ పటేల్, మాజీ సర్పంచ్ సచిన్, రాము, దిగంబర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# బిందేశ్వర్ ప్రసాద్ మండల ఆశయాలు అమలు చేయుటకై బీసీలు ఉద్యమించాలి.

## బీసీ ఉద్యమ నేత సుంకేట పోశెట్టి

నిర్మల్ జిల్లా (ఆగస్టు 25) మీ వార్త ప్రతినిధి

సోమవారం భైంసా పట్టణంలోని తన నివాసంలో బిందేశ్వర్ ప్రసాద్ మండల యొక్క జయంతిని పురస్కరించుకొని, వారి చిత్రపటానికి, బీసీ ఉద్యమ నేత సుంకెట పోశెట్టి ఆధ్వర్యంలోపూలమాల లను వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈసందర్భంగా, ఆయన మాట్లాడుతూ... బీపీ మండల అంటె బిందేశ్వర్ ప్రసాద్ మండల అని ఇ మహానీయుడు, బీహార్ లోని సహరసలో ఆగస్టు 25.1918.న యాదవ కుటుంబం లో జన్మించిన ఈయన 1968. న బీహార్ ముఖ్య మంత్రి గా కాంగ్రెస్ మద్దతు తొ అయ్యారు. కానీ కాంగ్రెస్ నాయకుల అవినీతి పై కమిషన్ వేయగా, ఆ రిపోర్టుబయటకు రావద్దన్న ఇందిరా గాంధీ కోరికను తిరస్కరించడం వలన, కాంగ్రెస్ మద్దతు ఉపసంహరించు కోవడం తొ 30. రోజుల్లో రాజీనామా చేశారు.1972,1977, 1980వరకు పార్లమెంట్ సభ్యునిగా పని చేశారు. ఆ తర్వాత 1978లొ ఏర్పడ్డ జనతా పార్టీ మొరార్జీ ప్రభుత్వం బీపీ మండల ఆధ్వర్యంలో రెండవ కమీషన్ ఏర్పాట్ చేసింది.1979జనవరి 1న నియమించ బడిన బీపీ మండల కమిషన్ ఓబీసీ లకు గుర్తించుటకు11ప్రమాణాలనుతీసుకుంది. వాటిని సామాజిక, ఆర్థిక, విద్యా, అనే మూడు ప్రధాన శిరికలకింద వర్గీకరించింది. దేశం లొ 3743కులాలకు చెందిన జనాభాలో 52శాతం గల వారిని వెనక బడిన తరగతులు గా గుర్తించింది. జాతీయ స్థాయిలో బీసీ సంఘాల పోరాటం వల్ల వీపీ సింగ్ నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం ఆగస్టు 7, 1990న మండల కమిషన్ సిఫార్సుప్రకారం విద్యా, ఉద్యోగాల్లో ఇతర వెనక బడిన తరగతులకు రిజర్వేషన్ లు ఇస్తున్నట్లు ప్రకటించింది. ఆగస్టు 13. నఉత్తర్వులు జారీచేసింది. దీనికి వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా బీజేపీ మందిరం పేరుతో రథ యాత్ర చేసి బీసీల విషయాన్ని పక్కా దారి పట్టించింది. మండల సిఫార్సులను అనుకూలంగా జాతీయ స్థాయిలో శరత్ యాదవ్, ములాయం సింగ్ యాదవ్, లాలూ ప్రసాద్ యాదవ్ లాంటి వారు ఓబీసీ లకు నాయకత్వం వహించి అగ్రభాగాన నిలిచారు.1990సెప్టెంబర్ లొ కొందరు సుప్రీం కోర్టులో ప్రభుత్వ ఉత్తర్వులకు వ్యతిరేకంగా కేసు వేసి ప్రభుత్వ ఉత్తర్వులు రాజ్యాంగాప్రమానికతను, అందులో ప్రధానంగా కులం వెనుకు బాటు తనానికి నమ్మకమైన, సూచిక కాదని సవాల్ చేశారు. సుప్రీం కోర్టు 5గురు న్యాయ మూర్తుల ధర్మాసనం ప్రభుత్వ ఉత్తర్వులను తాత్కాలికంగా, నిలిపి వేసినప్పటికీ 16నవంబర్ 1992తుది తీర్పులో కులం వెనుక బాటు తనానికి ఆమోదమైన సూచికఅని అభిప్రాయ పడింది. ప్రభుత్వ ఉత్తరాలను సమర్థించింది. కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ లలో ఓబీసీలకు రిజర్వేషన్ల ను చివరకు 1992అమలులోకి వచ్చాయి. కాని 1993ఇందిరా సహాని కేసులో సుప్రీం కోర్టు ఓబీసీ రిజర్వేషన్ల కు క్రిమిలేయర్ మెలిక పెట్టింది. మండల 40సిఫార్సు లలో 39. సిఫార్స్ లు ఇప్పటికీ అమలు కావడం లేదు. కేవలం 1సిఫార్స్ మాత్రమే అసంపూర్తిగా అమలు




ఔతుంది. దాని ప్రకారం 27శాతం రిజర్వేషన్ లను అమలు చేస్తున్నప్పటికీ,ప్రభుత్వాలకు, బీసీల పై ఇప్పటికీ చిత్త శుద్ధి లేక పోవడం తో ఓబీసీ లకు ఇంత వరకు ప్రాతి నిధ్యం తక్కువగానే, ఉంది. కావున ఇకనైనా బీపీ మండల కమిషన్ నివేదికను పూర్తి స్థాయిలో అమలు చేసే పార్టీలకే బీసీల మద్దతు నిచ్చి బీసీల చిరకాలపు కోరికలను నెరవేర్చు కోవాలంటే బీపీ మండల కమిషన్ ఇచ్చిన నివేదిక ప్రకారం బీసీలకు న్యాయం చేయాలని పోశెట్టి అన్నారు. ఈ కార్యక్రమంలో, సుంకెట పోశెట్టి, గణేశ్, సాయన్న, లస్మన్న, భోజరాజు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## కరాటేలో రణ్వీర్ తైక్వాండో విద్యార్థుల ప్రతిభ: మాస్టర్ రమేష్

జవహర్ నగర్,మీ వార్త ఆగస్టు 25:

ఇండో-నేపాల్ కరాటే ఛాంపియన్ షిప్ లో రణ్వీర్ తైక్వాండో విద్యార్థులు పాల్గొని ప్రతిభను చాటారు. ఇటీవల నిర్వహించిన ఛాంపియన్షిప్ పోటీల్లో రణ్వీర్, శ్రేయాస్ తైక్వాండో అకాడమీ విద్యార్థులు పాల్గొని 9బంగారం, 2 వెండి పతకాలు సాధించారు. ఈ సందర్భంగా మాస్టర్ రమేష్ మాట్లాడుతూ ఆత్మరక్షణకు కరాటే దోహదం చేస్తుందని, ప్రతి ఒక్కరూ.. నేర్చుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఛాంపియన్ షిప్ లో గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో తైక్వాండో విద్యార్థులు పాల్గొన్నారు.



ఇండో-నేపాల్ ఛాంపియన్ షిప్ గెలుపొందిన విద్యార్థులను అభినందిస్తున్న మాస్టర్ రమేష్

## ఘనంగా తీజ్ పండుగ వేడుకలు

నిర్మల్ జిల్లా (ఆగస్టు 25) మీ వార్త ప్రతినిధి



నిర్మల్ జిల్లా కుబీర్ మండలంలోని రంజని గ్రామంలో తీజ్ పండుగను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు, యువతులు సాంప్రదాయ దుస్తుల్లో అలంకరించుకొని వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. పల్లకీ, కోలాటాలు, పూజలు, పాటలు తదితర కార్యక్రమాలతో గ్రామమంతా ఉత్సవ వాతావరణంగా మారింది.. మహిళలు తీజ్ దేవిని ఆరాధిస్తూ ఉపవాస దీక్షలు చేపట్టి, కుటుంబ సుభిక్షత కోసం ప్రార్థనలు చేశారు. యువకులు, చిన్న పిల్లలు సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. గ్రామ పెద్దలు, నాయకులు ఈ ఉత్సవాన్ని సమర్థవంతంగా నిర్వహించారు.గ్రామంలో ఇలాంటి సంప్రదాయ పండుగలు మానవ సంబంధాలను బలపరుస్తాయని, యువతకు సాంప్రదాయాలపై అవగాహన పెరుగుతుందని స్థానికులు పేర్కొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం లో అలసత్వం తగదు జీ డబ్ల్యూ ఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

- బల్దియా ప్రధాన కార్యాలయం లో గ్రీవెన్స్ కార్యక్రమం....
- ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన కమిషనర్....
- వివిధ విభాగాలకు సంబంధించి 88 ఫిర్యాదుల స్వీకరణ.....





మీ వార్త న్యూస్25 ఆగస్టు:
వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం లో అలసత్వం తగదని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. సోమవారం గ్రీవెన్స్ (ప్రజావాణి) కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రదాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో కమిషనర్ పాల్గొని ప్రజల నుండి దరఖాస్తు లను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు.

ఈ సందర్భం గా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా.....

1.ఇంజనీరింగ్....34
2.హెల్త్ & సానిటేషన్.....06
3.ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ)..01
4.టౌన్ ప్లానింగ్...45
5.నీటి సరఫరా.....02
మొత్తం = 88

ఈ కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి , ఇన్చార్జి ఎస్ ఈ, సిటీ ప్లానర్ లు మహేందర్ రవీందర్ రాడేకర్ డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి హెచ్ ఓ లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి నగర మేయర్ గుండు సుధారాణి.

మీ వార్త న్యూస్ 25 ఆగస్టు :
వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.




వర్షాకాలం లో సీజనల్ వ్యాధులు ప్రబల కుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను పాటల ద్వారా ప్రజలలో చైతన్యం కలిగించడానికి ఏర్పాటు చేసిన కళాజాత ప్రదర్శన కార్యక్రమాన్ని బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణలో జెండా ఊపి ప్రారంభించిన నగర మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ చాహత్ బాజ్ పాయ్.... ఈ కార్యక్రమం లో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఏం హెచ్ ఓ డా.రాజేష్ సూపరిండెంట్ దేవేందర్,సానిటరీ సూపర్ వైజర్ లు భాస్కర్ గోల్కొండ శ్రీను సానిటరీ ఇన్స్పెక్టర్ లు ప్రకాశ్ భీమయ్య అనిల్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలానికి నీళ్లు రాక కన్నీళ్ళమయం లో చిన్నబీరవల్లి రైతు అన్నలు

పట్టించుకోని మండల నీటిపారుదల శాఖ అధికారులు

బోనకల్ ఆగస్టు 25 మీ వార్త ప్రతినిధి నాగరాజు గౌడ్:-





బోనకల్ మండల పరిధి లోని చిన్నబీరెల్లి గ్రామం రెవిన్యూ పరిధిలో ఉన్నటువంటి వ్యవసాయం భూములుకు వైరా ప్రాజెక్ట్ చివరి ఆయకట్టు ప్రాంతంమైన చిన్నబీరవల్లి గ్రామంలోని పంటలకు సాగునీరు వస్తుంది. కానీ కొంత కాలం నుండి వైరా ప్రాజెక్ట్ నుంచి సాగునీరు రాక గ్రామం లోని వరి పైరు పంటపొలాలు నష్టం పోయేలావున్నాయి. ఇప్పటికి అయినా అధికారులు చొరవ తీసుకొని చిన్న బీరవల్లి చివరి ఆయకట్టు 28 నుండి 29 వ తూమ్ వరకు నీటి కాలువల కూడికను తీపించి. చెత్తాచెదారాలను లేకుండా చేసి రైతుల పంట పొలాలకు సాగునీరు అందేలాగా చూడాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం



# దేశానికి అతిపెద్ద సంపద యువతే.

-మొదటిపేజీ తరువాయి

అంచనాలు తీసుకురమ్మని ఆదేశించాను. మీ అవసరాలు ఏవైనా ఉంటే చెప్పండి, మేము నిధులు మంజూరు చేస్తాం" అని రేవంత్ రెడ్డి తెలిపారు. యూనివర్సిటీలో విద్యార్థుల ఆందోళనల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. నేను మళ్లీ ఉస్మానియా యూనివర్సిటీకి వస్తాను. ఆర్ట్స్ కాలేజీ వద్ద ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి నేరుగా నిధులు కేటాయిస్తానని భరోసా ఇచ్చారు. ఆరోజు నిరసనలు తెలిపే వారిని నిరసన తెలపనివ్వండి. ఆ రోజు యూనివర్సిటీలో ఒక్క పోలీస్ కూడా కనిపించకూడదని డీజీపీని ఆదేశిస్తున్నాను. నేను రావొద్దని అడ్డుకునే వారికి సమాధానం చెప్పే ధైర్యం నాకుంది. కొంతమంది రాజకీయ నాయకులు పదవులు పోయాయని బాధపడుతున్నారు. తమ కొడుకులను ప్రోత్సహించలేకపోయారని ఆవేదన చెందుతున్నారు. కానీ వారి ఉచ్చులో మీరు పడొద్దు. సమస్య ఉంటే మాకు చెప్పండి, మా మంత్రులు ఎప్పుడూ అందుబాటులో ఉంటారు" అని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.ఉస్మానియా యూనివర్సిటీ గ్రూప్ 1, 2 లాంటి ఉద్యోగాలు తెచ్చుకోవడానికి కాదు తెలంగాణ సమాజాన్ని పునర్ నిర్మించడానికి అవసరమైన మేధా సంపత్తిని ఆశిద్దామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. 21 ఏళ్లకే ఐఏఎస్, ఐపీఎస్ అయి జిల్లా ఉన్నతాధికారులుగా పరిపాలన సాగిస్తున్నాం. 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు ఓటు హక్కు వయసును తగ్గించుకున్నాం. 21 ఏళ్లకే ఐఏఎస్, ఐపీఎస్ అవుతుంటే అదే వయసులో ఎమ్మెల్యేగా పోటీ చట్టసభల్లోకి ప్రవేశించి ప్రజా సేవ ఎందుకు చేయకూడదని ప్రశ్నించారు. కోదండరాం పై గతంలో జరిగిన కుట్రలను ప్రస్తావిస్తూ, "కోదండరాం సార్‌ను సుప్రీం కోర్టు వరకు లాగి పదవి నుంచి తొలగించారు. ఇదేంటీ పైశాచిక ఆనందం? మేము మళ్లీ ఆయనకు ఎమ్మెల్సీ ఇస్తాం" అని ప్రకటించారు. ప్రభుత్వంపై సోషల్ మీడియా, వాట్సాప్ ద్వారా తప్పుడు ప్రచారం జరుగుతోందని సీఎం ఆరోపించారు. "ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌తో సింహాలు, ఏనుగులు ఉన్నాయని సెంట్రల్ యూనివర్సిటీ దగ్గర అడ్డుకున్నారు. తెలంగాణలో సింహాలు, ఏనుగులు లేవు. కానీ మానవ రూపంలో ఉన్న మృగాలు మాత్రం ఉన్నాయి. వాళ్లు తెలంగాణ సమాజానికి పట్టిన చెదలు. వాళ్లు తిరిగి వస్తే ఉస్మానియా యూనివర్సిటీని కూడా ఉండనివ్వరు," అని ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు."మీ చదువుకు ఏం కావాలో అడగండి. ఉస్మానియా యూనివర్సిటీ అభివృద్ధి చేయడం నా బాధ్యత. తెలంగాణ సమాజం బాగు కోరని అబద్ధాల సంఘం మాటలను నమ్మొద్దు," అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ రెండో సీఎంగా బాధ్యతలు చేపట్టిన నేను పొట్టి శ్రీరాములు పేరును మార్చి రజాకర్లపై పోరాడిన, పాత్రికేయుడిగా రాణించిన సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టుకున్నాం. వాళ్లు మన స్ఫూర్తి ప్రధాతలు. ఐఐఎఫ్‌టీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టాం. కోటి మహిళా యూనివర్సిటీకి వీరనారి చాకలి ఐకమ్మ పేరు పెట్టి వారి పోరాటాన్ని గుర్తించుకున్నాం. కానీ సిద్ధాంతాలు నచ్చక కొందరు మనల్ని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. చిన్న కాలేజీలు, డిగ్రీ కాలేజీల విద్యార్థులను గంజాయికి అలవాటు చేసి ప్రశ్నించాల్సిన యువతను నిర్వీర్యం చేసే ప్రయత్నం జరిగింది. ఒకనాడు దేశంలో, తెలంగాణ సమాజంలో ఇందిరా గాంధీ, పీవీ నరసింహారావు తీసుకొచ్చిన ల్యాండ్ చట్టాలతో దళితులు, గిరిజనులు, పేదలకు ఇండ్ల పట్టాలు



ఇచ్చారు. ఆనాడు భూమి ఉంటే గౌరవం అని ఇందిరమ్మ పోరుతో కాంగ్రెస్ ప్రభుత్వాలు పేదలకు పట్టాలిచ్చాయి. పోడు భూముల పట్టాలు, 25 లక్షల భూములు దళితులు, గిరిజనులు, ఆదివాసీలకు పట్టాలుగా అందాయి. చదువు, చైతన్యం ఉంటేనే రాణిస్తారు. నా వద్ద పంచడానికి భూములు లేవు, ఖజానా లేదు. నేను ఇవ్వగలిగింది నాణ్యమైన విద్య ఒక్కటే. రాష్ట్రంలో భూములు లేవు. పంపకాలు జరిగాయి. 1.50 కోట్ల ఎకరాలు సాగవుతుంటే 96 శాతం చిన్న, సన్నకారు రైతులే ఉన్నారు. ఒకట్రెండు ఎకరాలు ఉన్నవారే. అందుకే మీరు ధనవంతులు కావాలంటే మేం నాణ్యమైన విద్యను అందిస్తాం. విద్యా ప్రమాణాలు పెంచాలంటే ఏం చేయాలన్నా చేయడానికి సిద్ధంగా ఉన్నాం. మీ విలువైన సలహాలు, సూచనలు యూనివర్సిటీ ద్వారా ఇవ్వాలని' సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.

### ఉద్యమాన్ని నిలబెట్టింది మీరే

ఉస్మానియా యూనివర్సిటీ అంటే తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యామ్నాయ పదం. ఓయూ, తెలంగాణ పదాలు అవిభక్త కవలలు లాంటివని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో గర్ల్స్ హాస్టల్, బాయ్స్ హాస్టల్, లైబ్రరీ రీడింగ్ రూమ్ నిర్మాణాలకు రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసిన అనంతరం అక్కడ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. 1917లో నిజాం పాలనలో ప్రారంభమైన ఉస్మానియా యూనివర్సిటీ.. 1935 సమయానికి నిజాం నవాబును పొగుడుతూ పాడటం కాదు. వందే మాతరం పాడి వినిపించిన పీవీ నరసింహారావు ఈ గడ్డమీద నుంచి ధిక్కార స్వరం వినిపించారు. తండాలు, గూడెలు, గ్రామాల్లోని ఎర్రజెండా మోసి ఉద్యమబాట పట్టిన వారికి ఉస్మానియా యూనివర్సిటీ అండగా నిలిచింది. జాతీయ స్థాయిలో హోం మంత్రిగా చేసిన శివరాజ్ పాటిల్ నుంచి మొదలుకుని ప్రపంచ దేశాలతో పోటీ పడేలా దేశ ఆర్థిక వ్యవస్థకు జీవం పోసిన పీవీ ఓయూ పూర్వ విద్యార్థులే. ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు అందుకున్న జైపాల్ రెడ్డి సైతం ఇక్కడ చదువుకున్న వారే.జార్జి రెడ్డి, గద్దర్ అన్నలను అందించిన విద్యాలయం ఉస్మానియా వర్సిటీ. తెలంగాణలో క్రియాశీలక భాగస్వామ్యం తీసుకుని ఎంతో మంది విద్యార్థులు, రాజకీయ నాయకులు, ప్రొఫెసర్లు, లాయర్లు, ఇతర రంగాల్లో ఉన్నవారు రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలకపాత్ర పోషించారు. ఉస్మానియాలో చదువుకునేది గవర్నమెంట్ జాబ్ కోసం కాదు. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రతిబింబించే అడ్డా ఓయూ. ఇక మావల్ల కాదని కాడి కింద పడేస్తే ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు ఉద్యమ జెండా ఎత్తుకున్నాక పరిస్థితి మారిపోయింది. ఓయూ జేఏసీ కన్వీనర్ గా ప్రొఫెసర్ కోదండరాం అనాడు వ్యవహరించారు. రాజకీయ నాయకులు రాష్ట్రం కోసం ఉద్యమం చేస్తుంటే ప్రజలు వారిని అంతగా విశ్వసించలేదు.

మలిదశ ఉద్యమంలో శ్రీకాంతాచారి అమరుడై మనకందరికి మార్గం చూపించాడు. శ్రీకాంతాచారి ప్రాణార్పణతో ఆ కుటుంబానికి ఒరిగిందేమీ లేదు. కానీ మనలో చలనం తీసుకొచ్చాడు. అతడు బతికుంటే గొప్ప స్థాయిలో ఉండి తన కుటుంబానికి ఎంతో చేసేవాడు. కానీ తన ప్రాణాలు అర్పించి రాష్ట్ర సాధన మలిదశ ఉద్యమాన్ని కీలక మలుపు తిప్పాడు. యాదయ్య ఉస్మానియా వర్సిటీ గేటు వద్ద పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకుని జై తెలంగాణ అని నినదించాడు. దేశానికి ఐఏఎస్, ఐపీఎస్, సీఎంలు, లాయర్లు, ఇంజినీర్లను అందించించి ఉస్మానియా యూనివర్సిటీ. 1989-91 ఓయూ విద్యార్థి అయిన సీవీ ఆనంద్ ఐపీఎస్ సాధించిన యంగెస్ట్ పర్సన్. నేడు ఆయన డీజీపీ క్యాడర్‌లో ప్రజలకు సేవలు అందిస్తున్నారు. తెలంగాణ ప్రజలకు ఏ సమస్య వచ్చినా అండగా నిలిచే ఓయూ కళావిహీనంగా తయారైంది. గత పాలనలో ఓయూలో వీసీలు, ప్రొఫెసర్ల నియామకం జరగక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఓయూను నిర్వీర్యం చేసే కుట్ర జరిగింది. మళ్లీ ఓయూకు పూర్వ వైభవం తీసుకొస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ ప్రొ. కోదండరామ్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ కుమార్, ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కాశీం, కార్పొరేషన్ చైర్మన్, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# పల్లె ఎన్నికలకు అంతా సిద్ధం

-మొదటిపేజీ తరువాయి

చేస్తుంది. నిర్మల్ జిల్లాలో 18 మండలాలు ఉండగా నిర్మల్ బైంసా ఖానాపూర్ మున్సిపాలిటీలు ఉన్నాయి. జిల్లాలో స్థానిక సంస్థలైన 400 గ్రామపంచాయతీలు 156 ఎంపీటీసీ స్థానాలు 18 జడ్పిటిసి స్థానాలు., మూడు మున్సిపాలిటీలు, 96 వార్డ్ కౌన్సిల్ స్థానాలు ఉండగా స్థానిక సంస్థల ఎన్నికలు వీటన్నిటికీ నిర్వహించాలని ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.ఇప్పటికీ సర్పంచుల పదవీకాలం ముగిసి 18 నెలలు కాగా జెడ్పిటిసి ఎంపిటిసి మున్సిపల్ పాలకవర్గ ముగిసి ఏడాది దాటిపోయింది. రాష్ట్రంలో అధికార మార్పిడి జరిగిన తర్వాత ఈ ఎన్నికలు కావడంతో అధికార పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో దూకుడుగా ప్రవర్తిస్తూ అన్ని జిల్లాల్లో మెజార్టీ స్థానాలు గెలిపి లక్ష్యంగా పార్టీ శ్రేణులను సిద్ధం చేస్తుంది. ఆయా జిల్లాలకు జిల్లా ఇన్చార్జిల నియమించి సెట్టింగ్ ఎమ్మెల్యే తో పాటు నియోజకవర్గ ఇన్చార్జిలు డిసిసి అధ్యక్షులు మండల కేడర్ తో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు చర్యలు చేపట్టిందిరాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే బీసీ కులగలను చేపట్టి 42 శాతం బీసీలకు సీట్లు కేటాయిస్తామని ప్రకటిస్తూ చట్టం కోసం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి నివేదించింది. అయితే రిజర్వేషన్ల అంశంపై కేంద్ర ప్రభుత్వం ఇప్పటికి ఒక నిర్ణయం తీసుకోకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 42 శాతం రిజర్వేషన్ల ప్రక్రియ ఈ ఎన్నికల్లో చట్టబద్ధంగా అమలు అయ్యే అవకాశం లేదు.అయితే చట్టబద్ధత కాకపోయినప్పటికీ పార్టీ పరంగా బీసీలకు 42 సీట్లు కేటాయించి ప్రతిపక్షాలపై ఒత్తిడి తేవాలని పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశంలో తీర్మానం చేయడం బీసీలకు అత్యధిక సీట్లు వస్తాయని ఆశావాదులు ఎదురుచూస్తున్నారు. అయితే గత ఎన్నికల్లో కొనసాగించిన రిజర్వేషన్లు అమలు చేస్తారా కొత్త రిజర్వేషన్లు మారుస్తారని అంశంపై ప్రభుత్వం ఒక ప్రకటన విడుదల చేస్తే కానీ స్పష్టత వచ్చే అవకాశం లేదు. జిల్లాలో ప్రతిపక్ష పార్టీలు కూడా రిజర్వేషన్ల ప్రక్రియను పక్కకు పెట్టి బలమైన అభ్యర్థులను బరిలో దింపేందుకు వ్యూహం పన్నుతున్నారు. జిల్లాలో మూడు అసెంబ్లీ స్థానాలు ఉండగా నిర్మల్ లో బిజెపి నేత మహేశ్వర్ రెడ్డి ముధోల్ లో ఆ పార్టీ ఎమ్మెల్యే రామారావు పటేల్ ఖానాపూర్ లో అధికార పార్టీ అభ్యర్థి వేడుమ బొజ్జు పటేల్ పటేల్ ప్రాతినిత్యం



వహిస్తున్నారు.టిఆర్ఎస్ పార్టీ విషయానికి వస్తే పార్టీకి ఎమ్మెల్యేలు రాతి నెత్తిన లేకపోగా గ్రామస్థాయిలో ఉన్న క్యాడర్ మొత్తం కాంగ్రెస్ బిజెపి వైపు మొగ్గు చూపడంతో కొందరు లీడర్లు మాత్రమే పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్నారు. ఖానాపూర్ లో ఓడిపోయిన అభ్యర్థి జాన్సన్ నాయక్ నిర్మల్ లో మాజీ జెడ్పి చైర్మన్ రామ్ కిషన్ రెడ్డి, ముధోళ్ళ లోలం శ్యాంసుందర్ కిరణ్ కారే రమాదేవి టిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం తమ మద్దతు ధరలను ఎన్నికల బరిలో దింపేందుకు కార్యచరణ రూపొందించుకున్నారు. అయితే అధికార పార్టీ కాంగ్రెస్ లో ప్రతి నియోజకవర్గంలో గ్రూప్ రాజకీయాలు నడుస్తున్నాయి.నిర్మల్లో డిసిసి అధ్యక్షులు శ్రీహరి రావు మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, ముధోళ్ లో మాజీ ఎమ్మెల్యేలు నారాయణరావు పటేల్ విట్టల్ రెడ్డి, ఖానాపూర్ లో సెట్టింగ్ ఎమ్మెల్యే వేడుమ బుజ్జు పటేల్ పటేల్ మాజీ ఎమ్మెల్యే రేఖా శ్యాం నాయక్ రెండు గ్రూపులుగా విడిపోవడంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో వారి వారి మద్దతుదారులను గెలిపించుకు నేందుకు చాప కింద నీరులా ప్రయత్నాలు సాగిస్తున్నారు. దీనికి తోడు మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల్ గారి నిర్మల్ నియోజకవర్గాలపై తమ పట్టు సాధించే విధంగా రాష్ట్ర మంత్రాలు చేస్తున్నారు.నిర్మల్ జిల్లాలో ఎమ్మెల్యే ఎన్నికలు 18 నెలలు గడుస్తున్న సెట్టింగ్ ఎమ్మెల్యేలపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను ప్రకటించి అందులో కొన్ని పథకాలను అమలు చేసినప్పటికీ రైతులకు రెండు లక్షల రుణమాఫీ పెన్షన్ల పెంపు పై ప్రజల్లో కొంత అసంతృప్తి ఉన్నది. ఎమ్మెల్యేలుగా గెలిచినవారు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడం నిధుల కొరత కారణంగా అభివృద్ధి జరగకపోవడంతో సెట్టింగ్ ఎమ్మెల్యేలపై కొంత వ్యతిరేకత ఉంది, నిర్మల్ నుంచి గెలుపొందిన బిజెపి నేత మహేశ్వర్ రెడ్డి పై కూడా తీవ్ర వ్యతిరేకత ఏర్పడింది.ఆ పార్టీ నాయకులు ఆయనపై బహిరంగంగా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యేగా స్థానికంగా ఉండకపోవడం ప్రజల సమస్యలను పరిష్కరించకపోవడం సీనియర్ నేతలను విస్మరించడంతో మహేశ్వర్ రెడ్డి పై కేడర్ తో పాటు యువకులు కూడా బహిరంగంగానే అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. దీంతో పార్టీలో పని చేస్తున్న ముఖ్య నేతలు జూనియర్ సీనియర్లుగా విడిపోయి ఎవరికి వారే పార్టీ కార్యక్రమాలు నిర్వహించడంతో అసలైన కార్యకర్తలు ఎవరికి మద్దతు పలకాలో అర్థం కాక సైలెంట్ గా ఉండిపోతున్నారు.ముధోల్ నియోజకవర్గంలో కూడా ఇదే పరిస్థితి. ఎమ్మెల్యే పై అంత వ్యతిరేకత లేనప్పటికీ ఒక రెండు వర్గాలు మాత్రమే ఆయన ప్రోత్సహిస్తున్నారని మిగతావారు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. దీంతో బిజెపి మద్దతుదారులు ఆ పార్టీని విడి అధికార కాంగ్రెస్లో చేరేందుకు సిద్ధమవుతున్నట్టు తెలుస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిస్తేనే తమ రాజకీయ ఉనికి ఉంటుందని భావిస్తున్న గ్రామీణ లీడర్లు పార్టీ ముఖ్య నేతల మద్దతు కోసం కృషి చేస్తూనే గ్రామాల్లో వారి వారి అనుచర గణాన్ని ఎన్నికలకు సిద్ధం చేసుకున్నట్టు తెలుస్తుంది. హైకోర్టు సెప్టెంబర్ 30 లోపల ఎన్నికల నిర్వహించాలని ఆదేశించిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా ఎన్నికల నిర్వహించేందుకు సిద్ధమవుతున్న నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికల పోరు మూడు పార్టీలకు రెఫరెండగా కావడంతో తమ మద్దతు దారులను గెలిపించుకునేందుకు పార్టీ ముఖ్య నేతలందరూ కూడా శమటోడ్చి కష్టపడి పని చేయాల్సిందేనని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారుఅయితే గత ఎన్నికల్లో గెలుపొందిన తాజా మాజీ సర్పంచులు ఎంపిటీసీలు, ఎంపీపీలు, జెడ్పిటిసిలు మున్సిపల్ చైర్మన్లు తిరిగి మరొకసారి ఎన్నికల బరిలో నిలిచేందుకు ఉత్సాహాన్ని సూపుతున్నారు. పదేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడంతో ఆ పార్టీలో కష్టపడి పనిచేసిన పార్టీ ముఖ్య కార్యకర్తలు కూడా ఈ అవకాశాన్ని సద్విని చేసుకుని తమ రాజకీయ ప్రాబల్యాన్ని చాటుకునేందుకు ఎన్నికల దోహదపడతాయని భావిస్తూ పల్లె ఎన్నికలకు సిద్ధమవుతున్నారు. అయితే గ్రామీణ ప్రాంత ఓటర్లు మాత్రం ఏ పార్టీ ముగ్గు ఊపుతారోనని అందరూ ఆసక్తిగా చర్చించుకుంటున్నారు

## మరి మీ ఎంపీలు కూడా ఓట్ చోరీతోనే గెలిచారా?

-మొదటిపేజీ తరువాయి

అంశాన్ని ఇక్కడ రామ్ చందర్‌రావు ప్రస్తావించారు. మరి కాంగ్రెస్ ఎంపీలు సైతం దొంగ ఓట్లతో గెలిచారా? అంటూ ప్రశ్నించారు. ' ముస్లింలకు రిజర్వేషన్‌లు పెంచి బీసీల రిజర్వేషన్‌లు తగ్గించే కుట్ర కాంగ్రెస్ చేస్తోంది. రాష్ట్రంలో కృత్రిమ యూరియా కొరతకు కాంగ్రెస్ కుట్రలు చేస్తుంది. దీనిపై మంత్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సృష్టిస్తున్న కృత్తిమ కొరత. రాష్ట్రం లో కాంగ్రెస్ నేతలు యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు. యూరియా సమస్య పై కాంగ్రెస్ పార్టీ రైతులను రెచ్చ కొడుతుంది. ఓటమి భయం తో.. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం భయ పడుతుంది. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు తోడు దొంగలు..ఈ రెండు పార్టీలకు రైతుల గురించి మాట్లాడే అర్హత లేదు. పసుపు బోర్డు నిజామాబాద్ లో ఏర్పాటు చేయటం మామూలు విషయం కాదు' అని రామ్ చందర్ రావు స్పష్టం చేశారు. కాగా, నిన్న(ఆదివారం, ఆగస్టు 24) టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణలోనూ దొంగ ఓట్లున్నాయి.దొంగ ఓట్లతోనే ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు గెలిచారు. దొంగ ఓట్లు లేకపోతే బండి సంజయ్ గెలిచేవారు కాదు. బండిసంజయ్ బీసీ కాదు.. దేశ్‌ముఖ్. కులం మతం లేకపోతే బీజేపీ గెలవదు. దేవుడి పేరుతో మేం ఎన్నడూ ఎన్నికలప్పుడే దేవుడే గుర్తుకొస్తాడు. బీఆర్ఎస్ మూడు ముక్కలైంది.నాల్గవ ముక్క కోసం ఇంకొకరు ఎదురుచూస్తున్నారు. తెలంగాణలో కాంగ్రెస్‌కు తప్ప.. వేరే పార్టీకి అవకాశం లేదు'అని వ్యాఖ్యానించారు.

## రేవంత్ రెడ్డి జేబులో కత్తెర పెట్టుకొని తిరుగుతున్నాడు.. కేటీఆర్ సెటైర్లు



రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీ, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోకుండా, తెలంగాణకు ద్రోహం చేయడంలో మాత్రం కలిసి పనిచేస్తున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రధాని నరేంద్ర మోదీల మధ్య అంతర్గత ఒప్పందం ఉందని, దానివల్ల తెలంగాణ భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఆర్మూరు బీజేపీ నాయకురాలు ఆలూరు విజయభారతి, పలువురు బీజేపీ నాయకులు కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డిపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. "రేవంత్ రెడ్డి జేబులో కత్తెర పెట్టుకొని తిరుగుతున్నారు. గతంలో మా బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన భవనాలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడానికి తాపత్రయ పడుతున్నారు. ఆ కత్తెర పట్టుకుని జాగ్రత్తగా తిరగండి," అంటూ కేటీఆర్ సెటైర్ వేశారు. ఈ రోజు ఉస్మానియా విశ్వవిద్యాలయానికి వెళ్లిన రేవంత్ రెడ్డి.. గతంలో కేసీఆర్ పునాది వేసిన భవనాలను ప్రారంభించి వచ్చారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి మాట్లాడుతున్న 'వికృతమైన' మాటలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు. గత ముఖ్యమంత్రులతో పోల్చి చూసి రేవంత్‌ను బండ బూతులు తిడుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు మరమ్మతులు చేయకపోవడాన్ని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. "గోదావరి నీళ్లను దిగువకు పంపి చంద్రబాబు కడుతున్న కనకచెర్ల ప్రాజెక్టుకు, అక్కడి నుంచి తమిళనాడుకు తరలించేందుకు రేవంత్ కుట్ర చేస్తున్నాడు. ఇది మోదీ, చంద్రబాబు ఆదేశాల మేరకే జరుగుతోంది" అని అన్నారు. మోదీ, చంద్రబాబు ఆదేశాల మేరకే రేవంత్ రెడ్డి గోదావరి నీళ్లను కిందికి పంపించేందుకు కుట్ర చేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. "కాళేశ్వరం నీళ్లు ఆగకుండా, గోదావరి నీళ్లు కిందికి వెళ్లి చంద్రబాబు కడుతున్న బనకచెర్ల ప్రాజెక్టుకు, అక్కడి నుంచి తమిళనాడుకు వెళ్లాలనేది కేంద్రంలోని బీజేపీ, రేవంత్‌కు ఇచ్చిన ఆదేశం. అందుకే రేవంత్ కాళేశ్వరం ప్రాజెక్టుపై పగ పట్టారు," అని కేటీఆర్ తెలిపారు

## జూబ్లీ ఎన్నికలు లిట్మస్ టెస్ట్

**హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను కాంగ్రెస్ పార్టీ సీరియస్ గా తీసుకుంది. ఈ ఎన్నికల్లో గెలిచి హైదరాబాద్ నగరంలో పార్టీ ఎమ్మెల్యే ఉండేలా ప్లాన్ చేసింది. గత ఎన్నికల్లో హైదరాబాద్ నగరంలో ఒక్క సీటు కూడా రాలేదు. అయితే తర్వాత జరిగిన కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో మాత్రం సీటు గెలిచింది. అయితే జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక విషయంలో మాత్రం కాంగ్రెస్ అధినాయకత్వం కూడా ఫోకస్ పెట్టింది. ఉప ఎన్నికల్లో గెలిచి గత రెండేళ్లుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల ప్రజలు తమ వైపు మొగ్గు చూపుతున్నారన్న సంకేతాలు ప్రజల్లోకి బలంగా వెళుతుంది. అందుకే జూబ్లీ హిల్స్ ఎన్నికలలో నేడు గాంధీ భవన్ లో జరిగిన రాజకీయ వ్యవహారాల కమిటీ లో కూడా చర్చ జరిగే ఛాన్స్ ఉంది.... జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో పోటీకి కాంగ్రెస్ పార్టీ నుంచి అనేక మంది ఆశావహులు పోటీ పడుతున్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆకస్మిక మరణంతో ఉప ఎన్నిక అనివార్యమయింది. అయితే త్వరలోనే కేంద్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశముంది. ఈ ఎన్నికలో గెలిస్తే మంత్రి పదవి దక్కుతుందన్న భావన ఎక్కువగా కలగడంతో ఎక్కువ మంది జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో పోటీ చేయడానికి ఉత్సాహం చూపుతున్నారు. అంతేకాకుండా తమ ప్రభుత్వం సినిమా ఇండ్రస్ట్రీకి చేస్తున్న ప్రయోజనాలు, గద్దర్ అవార్డులు, కార్మికులు సమ్మెను పరిష్కరించడం వల్ల తమకు అక్కడ ఓట్లు పడతాయని భావిస్తున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో గెలుపు ఖాయమని భావించి పోటీకి సిద్ధమవుతున్నారు గత ఎన్నికల్లో జూబ్లీ హిల్స్ నియోజకవర్గం నుంచి మాజీ క్రికెటర్ అజారుద్దీన్ పోటీ చేశారు. ఆయన మాగంటి గోపీనాథ్ చేతిలో ఓటమి పాలయ్యారు. ఇప్పటికే బయట నియోజకవర్గాల నుంచి వచ్చి జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో పోటీ చేయాలని వచ్చిన నేతలకు టిక్కెట్ దక్కదని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పడంతో లోకల్స్ కే టిక్కెట్ దక్కే అవకాశాలున్నాయి. గత ఎన్నికల్లో పోటీ చేసిన అజారుద్దీన్ హస్తిన స్థాయిలో తన ప్రయత్నాలు తాను చేసుకుంటున్నారు. గత ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి పాలు కావడంతో ఆయనకు అవకాశాలు ఎక్కువ అని అంటున్నారు. హైకమాండ్ ఆశీస్సులు కూడా ఉన్నాయంటున్నారు. అయితే సర్వే చేయించిన తర్వాత అభ్యర్థిని ఖరారు చేసేందుకు అవకాశాలున్నాయి. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మంత్రులు అక్కడ తరచూపర్యటిస్తుండటం చేయాలని సమావేశం నిర్ణయించే అవకాశముంది.

## ఎట్టకేలకు మూసి ప్రక్షాళన నిధులు

**హైదరాబాద్ :** ప్రతిపక్షాల నుంచి ఎన్ని విమర్శలు వచ్చినా మూసీ నది ప్రక్షాళణకు తెలంగాణ ప్రభుత్వం తొలి అడుగు వేసింది. ఈ క్రమంలోనే మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టుగాను రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయించిన రూ.1500 కోట్లలో ప్రస్తుతానికి రూ.375 కోట్ల నిధులు మంజూరు చేసింది. ఈ మేరకు ఆర్థిక శాఖ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. మూసీ ప్రక్షాళనను ప్రతష్టాత్మకంగా తీసుకున్న సర్కార్ ఇప్పటికే నది పరివాహక ప్రాంతాల్లో ఉన్న నిర్మాణాలను ఇప్పటికే సంగ వరకు తొలగించింది. ప్రస్తుతం మూసీ నదిలో పేరుకుపోయిన చెత్తను తొలగించే కార్యక్రమం చేపట్టారు. మూసీ ప్రక్షాళన కోసం రాష్ట్ర మంత్రులు, అధికారుల బృందం విదేశాలలో పర్యటించి అక్కడ నది మధ్య ఉన్న నగరాలను పరిశీలించడం తెలిసిందే. తాజాగా నిధుల విడుదలకు పరిపాలనా పరమైన నిర్ణయానికి సంబంధించి ఉత్తర్వులు జారీ చేయడంతో మూసీ ప్రక్షాళన మరింత వేగం పుంజుకునే అవకాశం ఉంది.మూసీ నది సుందరీకరణ, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు కోసం రూ.4,100 కోట్ల రుణం ఇచ్చేందుకు ఆసియా అభివృద్ధి బ్యాంక్ ఆమోదం తెలపడం తెలిసిందే. మూసీ ప్రక్షాళన, అభివృద్ధి కోసం నియమించిన మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్

## సంపాదకీయం

# సమస్యను వదిలి స్వార్థ రాజకీయం

ఎంత పాత తెలుగు సినిమాలోనైనా నగలు తాకట్టు లేదా కొనే దుకాణాన్ని చూపే సన్నివేశంలో తలపై టోపీ పెట్టుకొని, వచ్చి రాని తెలుగు మాట్లాడే మార్వాడీనే చూపిస్తారు. అంటే తెలుగు ప్రేక్షకుడు ఆ వ్యాపారంలో మరొకరిని అంగీకరించడనే భావన అప్పుడే సినిమావాళ్లలో ఏర్పడింది. మద్రాస్ వీధుల్లో చిత్రీకరించిన తెలుగు సినిమాలో ఇలా ఉందంటే సుమారు వందేండ్ల క్రితమే మార్వాడీలు ఈ రెండు రాష్ట్రాల్లో అలా స్థిరపడ్డారన్నమాట. డబ్బు, పెట్టుబడితో ముడిపడి ఉన్న సకల వ్యాపారాల్లో వారు బ్రిటిష్ కాలంలోనే మార్వాడీలు దేశమంతా విస్తరించారు. తెలంగాణ లేదా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు కూడా ఆ విస్తరణకు లోబడిన ప్రాంతాలే. యాభై, అరవై ఏండ్ల క్రితమే హైదరాబాద్‌లోని కోఠి ప్రాంతంలో 'మార్వాడీ భోజనాలయ్' ఉండేది. అందులో కేవలం ఉత్తరాది వంటకాలు వడ్డించినా అందరూ తినేవారు. ఆ హోటల్‌కు ఒక జాతిని తెలిపే పేరు పెట్టడంలో ఎన్నో అర్థాలున్నాయి. ఇప్పుడైతే దేశంలో మార్వాడీ అంటే తెలియనివారు ఉండరని చెప్పవచ్చు. ఆ పదాన్ని కొన్ని సందర్భాల్లో విశేషణంగా కూడా వాడతారు. అధిక వడ్డీతో తీరని అప్పును 'అది మార్వాడీ వడ్డీ' అని చెప్పుకొంటారు. వ్యాపార విషయాల్లో సాటి మనుషులతో మార్వాడీ నిర్దయగా, నిరంకుశంగా ఉంటాడనడానికి ఇవి తార్కాణాలు. అయితే ఈ కారణాలతో జాతి మొత్తాన్ని ఒక్క గాటన కట్టలేము. ఎందుకంటే దేశంలో ఎన్నో పరిశ్రమలు స్థాపించిన బిర్లా, మిట్టల్, దాల్మియా, బజాజ్, జిందాల్ కుటుంబాలు కూడా మార్వాడీ సంతతే. అయినా సరే, దేశంలోని వివిధ ప్రాంతాల్లో మార్వాడీలకు వ్యతిరేకంగా లేవనెత్తిన ఉద్యమాలను కూడా తప్పుపట్టలేము. మార్వాడీల్లోని కొత్త తరం దూకుడు వల్ల కొంతకాలంగా స్థానికుల్లో అసహనం, వ్యతిరేకత గూడుకట్టుకున్నాయి. 'మా నేలపై మీ వ్యాపార పెత్తనమేమిటి?' అనే ప్రశ్నలు రాజుకుంటున్నాయి. అసోం రాష్ట్రంలో ఆగస్టు 13న ఒక మార్వాడీ యువకుడు 17 ఏండ్ల అస్సామీ అమ్మాయితో అసభ్యంగా ప్రవర్తించడంతో స్థానిక అస్సామీ సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టాయి. రాజీపడిన ఆ యువకుడి కుటుంబం మోకాళ్లపై కూర్చోని బహిరంగ క్షమాపణ చెప్పక తప్పలేదు. ఇంతటితో ఆగకుండా అస్సామీ సంఘాలు కొన్ని డిమాండ్లను కూడా మార్వాడీల ముందుంచాయి. స్థానికుల భూములు కొనవద్దని, దుకాణాల్లో 90 శాతం అస్సామీలకే ఉద్యోగాలు ఇవ్వాలని, దుకాణాల బోర్డులను హిందీలో కాకుండా స్థానిక భాషలో ఏర్పాటు చేయాలని పట్టుబట్టారు. అంటే ఆ సంఘటన మాధ్యమంగా స్థానికుల్లో ఉన్న ఇన్నేళ్ల అసహనం బయటపడింది. 2023 డిసెంబర్‌లో బెంగళూరులోని చిక్కపేటలో మార్వాడీలు దుకాణాల బోర్డు విషయంలో కన్నడ భాషను పట్టించుకోవడం లేదని, నామమాత్రంగా చిన్న అక్షరాలు వాడుతున్నారని కన్నడ సంఘాలు గొడవకు దిగాయి. చివరకు ఇంగ్లిషులో చిన్న, కన్నడంలో పెద్ద అక్షరాలతో దుకాణాల బోర్డులు మార్చక తప్పలేదు. ఇక్కడ కూడా ఇది కేవలం భాషకు సంబంధించిన చిన్న విషయంగా కొట్టిపారేయలేము. స్థానికులకు మార్వాడీల పట్ల ఉన్న వ్యతిరేకతను ఈ విధంగా వ్యక్తపరిచారని కూడా అనుకోవచ్చు. పదేండ్ల క్రితం ఒడిశాలో ఓ సంఘటన మూలంగా మార్వాడీల ఆస్తుల ధ్వంసమే జరిగింది. వరద బాధితుల సహాయార్థం విరాళాల సేకరణకు వెళ్లిన యువకులతో ఓ మార్వాడీ దుకాణాదారు అవమానకరంగా మాట్లాడటంతో ఈ గొడవ మొదలైంది. దాంతో స్థానికులపై పట్టింపులేని మార్వాడీలు ఇక్కడి నుంచి వెళ్లిపోవాలనే నినాదం మార్మోగింది. మొఘలుల కాలంలో ఆ ప్రాంతానికి వలస వచ్చిన మార్వాడీలు మొత్తం వ్యాపారాలను కైవసం చేసుకొని అధిక ధరలు, నాణ్యతలేని సరుకులతో ప్రజల రక్తాన్ని పీల్చుకుంటున్నారని స్థానిక నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సెగ బీహార్, పశ్చిమ బెంగాల్‌కు కూడా పాకే ప్రమాదాన్ని రాజకీయ ప్రమేయంతో నిలువరించారు. 2021లో మెదక్ జిల్లా తూప్రాన్‌లో 'మార్వాడీ హటావో, తూప్రాన్ బచావో' అనే ఆందోళన మొదలవగా స్థానిక అగర్వాల్ సంఘ నేతలు దీన్ని సామరస్యంగా పరిష్కరించారు. తెలంగాణ అభివృద్ధిలో తాము భాగమని, సమాజానికి తిరిగివ్వడం తమ బాధ్యత అని చెప్పి స్థానికులను వారు శాంతింపజేశారు. తిరిగి ఇప్పుడు అమనగల్‌లో మార్వాడీలకు వ్యతిరేకంగా ఆందోళన మొదలైంది. రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాల నుంచి వచ్చినవారు స్థానికుల వ్యాపారాలను దెబ్బతీస్తున్నారు, సగానికి పైగా నాణ్యత లేని వస్తువులను అమ్ముతున్నారని వారు అంటున్నారు. నాసిరకం సరుకు తక్కువ ధరలకు అమ్మి, మడిగెల కిరాయిలు పెంచి స్థానిక వ్యాపారుల షాపులు మూతబడేలా చేస్తున్నారన్నది వారి వాదన. దీనికి నిరసనగా స్థానిక వ్యాపారస్థులు ఈ నెల 18న తలపెట్టిన అమనగల్ బంద్ అందరి దృష్టిలో పడింది. అయితే వివిధ కారణాల వల్ల బంద్‌ను వాయిదా వేసినట్టు వారు ప్రకటించారు. ఈ మధ్య సికింద్రాబాద్‌లో పార్కింగ్ విషయంలో వచ్చిన గొడవలో మార్వాడీ వ్యక్తులు ఒక యువకుడిపై చేసిన దాడి మరో వివాదానికి మూలమైంది. వివిధ స్థానిక అస్తిత్వ సంఘాలు, ఉద్యమకారులు ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించి మొత్తం మార్వాడీ సమాజాన్ని లక్ష్యంగా చేసుకొని ప్రకటనలు ఇస్తున్నారు. స్థానికుల్లో పెల్లుబుకిన ఈ విమర్శ, అసహనం నుంచి మార్వాడీలను కాపాడేందుకు బీజేపీ నేతలు, హిందుత్వవాద సంఘాలు ముందుకువచ్చాయి. మార్వాడీలపై అసహనానికి వాస్తవ కారణాలేంటి, వాటిని ఎలా సద్దుమణిగేలా చేయాలనే దిశలో బీజేపీ నేతలు ఆలోచించకుండా, వివాదాన్ని పెంచి స్వార్థ రాజకీయ ప్రయోజనాలు సాధించుకోవడానికి ప్రయత్నించడం విషాదకరం. స్థానిక హిందూ సంఘాల పెద్దలు, బీజేపీ నేతలు కొందరు ఈ మార్వాడీ వ్యతిరేకతను పాకిస్థాన్ సృష్టి అంటున్నారు. కమ్యూనిస్టులు దీనికి వంతపాడుతున్నారని చెప్తున్నారు. రోహింగ్యాల ప్రస్తావన తెస్తున్నారు. ఈ మాటలతో అసలు సమస్యను పక్కదారి పట్టించడమే వారి ఉద్దేశం.

# పోలియో టీకా ఆవిష్కర్త సాబిన్




పోలియో అని సాధారణంగా పిలవబడే 'పోలియోమైలెటిస్' అనే వ్యాధి వైరస్ ద్వారా కలిగి, నాడీ మండలాన్ని దెబ్బ తీసే ఒక వ్యాధి. పోలియో పేరు అందరికీ సుపరిచితమైందే. మనం ఇది మెదడు లోతుల లోనూ, వెన్నుపాము లోనూ ఉండే నాడీకణాలకు వచ్చే వ్యాధి. ఈ వ్యాధిని కలిగించేది "పోలియో మైలేలిటీస్" వైరస్. ఇవి చాలా సూక్ష్మ మైన వైరస్లు. ఈ వైరస్లు నోటిద్వారా శరీరంలోకి చేరతాయి. నాడీ కణాలలో స్థావరం ఏర్పరచుకుంటాయి. మెదడులో, వెన్నుపాములో ఉండి శరీరానికి ఆదేశాలు పంపే చాలా కణాలను నాశనం చేయటానికి ప్రయత్ని స్తాయి. వైరస్ల వల్ల కొద్దిగా జ్వరం, గొంతునొప్పి, తలనొప్పి, వికారం, వాంతులు, బేదులు మొదలైన లక్షణాలు ముందుగా కనిపిస్తాయి. దీనిని "పసిపిల్లల పక్షవాతం" అని కూడా అంటారు. దీనిని రాకుండా నిరోధించ వచ్చు. అందుకే చిన్న పిల్లలకు టీకాలు వేస్తారు. అంగవైకల్యం కలిగించే ఈ వ్యాధి రాకుండా ఉండటానికి టీకామందు కనిపెట్టిన వైద్యశాస్త్రవేత్త ఆల్బర్ట్ బ్రూస్ సాబిన్. ఆల్బర్ట్ బ్రూస్ సాబిన్ (జననం అబ్రామ్ శాపర్‌స్టీన్ బీ 1906 ఆగస్టు 26 - 1993 మార్చి 3) ఒక పోలిష్ అమెరికన్, వైద్య పరిశోధకుడు, నోటి పోలియో వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేసి ప్రసిద్ధి చెందిన వ్యక్తి. ఇది పోలియో వ్యాధిని నిర్మూలించడంలో కీలక పాత్ర పోషించింది. 1969-72లో, అతను ఇజ్రాయెల్‌లోని వైజ్మాన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అధ్యక్షుడిగా పనిచేశాడు. 1930 లో, అతను యునైటెడ్ స్టేట్స్ పౌరుడు అయ్యాడు. 'సాబిన్ న్యూయార్క్ యూనివర్సిటీలో చదివి 1931లో మెడికల్ డిగ్రీ తీసుకున్నాడు. 1931-1933 వరకు న్యూయార్క్ నగరంలోని బెల్లేవ్ హాస్పిటల్‌లో అంతర్గత మెడిసిన్, పాథాలజీ, శస్త్రచికిత్సలో శిక్షణ పొందాడు. 1934 లో ఇంగ్లాండ్‌లోని ది లిస్టర్ ఇన్స్టిట్యూట్ ఫర్ ప్రివెంటివ్ మెడిసిన్‌లో పరిశోధనలు జరిపాడు. తరువాత రాక్‌ఫెల్లర్ ఇన్స్టిట్యూట్ ఫర్ మెడికల్ రీసెర్చ్ లో చేరాడు. ఆ సమయంలో, అతను ముఖ్యంగా అంటు వ్యాధుల పరిశోధనపై, తీవ్రమైన ఆసక్తిని పెంచుకున్నాడు. 1971లో సిన్సినాటి యూనివర్సిటీలో ఎమెరైటిస్ ప్రొఫెసర్ అయ్యాడు. 1974 నుండి 1982 వరకు సౌత్ కరొలినాలో ఉన్న చార్లెస్టన్ యూనివర్సిటీలో పరిశోధక ప్రొఫెసర్ గా పని చేశాడు. ఆకాలంలో పోలియో ఎంతో మందిని వికలాంగులను చేయడం చూసి, ఆ వ్యాధి కలిగించే వైరస్ల మీద పోరాడాలని నిశ్చయించు కున్నాడు. పోలియో వ్యాధిని కలిగించే వైరస్ మూడు రకాలుగా ఉంటుంది. సాబిన్ మిలియన్ల కొద్దీ పోలియో వైరస్ లను పెంచి, మొదట దానిని కోతుల మెదళ్లలో ఎక్కించి పరిశీలించాడు. చంపిన వైరసన్ ను ఇంజెక్షన్ ద్వారా ఎక్కించటం కంటే సజీవమైన, బలహీన పరచ బడిన వైరసన్ను నోటి ద్వారా ఇచ్చేందుకు వీలుగా పరిశోధనలు చేశాడు. పోలియో వైరస్ యొక్క ఉత్పరివర్తన జాతుల ఆధారంగా సాబిన్ నోటి ద్వారా వేసే టీకాను అభివృద్ధి చేశాడు. ఇది యాంటీబాడీ ఉత్పత్తిని ప్రేరేపించింది, కాని పక్షవాతం కలిగించలేదు. అతని నోటి టీకా తీఉకున్న వాళ్లలో స్వయంగా తాను, తన కుటుంబం, అతడి సహచరులూ ఉన్నారు. సాబిన్ యొక్క మొట్టమొదటి క్లినికల్ ట్రయల్స్ 1954 చివరలో చిల్లికోథే ఓహియో రిఫార్మేటరీలో జరిగాయి. 1956 నుండి, అతను రష్యన్ సహచరులతో కలిసి నోటి టీకాను పరిపూర్ణం చేయడానికీ, దాని అసాధారణ ప్రభావాన్ని, భద్రతనూ నిరూపించడానికీ పనిచేశాడు. ఈ టీకా పేగులలో పనిచేసి, పోలియో వైరస్ రక్తప్రవాహంలోకి రాకుండా నిరోధించింది. 1957 నాటికి మూడు దురకాల పోలియో వైరస్ను వేరుచేయ గలిగాడు. దానితో పోలియో మందును తయారు చేశాడు. దానిని స్వచ్ఛంద సేవకులపైన, అలాగే తనపైన ప్రయోగించి చూశాడు. ఆ పరీక్షలు విజయవంత మైనాయి. సాబిన్ తయారుచేసిన టీకా మందును 1960లో అమెరికా సంయుక్త రాష్ట్రాల ప్రభుత్వం ఆమోదించింది. సాబిన్ టీకాలో సజీవమైన వైరస్లుంటాయి. దీనిని చుక్కల మందుగా నోటిద్వారా ఇస్తారు. సంవత్సరంలోపు చిన్నపిల్లలకు ఆరు వారాలకొకసారి మూడుసార్లు టీకాలను ఇస్తారు. 1 1/2 నుండి 2 సంవత్సరాల లోపువారికి రెండవసారి ఇస్తారు. ఈ టీకాలు వేయటానికి పెద్ద ఎత్తున ప్రచారం చేస్తారు. టీక ధర ఎక్కువ అవుతుందని సాబిన్ తన టీకాకు పేటెంట్ తీసుకోడానికి నిరాకరించాడు. మానవాళికి మహోపకారం చేశాడు. సాబిన్ మెదడు వాపు, డెంగ్యూతో సహా ఇతర వైరల్ వ్యాధులకు కూడా టీకాలను అభివృద్ధి చేశాడు. వైరస్లు, కొన్ని రకాల క్యాన్సర్ల మధ్య సంబంధాలను కూడా పరిశోధించాడు. బలహీనపడిన లేదా మృత వ్యాధికారక బ్యాక్టీరియాను వ్యక్తి శరీరంలోకి ప్రవేశ పెడితే, శరీరంలోని తెల్లరక్తకణాలు ప్రేరేపితమై, వ్యాధిపై పోరాడేందుకు యాంటీబాడీలను ఉత్పత్తి చేస్తాయి. 1957లో ప్రారంభం కాగా, 1962లో దీనికి లైసెన్స్ దొరికింది. పోలియో వ్యాధికి పూర్తిగా టీకాలు వేయాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సిఫార్సు చేసింది. యునైటెడ్ స్టేట్స్ లో చిట్టచివరి పారలైటిక్ పోలియోమైఎలిటిస్ కేసు 1979లో నమోదైంది. 1994 నాటికి ఈ వ్యాధి అమెరికా ఖండంలో పూర్తిగా నిర్మూలించ బడింది. 2000 నాటికి చైనా, ఆస్ట్రేలియాతోపాటుగా 36 పాశ్చాత్య పసిఫిక్ దేశాలలో పోలియో నిర్మూలించబడినట్లు అధికారికంగా ప్రకటించబడింది. భారతదేశంలో పోలియోను నిర్మూలించే లక్ష్యంతో భారత ప్రభుత్వం 1995లో దేశవ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించింది. 1.5 లక్షల మంది సూపర్ వైజర్ల ఆధ్వర్యంలో 24 లక్షల మంది వైద్య వాలంటీర్లు పాల్గొని మొదటిసారిగా ఓరల్ పోలియో వ్యాక్సిన్ అందించారు. 2011 నుంచి 2014 వరకు దేశంలో ఒక్క పోలియో కేసు కూడా నమోదు కాకపోవడంతో 2014, మార్చిలో ప్రపంచ ఆరోగ్య సంస్థ పోలియో రహిత దేశంగా ప్రకటించింది.

# బహుముఖ ప్రజ్ఞాశాలి ఏల్చూరి



ఏల్చూరి సుబ్రహ్మణ్యం ( ఆగష్టు 26, 1920 - ఫిబ్రవరి 25, 1995) ప్రసిద్ధ కవి, రచయిత, పాత్రి కేయులు. సహజ కవిగా, గొప్ప వక్తగా, ఉద్యమ ప్రవక్తగా, ప్రగతి శీల భావుకునిగా, తెలుగు సాహితీ లోకానికి సుపరిచితులు. ఆయన తెలుగు సాహిత్యంలో ప్రాముఖ్యత వహించిన అభ్యుదయ కవిత్వో ద్యమ ఆద్యుల్లో ఒకరు. అభ్యుద య కవితా యుగంలో ప్రగతి శీల భావ దురంధరులైన బెల్లం కొండ రామదాసు, కుందుర్తి ఆంజనేయు లుతో కూడి, ఏల్చూరి సుబ్రహ్మ ణ్యం వెలువరించిన తొలి కావ్యం నయాగరా కవితల సంపుటి. అలా ముగ్గురు అభ్యు దయ నయాగరా కవులలో ఏల్చూరి ఒకరుగా నిలిచారు. తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందారు. ఏల్చూరి సుబ్రహ్మణ్యం ఆగష్టు 25, 1920న రామయ్య. సుబ్బాయమ్మ దంపతులకు జన్మించారు. మద్దులపల్లి గురుబ్రహ్మశర్మ, భాగవతుల వెంకట సుబ్బారావు, అక్కిరాజు రామాపతి రావు, నాయని సుబ్బారావు తదితరుల వద్ద చిన్ననాడు విద్యా బుద్దులు నేర్చారు. కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ ఇంట్లోనే ఉండి, విజయవాడ యస్.ఆర్.ఆర్ కళాశాలలో బి.ఎ. డిగ్రీ చేశారు. కవి సామ్రాట్ శిష్యుడు అయిన నందమూరి తారక రామారావు తో చిన్ననాటి నుండి స్నేహం ఉంది. అలాగే కొంగర జగ్గయ్య, ఏల్చూరి సుబ్రహ్మణ్యం ప్రాణ స్నేహితుల్లా మెదిలారు. కుందుర్తి ఆంజనే యులు, బెల్లంకొండ రామ దాసు, ఏల్చూరి సుబ్రహ్మణ్యం ముగ్గురు విద్యార్థి దశలో చదువుతున్న రోజులలో పరిచయస్తులై, తరువాతి కాలంలో "నయాగరా" కవితా సంకలనం సమ కూర్పుకు కారకులు అయినారు. 'త్రివేణి' ఆంగ్లపత్రిక సంపాదకులు కోలవెన్ను రామకోటేశ్వరరావు, దేశిరాజు కృష్ణశర్మ, బెల్లంకొండ రాఘవరావు, గుడిపాటి వెంకట చలం, గుఱ్ఱం జాషువాల స్ఫూర్తిని పొంది, పులుపుల శివయ్య, కొల్లా వెంకయ్యల వల్ల కమ్యూనిస్టు ఉద్య మంలో కాలూనారు. 1940 లో నరసరావుపేటలో 'సన్యాసి' అన్న పత్రికను స్థాపించి అనిసెట్టి సుబ్బా రావు, దండమూడి కేశవరావు, బెల్లంకొండ రామదాసు, దేవరకొండ బాలగంగాధర తిలక్ మొదలైన కవుల తొలి రచనలను ఆ పత్రికలో ప్రచురించారు. అదే సంవత్సరంలో 'చిత్ర' అనే పత్రికను ప్రారంభిం చారు. 1941 లో నవ్యకళా పరి షత్తును స్థాపించి అనిసెట్టి సుబ్బా రావు, కుందుర్తి ఆంజనేయులు, బెల్లంకొండ రామదాసు, సముద్రాల రామానుజాచార్య, దేవరకొండ బాల గంగాధర తిలక్, రెంటాల గోపాలకృష్ణ మొదలైన అభ్యుదయ కవులు సభ్యులుగా కొనసాగారు. అలా ఆయా కవుల రచనలతో 1943 లో 'మాఘ్యమాల' కవితా సంపుటాన్ని వెలువరించారు. శ్రీశ్రీ కవిత్వ ప్రభావ స్ఫూర్తితో 1944 ఆగస్టులో బెల్లంకొండ రామదాసు, కుందుర్తి ఆంజనేయులు, ఏల్చూరి సుబ్రహ్మణ్యం ముగ్గురి కృషితో కవితా సంకలనం 'నయాగరా' వెలువడి అభ్యుదయ సాహిత్యోద్య మంలో అచ్చయిన తొలి కవితా సంపుటంగా నిలిచి పోయింది. అనిసెట్టి సుబ్బారావు, లక్ష్మీదేవిల పెళ్ళి కానుకగా గుంటూరులో విశ్వనాథ సత్యనారాయణ చేతుల మీదుగా ఆవిష్కృతం అయింది. నయాగర కవితా సంకలనంలో బెల్లంకొండ, ఏల్చూరి, కుందుర్తి ఒక్కొక్కరూ మూడేసి ఖండ కావ్యాలను రచించి 9 ఖండ కావ్యాల సంకలనంగా ప్రచురిం చారు. ఈ సంకలనంలో ...కుందుర్తి ఆంజనేయులు మూడు రచనలు... జయిస్తుంది, తరువాత, మన్యంలోబీ బెల్లంకొండ రామదాసువి... చెరసాల, నా గీతం, ఈ రోజునబీ అలాగే ఏల్చూరి సుబ్రహ్మణ్యం సంబంధిత....ప్రజాశక్తి, ఠాగూర్ చంద్ర సింగ్, విజయ ముద్ర ఖండ కావ్యాలు చేర్చ బడ్డాయి. 1956 లో తెలుగు సాహిత్యంలో ఏల్చూరి తొలి దీర్ఘ కవిత 'నవంబరు 7' విశాలాంధ్ర పత్రికలో వెలువడింది. తల్లావఝుల శివశంకర శాస్త్రి తో ఉన్న సాన్నిహిత్యం వల్ల ఏల్చూరి నవ్య సాహిత్య పరిషత్తు సభ్యునిగా చేరి, సమావేశాలకు హాజరయ్యారు. ప్రగతిశీల ఉద్యమాలలో పాల్గొన్నారు. వందలాది రష్యన్ కవితలను ఆంగ్ల మాధ్యమం ద్వారా అనువదించారు. నృసింహ స్వామి పై శతకం కూడా రాశారు. శ్రీరంగం శ్రీనివాసరావు, ఆరుద్ర, అబ్బూరి వరదరాజేశ్వర రావు సంయుక్తంగా రాసిన "మేమే" కావ్యాన్ని సుబ్రహ్మణ్యంకు అంకితం ఇవ్వడం విశేషం. ఆంగ్లంలో వచ్చిన వందలాది రష్యన్ కవితలను తెలుగులోకి అనువదించారు. సోవియట్ భూమి పత్రికలో సుమారు 40వేల పేజీల అనువాద రచన చేశారు అంటే ఆయన గొప్పతనం స్పష్టం అవుతుంది. అభ్యుదయ కవిగా, అంతకు మించి కృషి పాత్రికేయుడిగా ఆయన చేసిన కృషి సాటిలేనిది. 1940 లో నరసరావుపేటలో 'సన్యాసి' అనే పత్రికను స్థాపించి, ప్రముఖ కవుల రచనలు ప్రచురిం చారు. పొగాకు లోకం' (గుంటూరు) పత్రిక సంపాదకులుగా, 1941 - 42లో ఆంధ్ర సర్వస్వము సహాయ సంపాదకునిగా, 1954-56లో ఆకాశ వాణిలో స్క్రిప్టు రైటరుగా... రాయప్రోలు రాజశేఖర్, జలసూత్రం రుక్మిణనాథశాస్త్రి లతో కలిసి ఆకాశవాణికి ఎన్నో స్క్రిప్ట్ లందించారు. మద్రాస్‌లో సినిమా లకు పాటలు కూడా రాశారు. 1952లో సోషలిస్టు పత్రికలో, 1956లోనేత' పత్రిక సంపాద కులుగా, 1961-1988లో సోవియ ట్ భూమి పత్రిక సంపాదక వర్గంలో, తర్వాత మద్రాసులో అభ్యుదయ పత్రిక నిర్వాహకసభ్యునిగా పని చేశారు. ప్రముఖ వేణుగాన విద్వాంసులు ఏల్చూరి విజయ రాఘవరావు ఆయన సోదరులు కాగా, సాహితీవేత్త ఏల్చూరి మురళీధరరావు ఆయన కుమారుడు.

## కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

బిజెపి ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముందు ఆందోళన



నిర్మల్ జిల్లా (ఆగస్టు 25) మీ వార్త ప్రతినిధి

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. భైంసా పట్టణ అధ్యక్షులు రావుల రాము, మండల అధ్యక్షురాలు సిరం సుష్మా రెడ్డి ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టి తహసిల్దార్ ప్రవీణ్ కుమార్ కు వినతి పత్రం అందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు తక్షణమే రుణ మాఫీ చేయాలన్నారు 50% రైతులకు రుణమాఫీ కాలేదని అదేవిధంగా వితంతువులకు, వృద్ధులకు, వికలాంగులకు, నూతన పెన్షన్లు ఏమయ్యాయి అని ప్రశ్నించారు అర్హులైన వారందరికీ తక్షణమే ఇందిరమ్మ ఇండ్లు లో ఇవ్వాలని అన్నారు

## వాజేడు ప్రభుత్వ ఐటిఐలో ఏటీసీ అడ్మిషన్లు ప్రారంభం.

పదవ తరగతి ఉత్తీర్ణత విద్యార్థులుసద్వినియోగం చేసుకోవాలి.జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

మీ వార్త న్యూస్ 25 ఆగస్టు : వరంగల్ గుమ్మడి జిల్లా ప్రతినిధి.



ములుగు జిల్లా వాజేడు మండలంలోని ప్రభుత్వ ఐటిఐలో పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినీ, విద్యార్థులు ఏటీసీ కోర్సులో అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. ప్రభుత్వ ఏటిసి సెంటర్లకు ప్రత్యేక అధికారిగా నియమితులైన జిల్లా ప్రత్యేక అధికారి ఎం. రాజేంద్రప్రసాద్ జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్, వరంగల్ జోన్ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. కు మర్యాదపూర్వకంగా కలిశారు.
ఈ సందర్భంగా ఏటీసీ కోర్సులో అడ్మిషన్ల సంబంధించిన కరపత్రాలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ములుగు జిల్లాలోని విద్యార్థులకు తెలియజేయునది ఏమనగా ప్రభుత్వ ఐటిఐ వాజేడు కళాశాలలో మిగిలి ఉన్న అడ్వాన్స్ కోర్సుల సీట్ల ప్రవేశాలకు ధరఖాస్తుకోరడమైనది. 10 వ తరగతి ఉత్తీర్ణత పొందిన విద్యార్థులు అందరూ దరఖాస్తు చేసుకోవచ్చుఅని, ఆసక్తి గల విద్యార్థులు తమ ఒరిజనల్ సర్టిఫికేట్ లను స్కాన్ చేసి ఆన్ లైన్ https://iti.telangana.gov.in లో అప్లోడ్ చేయాలని, దరఖాస్తులను సమర్పించాలన్నారు. వాజేడు ప్రభుత్వ ITI లో ATC లో 87 సీట్లు ఖాళీగా ఉన్నాయని, చివరి తేదీ.28.8.2025 అని, ఇందులో అడ్మిషన్ కు ఎలాంటి ఫీజు ఉండదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు ఆర్డీఓ వెంకటేష్, ఏటూరు నాగారం ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ టి.ఎస్. జగన్ మోహన్ రెడ్డి, వాజేడు ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ పి. శేఖర్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.



మీ వార్త న్యూస్ 25 ఆగస్టు : వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

ప్రజా ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు సమర్పించిన వినతులను కలెక్టర్ స్వయంగా స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా శాఖల అధికారులకు అందజేశారు. నేటి ప్రజావాణి కార్యక్రమానికి 151 ఫిర్యాదులు రాగా, అధికంగా రెవెన్యూ సమస్యలు 58, జిడబ్ల్యూ ఎంసీ 30, గృహ నిర్మాణ శాఖ 12, సహకార శాఖ 7, పౌర సరఫరాల శాఖ 5, ఇతర శాఖలకు సంబంధించిన 39 ఫిర్యాదులు వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. అర్జీలకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను వెంటవెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా ఫిర్యాదులను సంబంధిత అధికారులు పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు మానవీయ కోణంలో పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను సూచించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఫిర్యాదుదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్‌లు సంధ్యారాణి, డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఎఓ అనురాధ, డిబిసిడిఓ పుష్పలత, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహశీల్దార్లు, సెక్షన్ సూపరింటెండెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజనుకు స్వాగతం పలికిన కొండా దంపతులు.

మీ వార్త న్యూస్ 25 ఆగస్టు : వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



హన్మకొండ హంటర్ సర్కిల్ వద్ద తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఏఐసిసి ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ గారికి పూలమాలతో ఘన స్వాగతం పలికిన మంత్రి కొండా సురేఖ... కొండా మురళి దంపతులు

## పెండింగ్ స్కాలర్షిప్ ఫీ రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి





– తెలంగాణ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి పల్లపు తులసీరామ్

నిర్మల్ జిల్లా (ఆగస్టు 25) మీ వార్త ప్రతినిధి

భైంసాలో విద్య భారతి కాలేజిలో తెలంగాణ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి పల్లపు తులసీరామ్ ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి పల్లపు తులసీరామ్ మాట్లాడారు. తక్షణమే విద్యార్థులకు సరైన స్కాలర్షిప్ ఫీజు రీయింబర్మెంట్ 8 వేల కోట్లు వెంటనే రిలీజ్ చేయాలని డిమాండ్ చేశారు.ఫస్ట్ విడత లేదా సెకండ్ విడత మూడో విడత డిసెంబర్ లో విడుదల చేయాలని తెలంగాణ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి పల్లపు తులసీరామ్ ప్రభుత్వాన్ని కోరారు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్మెంట్ వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను విద్యార్థులు తమ చదువులను ముందుకు కొనసాగించుకోలేక మధ్యలోనే చదువును మానేస్తున్నారు ఎందరో చదువుకునే గ్రామీణ విద్యార్థులు తమ చదువులను ముందుకు కొనసాగించుకోలేక మధ్యలోనే చదువును మానివేస్తున్నారు ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి వెంటనే స్కాలర్షిప్ ఫీజు రీయింబర్మెంట్ గురించి అవస్థలు పడుతున్నా ప్రైవేట్ మరియు గవర్నమెంట్ విద్యార్థులకు దయచేసి ప్రభుత్వం న్యాయం చేసే విద్యార్థులకు విధంగా ఆదుకుంటారని తెలంగాణ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి పల్లపు తులసీరామ్ డిమాండ్ చేశారు గత మూడు సంవత్సరాల నుంచి స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్మెంట్ కొన్ని ప్రైవేటు డిగ్రీ కళాశాలలు మరియు జూనియర్ కళాశాలలు యజమానులు త్రివాంగ ఇబ్బందులు పడుతున్నారు దయచేసి విద్యార్థులకు ప్రభుత్వం న్యాయం చేయాలని కోరుతున్నాను .జిల్లాలోని ఉన్నంటి వంటి అన్ని కళాశాలలు విద్యార్థులు న్యాయం చేయాలని తెలియపరుస్తున్నాను ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి పల్లపు తులసిరామ్ జిల్లా అధ్యక్షులు వేముల శ్రీనివాస్,భైంసా మండల అధ్యక్షులు దోత్రి గోవింద్ కళాశాలలు విద్యార్థులు పాల్గొన్నారు

## మట్టి విగ్రహాలనే పూజించాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద





– అధికారులకు మట్టి గణపతుల పంపిణీ చేసిన కలెక్టర్

– మట్టి గణపతి విగ్రహాలను పూజించాలనే పోస్టర్ను ఆవిష్కరణ

మీ వార్తా న్యూస్ 25 ఆగస్టు : వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

నవరాత్రి ఉత్సవాల్లో మట్టి విగ్రహాలనే పూజించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. కలెక్టరేట్లో సోమవారం మట్టి గణపతి విగ్రహాలను పూజించాలనే పోస్టర్ను ఆవిష్కరించి, అధికారులకు, ఉద్యోగులకు మట్టి గణపతులు పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పర్యావరణానికి అనుకూలమైన మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకుని పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందన్నారు. అవగాహన కార్యక్రమంలో భాగంగా బస్ స్టాపులు, జనసంచారం ఎక్కువగా ఉన్న ప్రదేశాలలో వాల్ పోస్టర్లను ప్రదర్శన చేయాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమంలో భాగంగా 8 అంగుళాల మట్టి గణపతులను అందించి పర్యావరణం పై పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి నిర్వహిస్తున్నదని కలెక్టర్ తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, ఇతర రసాయనిక రంగులతో రూపొందించిన విగ్రహాల కారణంగా జల వనరులు కలుషితం అయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రజలందరూ మట్టి గణపతులను ప్రతిష్ఠించి, పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని పిలుపునిచ్చారు.
తెలంగా కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో రెండు వేల మట్టి గణపతులను అందించినట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్‌లు సంధ్యారాణి, డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, కాలుష్య నియంత్రణ మండలి ఈ ఈ సునీత, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని కాపాడుదాం

హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

మీ వార్త న్యూస్ 25 ఆగస్టు : వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.





పర్యావరణహితమైన మట్టి గణపతులను ప్రతిష్ఠించి పూజించాలని కాలుష్య నియంత్రణ శాఖ పోస్టర్ లను ఆవిష్కటించిన కలెక్టర్ కలెక్టరేట్ లో కలెక్టర్ చేతుల మీదుగా మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేసిన అధికారులు హనుమకొండ : వినాయక చవితి సందర్భంగా వినాయక విగ్రహాల తయారీలో కృత్రిమ రంగులు, రసాయనాల వినియోగం వల్ల జల వనరులు, కాలుష్యానికి గురవుతాయాని, అందుచేత కృత్రిమ రంగులు, రసాయనాలతో చేసిన విగ్రహాలను మానివేసి మట్టితో చేసిన విగ్రహాలను పూజించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో పర్యావరణం పట్ల ప్రజల్ని చైతన్యపరిచే విధంగా గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మట్టి గణపతులను ప్రతిష్ఠించి పూజిద్దాం అనే నినాదంతో రూపొందించిన పోస్టర్ ను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా వినాయక విగ్రహాల పంపిణి కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అధికారులు ప్రారంబించారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ వినాయక చవితి పండుగ సందర్భంగా మట్టి వినాయకులను పూజించి పర్యావరణ పరిరక్షించాలని తెలిపారు. అలాగే తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రతి జిల్లాకు 2000 వేల మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నారని పేర్కొన్నారు. మట్టి వినాయకులను పూజించి పర్యావరణ పరిరక్షణ కృషి చేయాలని చెరువులను కలుషితం కాకుండా కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి , జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ సునీత, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలను పెండింగ్ లో ఉంచొద్దు హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

మీ వార్త న్యూస్ 25 ఆగస్టు : వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వినతులను స్వీకరించిన జిల్లా కలెక్టర్ హనుమకొండ: ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను పెండింగ్ లో ఉండకుండా, వాటిని త్వరగా పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు.
ఈ సందర్భంగా రెవెన్యూ, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, తదితర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ప్రజలు జిల్లా కలెక్టర్ కు అర్జీలను అందించారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు తమ అభిప్రాయాలను, సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి సంబంధిత శాఖల అధికారులను అర్జీలను త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు చెప్పిన అభిప్రాయాలను కలెక్టర్ వింటూ వినతి పత్రాల్లోని అంశాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు.
ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి అర్జీని పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు తమ తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 177 అర్జీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డిఆర్ఓ వై వి గణేష్, డిఆర్డిఓ మేన శీను, హనుమకొండ పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కె.నారాయణ, ముఖ్య ప్రణాళిక అధికారి సత్యనారాయణ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసిల్దార్లు పాల్గొన్నారు.

# కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ నుండి వరంగల్ బస్టాండ్ వరకు నూతన బస్ సర్వీస్ ను కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో కలసి ప్రారంభించిన పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి






మీ వార్త న్యూస్ ఆగస్టు వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

సోమవారం కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ నుండి వరంగల్ బస్టాండ్ మరియు వరంగల్ బస్టాండ్ నుండి కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ వరకు ఆర్టీసీ బస్సు సేవలను వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద గారితో కలిసి పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...వయా ఊకల్ హవేలీ, కోనేమాకుల,ధర్మారం,జాన్ పీర్, వరంగల్ బస్టాండ్ మీదుగా వెళ్తుందని అన్నారు. టెక్స్టైల్ పార్కో పనిచేస్తున్న కార్మికులు, సిబ్బందితో పాటు సమీప గ్రామ ప్రజలకు బస్ సర్వీస్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం మహిళల సంక్షేమానికి కృషి చేస్తున్నదని, ఉచిత బస్సు సర్వీస్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రయాణ సౌకర్యాలు మెరుగుపడితేనే పరిశ్రమల అభివృద్ధి వేగవంతమవుతుంది" అన్నారు. ఇండస్ట్రీ విజయవంతం కావాలంటే ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు.ప్రజా అవసరాల మేరకు రవాణా శాఖతో చర్చించి బస్ సర్వీస్ ఏర్పాటు చేస్తామని,భవిష్యత్తులో మరిన్ని మార్గాల్లో కొత్త బస్సులను అందించే దిశగా కృషి చేస్తామని అన్నారు.

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ, "పారిశ్రామిక అభివృద్ధి కేవలం పరిశ్రమల స్థాపనతో మాత్రమే కాదని, కార్మికుల సంక్షేమంతో కూడిన అభివృద్ధి కావాలని, కార్మికులు ముఖ్యంగా మహిళల ఇబ్బందులు కలుగకుండా, సమయానికి తమ ఉద్యోగ స్థానాలకు చేరుకునేందుకు సరైన రవాణా సౌకర్యం ఉండటం ఎంతో అవసరమని తెలిపారు. కార్మికుల పనివేళల ప్రకారం బస్సు నడపాలని కోరారు. యంగ్ వన్, గణేశా కంపెనీ ప్రతినిధులు కూడా కృషి చేశారని అన్నారు. త్వరలో మరిన్ని ప్రాంతాల నుండి కెఎం టిపి కు బస్సు సేవలు కల్పిస్తామని అన్నారు.

ఈ కొత్త ఆర్టీసీ బస్సు సేవలు రోజు ఉదయం, సాయంత్రం వరంగల్ నుండి కెఎంటిపి వరకు, కెఎం టిపి నుండి వరంగల్ బస్టేషన్ వరకు నడుపబడుతుందని అన్నారు. తద్వారా అనేకమంది కార్మికులు ప్రయోజనం పొందనున్నారని తెలిపారు. కార్మికులు ఈ కొత్త సదుపాయంపై ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిజిఐడిసి జోనల్ మేనేజర్ అజ్మీరా స్వామి నాయక్, ఆర్డీఓ సత్య పాల్ రెడ్డి, ఆర్టీసీ డిఎం ధరమ్ సింగ్, యంగ్ వన్, గణేశా మేనేజర్ లు కృష్ణమూర్తి, ఎంవి రెడ్డి, తహసీల్దార్ రియాజుద్దీన్, ఎంపిడిఓ, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగాన్ని వదిలేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

**- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్**

మీ వార్త పరకాల ప్రతినిధి




హనుమకొండ జిల్లా పరకాల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ నాయకులు నిరసన వ్యక్తం చేయడం జరిగింది ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో కళాశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని అలాగే పెండింగ్లో ఉన్న 8000 కోట్ల పైచిలుకు స్కాలర్షిప్ ఫీజు రీయింబర్మెంట్ వెంటనే విడుదల చేయాలని విద్యార్థులకు కళాశాలలో మౌలిక సదుపాయాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని అలాగే ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలని పరకాల పట్టణంలో ఎస్ ఎం హెచ్ హాస్టల్ కు సొంత భవనాలు నిర్మించి గ్రామాల నుండి వచ్చి చదువుకునే విద్యార్థులకు సరైన సమయానికి బస్సు ప్రయాణాలు ఏర్పాటు చేయాలని విద్యార్థుల పట్ల చిన్నచూపు చూస్తున్న రాష్ట్ర వైఖరి మార్చుకొని విద్యార్థులను అన్ని విధాల ఆదుకొని వారి సమస్యలను తీర్చాలని డిమాండ్ చేశారు లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు మడికొండ ప్రశాంత్, ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు బొచ్చు ఈశ్వర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ హేమంత్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీ.ఆర్.ఎస్ సత్తా చాటాలి...

మీ వార్త పరకాల ప్రతినిధి



పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నడికూడ మండల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో పులిగిల్ల మరియు రాయపర్తి గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించి స్థానికసంస్థల్లో మన పార్టీ సత్తా చాటాలి అని అదే విధంగా సోషల్ మీడియాలలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న తప్పులను ఎప్పటికప్పుడు తిప్పి కొట్టాలని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలతో చర్చించడం జరిగింది. అదే విధంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో మంజూరు చేసిన అభివృద్ధి పనులను పూర్తి చేయకుండా, రైతులకి పంట సాగుకు తగినంత యూరియా స్టాక్ అందుబాటులో ఉంచకుండా అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందుల కి గురి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని నడికూడ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి(చందు) పిలుపునివ్వడం జరిగింది .ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు మేడిపల్లి శోభన్ , సమన్వయ కమిటీ సభ్యులు చందా కుమారస్వామి ,నందికొండ జైపాల్ రెడ్డి ,మచ్చ రవీందర్ , బీముడి నాగిరెడ్డి ,మండల యూత్ నాయకులు ముస్కే రాము , సురాబు శ్రీకాంత్ ,గుడికందుల శివ , రాయపర్తి గ్రామ కమిటీ అధ్యక్షులు పోశాల బిక్షపతి , పులిగిల్ల గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి అల్లే మహేందర్ , మాజీ ప్రజాప్రతినిధులు, కార్యదర్శిలు,యూత్ నాయకులు, స్థానిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# సూర్యుడు సుధాకర్ రెడ్డికి విప్లవ జోహార్లు.

**- సిపిఐ తాండూర్ మండల కార్యదర్శి కొండు బానేష్**

ఉమ్మడి ఆదిలాబాద్ (మీ వార్త జిల్లా ప్రతినిధి)
తాండూర్ ఆగస్టు 25




మంచిర్యాల జిల్లా తాండూర్ మండల కేంద్రంలోని భగత్ సింగ్ భవన్ లో కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కమ్యూనిస్టు దిగ్గజం భారత విప్లవోద్యమానికి తీరని నష్టం సిపిఐ అగ్ర నేత. మాజీ సిపిఐ ప్రధాన కార్యదర్శి. మాజీ పార్లమెంట్ సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి మరణం భారత విప్లవోద్యమానికి తీరని నష్టదాయకమని కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి గొప్ప కమ్యూనిస్టు అని జాతీయ అంతర్జాతీయ రాజకీయ పరిస్థితులను సవాళ్లను 20 సంవత్సరాల ముందే వాటి ప్రమాదాలు పర్య వస నాలను పసిగట్టి పార్టీ శ్రేణులను సమరశీల పోరాటాల వైపు నడుపుతూ భారత విప్లవోద్యమానికి ఉరకలు పెట్టించారని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని పెద్దకొత్తపల్లి మండలం పరిధిలోని సురవరం సుధాకర్ రెడ్డి అమ్మమ్మ గ్రామమైనకొంద్రావు పల్లిలో జన్మించాడని. అలంపూర్ తాలూకా పరిధిలోని కంచుపాడు స్వగ్రామంలో బాల్యం విద్య కర్నూలు జిల్లాలో విద్యను కొనసాగిస్తూ అఖిలభారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) లో చేరి విద్యా రంగ సమస్యలపై అలుపెరుగని పోరాటం కొనసాగించిన సురవరం సుధాకర్ రెడ్డి అంచలంచలుగా ఎదుగుతూ అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) జాతీయ ప్రధాన కార్యదర్శిగా. అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జాతీయ ప్రధాన కార్యదర్శిగా విద్య వైద్య ఉపాధి హక్కులకై ఉద్యమించి భారత విద్యార్థి యువతను ఏకం చేశా డని. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భారత కమ్యూనిస్టు పార్టీ రథసారథిగా సిపిఐ నిర్మాణాన్ని పటిష్ట పరుస్తూ పాలకుల విధానాలపై సమర శంఖం పూరించాడని 1971లో సిపిఐ జాతీయ సమితి సభ్యులుగా పని చేశారని 1985. 1989. 1994. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేశారని 2004 లో పార్లమెంటు సభ్యులుగా పోటీ చేసి ఎంపీగా గెలుపొందారని. కార్మిక శాఖ స్టాండింగ్ కమిటీ చైర్మన్ గా పని చేయడంతో పాటు అనేక పార్లమెంటరీ కమిటీలకు చైర్మన్ గా పని చేశారని సిపిఐ జాతీయ ఉప ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ. 2012 మార్చి 31న పాట్నాలో జరిగిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మహాసభలలో జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికై మూడు పర్యాయాలు 2019 వరకు విశేష సేవలు అందించాలని రాజేశ్వరరావు తర్వాత సిపిఐ జాతీయ పగ్గాలు చేపట్టిన తెలుగు నేత సురవరం సుధాకర్ రెడ్డి అనేక ప్రపంచ దేశాలు పర్యటిస్తూ విప్లవ సిద్ధాంతాలను అంశాలను శోధించి కమ్యూనిస్టు మహానేతగా ఎదిగాడని సురవరం సుధాకర్ రెడ్డి వామపక్ష ఐక్యత కోసం పరితపిస్తూ మామపక్ష ఐక్య ఉద్యమాన్ని నిర్మించారని సురవరం సుధాకర్ రెడ్డి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని. జిల్లాలో కరువు సమస్య ప్రాజెక్టుల సాధన. జల వివాదాల పరిష్కారం లాంటి అనేక సున్నిత అంశాలను కూడా సాధించి పెట్టారని తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో సురవరం పాత్ర మరువలేనిదని ఆయన మృతి యావత్ భారత కమ్యూనిస్టు ఉద్యమానికి సామాజిక లౌకిక ప్రజాస్వామ్య శక్తులకు తీరని నష్టమని సురవరం సుధాకర్ రెడ్డి గారి ఆశయ సాధన కోసం పార్టీ శ్రేణులు కంకణా బద్దులు కావాలని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో భయ్యా మొగిలి గోలేటి బ్రాంచి ఏఐటియుసి, ఉపాధ్యక్షులు వాసాల నాగరాజు,సిపిఐ తాండూర్ మండల ఆర్గనైజరీ సెక్రటరీ పట్టి శంకర్, సిపిఐ తాండూరు మండల కోశాధికారి కొండు సాయికుమార్, సిపిఐ చంద్ర పల్లి గ్రామ కార్యదర్శి కుర్సింగ తిరుపతి,సిపిఐ 3 ఇంక్లైన్ గ్రామ కార్యదర్శి కంబాల చందు, కంబాల రాజయ్య, ఇందారపు పోషం,ముత్తె శంకర్, కొండు రాజేశం, గోగర్ల దుర్గయ్య, రాగుల రామ్ సాయి, నసిరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు

# పర్యావరణ హిత మట్టి గణపతి విగ్రహాలను పట్టణ ప్రజలు వాడాలి: కె సుష్మ, కమిషనర



పరకాల.పురపాలక సంఘం పరగిల యందు వినాయక చవితి పండుగ ను పురస్కరించుని, పర్యావరణ హిత మట్టి విగ్రహలను కార్యాలయం నందు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కుషనర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకై పట్టణ ప్రజలు తప్పకుండా మట్టి గూపతి విగ్రహలను ఏర్పాటు చేసుకోవాలని, ప్లాస్టర్ ఆఫ్ ప్యాలీస్ ద్వార తయారు ఇబడిన విమృహాల వల్ల పర్యావరణంలోని జలకాలుష్టం ఏర్పడి పర్యావరణని ముప్పు కలుడు చున్నందున ప్రజలు మరి కలసి పోయి, కంపి వియె మట్టి గూపతి విసస్థలను ఏర్పాటు చేసుకొనుటం అవవాహణ అ సంకల్పించాలని తెలిపారు. ఈ క్రమంలో కమిషనర్ గారితో పాటు కార్యాలయ ఉద్యడ. ఫిబ్యంది. పట్టణ ప్రజలు పాల్గొనడం సంసిద
హనుమకొండ జిల్లా..

# పరకాల నియోజకవర్గం....పరకాల మండలంము

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పాలి

చింతి రెడ్డి మధు సుధన్ రెడ్డి...


మీ వార్త పరకాల ప్రతినిధి



పరకాల మాజీ వైస్ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్కు గుణ పాఠం చెప్పాలని యువతను మోసం చేసిన కాంగ్రెసు రానున్న ఎన్నికల్లో ఓడించాలన్నారు. రైతుల యూరియా కష్టాలు తీర్చలేని కాంగ్రెస్ ప్రభుత్వమని ఎద్దేవ చేశారు.చల్లా ధర్మన్న నాయకత్వంలో మండలంలోని అన్ని గ్రామాలను సంపూర్ణంగా అభివృద్ధి చేశామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత గ్రామాల్లో అభివృద్ధి శూన్యమన్నారు. మండలాభివృద్ధికి మన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తెచ్చిన నిధులను రద్దుచేసి అభివృద్ధిని అడ్డుకుంటున్నారు సంక్షేమ పథకాల పేరుతో కాంగ్రెస్ నాయకులు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ వసూళ్ల దందా చేస్తున్నారన్నారు. పోలీసులను, అధికారాన్ని అడ్డుపెట్టుకొని ప్రజలపై, మా పార్టీ కార్యకర్తలపై దాడుల చేస్తున్నారన్నారు.

అనంతరం ప్రవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న కామారెడ్డి పల్లె చెందిన బిఆర్ఎస్ నాయకులు కల్నాయక్ గారిని పరామర్శించిన చింతి రెడ్డి మధుసూదన్ రెడ్డి ఈ కార్యక్రమంలోని బిఆర్ఎస్ నాయకులు నేతాని శ్రీనివాస్ రెడ్డి,గుర్జపెల్లి ప్రకాష్ రావు,మాజీ జడ్పీటీసీ చిలువేరు మొగిలి, గుండె బోయిని నాగయ్య గంట సమిరెడ్డి, ఆముదాలపెల్లి అశోక్,కోరే రమేష్. శితరాసి సనత్ కుమార్ ఎరుకొండ శ్రీనివాస్ మాజీ సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇటీవల మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించినఎమ్మెల్యే సత్యనారాయణ





మీ వార్త పరకాల ప్రతినిధి

భూపాలపల్లి నియోజకవర్గం కొత్తపల్లిగోరి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సూరం వీరేందర్ తల్లి గారైన కీ.శే. సూరం జయలక్ష్మి సంవత్సరీకం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. జయలక్ష్మి చిత్రపటం వద్ద ఎమ్మెల్యే పూలు వేసి నివాళులర్పించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పాలి

**- చింతి రెడ్డి మధు సుధన్ రెడ్డి...**

మీ వార్త పరకాల ప్రతినిధి



పరకాల మాజీ వైస్ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్కు గుణ పాఠం చెప్పాలని యువతను మోసం చేసిన కాంగ్రెసు రానున్న ఎన్నికల్లో ఓడించాలన్నారు. రైతుల యూరియా కష్టాలు తీర్చలేని కాంగ్రెస్ ప్రభుత్వమని ఎద్దేవ చేశారు.చల్లా ధర్మన్న నాయకత్వంలో మండలంలోని అన్ని గ్రామాలను సంపూర్ణంగా అభివృద్ధి చేశామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత గ్రామాల్లో అభివృద్ధి శూన్యమన్నారు. మండలాభివృద్ధికి మన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తెచ్చిన నిధులను రద్దుచేసి అభివృద్ధిని అడ్డుకుంటున్నారు సంక్షేమ పథకాల పేరుతో కాంగ్రెస్ నాయకులు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ వసూళ్ల దందా చేస్తున్నారన్నారు. పోలీసులను, అధికారాన్ని అడ్డుపెట్టుకొని ప్రజలపై, మా పార్టీ కార్యకర్తలపై దాడుల చేస్తున్నారన్నారు.

అనంతరం ప్రవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న కామారెడ్డి పల్లె చెందిన బిఆర్ఎస్ నాయకులు కల్నాయక్ గారిని పరామర్శించిన చింతి రెడ్డి మధుసూదన్ రెడ్డి ఈ కార్యక్రమంలోని బిఆర్ఎస్ నాయకులు నేతాని శ్రీనివాస్ రెడ్డి,గుర్జపెల్లి ప్రకాష్ రావు,మాజీ జడ్పీటీసీ చిలువేరు మొగిలి, గుండె బోయిని నాగయ్య గంట సమిరెడ్డి, ఆముదాలపెల్లి అశోక్,కోరే రమేష్. శితరాసి సనత్ కుమార్ ఎరుకొండ శ్రీనివాస్ మాజీ సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## డిపిఆర్ఓ వరంగల్ ప్రభుత్వ శాఖలో పనిచేసిన శోభన్ బాబు ఉద్యోగ విరమణ.

మీ వార్త న్యూస్ 25 ఆగస్టు : వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



పౌర సంబంధాల శాఖ వరంగల్ జిల్లా లో అంకిత భావంతో 40 సంవత్సరాలు పనిచేసిన బైరపాక శోభన్ బాబు. తనపై అధికారుల మన్నలను పొందినారు.
ఉద్యోగ విరమణ సందర్భంగా తోటి ఉద్యోగస్తులు, ఘనంగా సన్మానం చేశారు. కథ 40 సంవత్సరాలుగా ఉద్యోగం చేసిన శోభన్ బాబు దేవుని ఆశీర్వాదములతో బేతల్ బాప్తిస్ట్ చర్చి నందు ఫెలోషిప్ ఇన్ పొందినారు. 31-07-2025 రోజున ఉద్యోగ విరమణ పొందిన శోభన్ బాబు. తన విశ్రాంత జీవితాన్ని ప్రశాంతంగా గడపాలని. సహ ఉద్యోగులు కోరారు. ఈ కార్యక్రమంలో వారి బంధువులు కుటుంబ సభ్యులు సహ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతిని పూజిద్దాం -మట్టి గణపతులను పంపిణీ చేసిన గ్రీన్ ఇండియా ఇన్చార్జి అరుణ్ రావు





టేకుమట్ల ఆగస్టు 25 మీ వార్త

గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా వినాయక చవితి సందర్భంగా మాజీ రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్ కుమార్ రూపొందించిన విత్తన గణపతి ప్రతిమను టేకుమట్ల మండలంలోని స్థానిక ఎస్సై దాసరి సుధాకర్ , కస్తూర్బా గాంధీ విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ స్వప్న , మండల అధికారులకు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి బొంపల్లి అరుణ్ రావు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా అరుణ్ రావు మాట్లాడుతూ మట్టి గణపతిని పూజిద్దాం, పర్యావరణాన్ని కాపాడుదాం అని పిలుపునిచ్చారు విత్తన గణపతులను పూజలు చేసిన అనంతరం ఇంటి ఆవరణలో నిమజ్జనం చేయాలని సూచించారు. దీంతో గణపతి నుంచి మొక్క మొలుస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ విత్తన గణపతుల ప్రతిష్టించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి అక్రమ్, శాస్త్రాల తిరుపతి, పైడిపల్లి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో శాస్త్ర స్కూల్ విద్యార్థుల ప్రభంజనం

మీ వార్త ఆగస్టు 25 సూర్యాపేట జిల్లా ప్రతినిధి జహీర్



సూర్యాపేట జిల్లా కేంద్రంలో ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం ఎస్ జి ఎఫ్ మండల స్థాయి అండర్ 14 ,17 ,క్రీడల సెలక్షన్లో భాగంగా తేదీ ఆగస్టు 25 ,స్థానిక శాస్త్ర స్కూల్ విద్యార్థులు అండర్ 14, 17, కబడ్డీ ,వాలీబాల్ ,కోకో క్రీడల్లో సెలెక్ట్, కావడం జరిగింది. ఈ సందర్భంగా శాస్త్ర స్కూల్ విద్యార్థులు చదువుతోపాటు, క్రీడల్లో ప్రతిభ కనబరిచినందుకు పాఠశాల చైర్మన్ మైనం చంద్రశేఖర్ , అభినందించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ తోగరు నాగరాజు , సురేందర్ , పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## టై, బెల్టులు, పౌచ్ కిట్స్ అందజేయడం అభినందనీయం



మీ వార్త ఆగస్టు 25 సూర్యాపేట జిల్లా ప్రతినిధి జహీర్

అక్షర ఫౌండేషన్ సూర్యాపేట ఆధ్వర్యంలో డాక్టర్ రాజమనోహర్ రెడ్డి బాలాజి హాస్పిటల్ సూర్యాపేట వారి సౌజన్యంతో ప్రాథమిక పాఠశాల నూతనకల్ విద్యార్థులకు టై అండ్ బెల్టులు, పౌచ్ కిట్స్ నూతనకల్ మండల విద్యాధికారి బానోతు రాములు నాయక్ గారు అందజేశారు. మండల విద్యాధికారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సామాజిక స్పృహ కలిగి ఉండాలని, సామాజిక సేవలో ఉన్న ఆనందం ఎక్కడ దొరకదని తెలిపారు. విద్యార్థుల చదువుకు ప్రాథమిక పాఠశాలే పునాది అని చక్కటి భవిష్యత్తు ఇక్కడే ప్రారంభమవుతుందని, విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత తల్లిదండ్రులు ఉపాధ్యాయులదే అన్నారు. విద్య, వైద్య, క్రీడా, సాంస్కృతిక, సామాజిక రంగాలలో విశేష సేవలందిస్తున్న అక్షర ఫౌండేషన్ ను మరియు బాలాజీ హాస్పిటల్ వారిని అభినందించారు.
ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కామనిపల్లి విద్యాసాగర్, అక్షర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు యాస రాంకుమార్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ గౌతమ్, డాక్టర్ స్పందన, ఇరుగు సోమయ్య, యాదగిరి, నాగిరెడ్డి శ్రీలత, నాగరాజు, రేణుక, జయమ్మ, సిరి చందనలు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు పరిష్కరించాలి

- భూపాలపల్లి నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి చందుపట్ల కీర్తి రెడ్డి

టేకుమట్ల ఆగస్టు 25 మీ వార్త





టేకుమట్ల మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు గుర్రపు నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో మండలంలోని పలు ప్రజా సమస్యలపై మండల కేంద్రంలో ర్యాలీగా వెళ్లి స్థానిక తహశీల్దార్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది.
అనంతరం బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి చందుపట్ల కీర్తిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు 420 హామీల పేరుతో ప్రజలకు మాయమాటలు చెప్పి గద్దె నెక్కిందని వాటన్నిటిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.
మండలంలో ఏ గ్రామం చూసినా సమస్యలే కనపడుతున్నాయన్నారు. రణమాఫీ జరగని రైతులందరికీ వెంటనే రుణమాఫీ చేయాలి. రైతులకు యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి. నూతన రేషన్ కార్డుల మంజూరులో జాప్యం జరుగుతుందని, జాప్యం వల్ల ప్రజలు ఇతర ప్రభుత్వ పథకాలు పొందడంలో ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని, వెంటనే అర్హులందరికీ నూతన రేషన్ కార్డులు జారీ చేయాలి.
ప్రతి గ్రామంలో సైడ్ డ్రైనేజీల నిర్మాణం పారిశుధ్యం పై వెంటనే దృష్టి సారించాలి. వర్షాకాలం లో వైరల్ జ్వరాలు సోకే అవకాశం ఉంది కాబట్టి మండలంలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్లు తప్పకుండా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి.
టేకుమట్ల, గర్మిళ్లపల్లి ఉన్నత పాఠశాలల్లో టాయిలెట్స్ వాడకానికి వీలుగా లేక పిల్లలు రోడ్ల పైకి వస్తున్నారని, వెంటనే ఆ పాఠశాలల్లో టాయిలెట్ల మరమ్మతులు చేసి పునరుద్ధరించాలి. టేకుమట్ల మండల కేంద్రంలో పల్లె దవాఖాన నిధుల లేమితో ప్రారంభానికి నోచుకోవట్లేదని, వెంటనే నిధులు విడుదల చేసి పల్లె దవాఖాన ను ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకరావాలి.
కలికొటపల్లి డబల్ బెడ్రూం ఇండ్లలో నివసిస్తున్న కుటుంబాలు సమస్యలతో సహవాసం చేస్తున్నారు, మంచి నీరు, టాయిలెట్లు, సీసీ రోడ్డు డ్రైనేజీ లాంటి కనీస వసతులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే వారి సమస్యలు పరిష్కరించాలి.
మండల కేంద్రం నుండి అంకుషాపూర్, సుబ్బక్కపల్లి, నవాబు పేట, మొగుళ్లపల్లి మీదుగా పరకాలకి బస్సు సర్వీసు పునరుద్ధరించాలి. మండలంలో చాలా రోడ్లు దెబ్బతిన్నాయని, వాటి మరమ్మతు లేదా పునర్నిర్మాణం చేపట్టాలి. మండల కేంద్రంలో జూనియర్ కాలేజీ ఏర్పాటుకై చర్యలు తీసుకోవాలి.
మండలంలో ఇసుక రవాణా నిరంతరంగా జరుగుతుందని, అక్రమ రవాణాను అరికట్టాలి అని కీర్తి రెడ్డి డిమాండ్ చేసారు.
ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నిషిధర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపయ్య, లింగంపల్లి ప్రసాద్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు రవికిరణ్ , పెండ్యాల రాజు, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ దుగ్యాల రాంచందర్ రావు, మాజీ మండల అధ్యక్షుడు దేశెట్టి గోపాల్, మండల ప్రధాన కార్యదర్శులు బండారి సమ్మయ్య, గాజుల అజయ్, జిల్లా కౌన్సిల్ మెంబెర్ నాంసాని రమేష్, మహిళా మోర్చా నాయకురాలు నల్ల సునీత రెడ్డి, సీనియర్ నాయకులు బట్టల మొగిలి, శ్రీపతి రవి, చాటకొల్ల తిరుపతి, గుండబోయిన తిరుపతి, కల్లాల సాయిలు, దేశిని రాజమల్లు , వర్మాని వెంకటేశ్వర్లు, మూడెత్తుల కొమురయ్య, పంజాల కుమార్, పలు గ్రామాల బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్ టి పి ఏర్పాటుకు అంచనాలు తయారు చేయండి :

: బల్దియ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

మీ వార్త న్యూస్ 25 ఆగస్టు : వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.





- జూ పార్కులో క్షేత్రస్థాయి పరిశీలన....
- వినాయక నిమజ్జన చెరువుల పరిశీలన....

జూ పార్కులో సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ (ఎస్ టి పి)ఏర్పాటు కు అంచనాలు తయారు చేయాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ లోని జూ పార్క్ లోపల క్షేత్ర స్థాయిలో డ్రైనేజీ తో పాటు ఆర్ 1 స్మార్ట్ రోడ్, జూ పార్క్ నుండి భద్రకాళి బండ్ కు వెళ్ళు నాలా ను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జూ పార్కులో ఎస్టిపి ఏర్పాటుకు గల అవకాశాలను పరిశీలించి అందుకు అనుగుణం గా అంచనాలు తయారు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

**వినాయక నిమజ్జన చెరువు పరిశీలన...**

వినాయక నిమజ్జనం సందర్భం గా బల్దియా పరిధి లో గల పద్మాక్షి చెరువు సిద్దేశ్వర గుండం,బంధం చెరువు, హసన్పర్తి చెరువు, చిన్న వడ్డేపల్లి చెరువు కట్ట మల్లన్న చెరువు లను కమిషనర్ పరిశీలించి తగు ఏర్పాటు చేయాలని లైటింగ్ ,మంచి నీటి వసతి, రోడ్ల మరమ్మత్తులు భారీ కెడ్ల ఏర్పాటు తదితర వసతులు కల్పిస్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిమజ్జనం ప్రశాంతం గా జరిగేలా చూడాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. అనంతరం ఖిలా వరంగల్ లోని కాకతీయ పట్టణ అభివృద్ధి సంస్థ (కుడా) కు.చెందిన చిల్డ్రన్ పార్కును పరిశీలించి పార్క్ అభివృద్ధి చేపట్టాల్సిన పనులను వెంటనే చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సురేష్ జోషి సి.ఎం.హెచ్.ఓ డా.రాజారెడ్డి ఇంచార్జి ఎస్ ఈ మహేందర్, ఏం హెచ్ ఓ డా.రాజేష్ ఈ ఈ లు రవికుమార్ సంతోష్ బాబు మాధవి లత కుడా ఈ ఈ బీమ్ రావు డి ఈ లు రవి కిరణ్ శివానంద్ కార్తీక్ రెడ్డి రాగి శ్రీకాంత్ సతీష్ సానిటరీ సూపర్వైజర్ గోల్కొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్‌లో జర్నలిస్టుల నిరసన.. ఇళ్ల స్థలాల కోసం పోరాటం ఉధృతం

ఈనెల 29న కలెక్టరేట్ ఎదుట




### ముట్టడి విజయవంతం చేయండి

నిర్మల్ జిల్లా (ఆగస్టు 25) మీ వార్త ప్రతినిధి

నిర్మల్ జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న జర్నలిస్టులు తమ ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలని కోరుతూ తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేశారు. టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో జిల్లాలోని మొత్తం 18 మండలాల తాసిల్దార్ కార్యాలయాల ఎదుట నిరసన కార్యక్రమాలు నిర్వహించి, తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాలను అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంక గారి భూమయ్య మాట్లాడుతూ, సమాజంలో ప్రజల సమస్యలను, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో జర్నలిస్టులు నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. పల్లెల నుంచి పట్టణాల వరకు 24 గంటలూ శ్రమిస్తూ ప్రజాసేవలో ఉన్నప్పటికీ, తమకు ఇళ్ల స్థలాల విషయంలో ప్రభుత్వ సహకారం అందకపోవడం వల్ల తమ కుటుంబాలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో, యూనియన్‌లోని జర్నలిస్టులందరికీ వెంటనే ఇళ్ల స్థలాలను కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలోని ఇతర జిల్లాల్లో ఇప్పటికే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించడం జరిగిందని గుర్తు చేస్తూ, అదే తరహాలో నిర్మల్ జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ ఆయా మండల కేంద్రాలతో పాటు నిర్మల్ పట్టణంలో కూడా ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ ఈ సమస్యపై సానుకూలంగా స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.
తమ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 29వ తేదీన జిల్లా కలెక్టరేట్‌ను ముట్టడి కార్యక్రమం విజయవంతం చేయాలని, ఈ నిరసన కార్యక్రమంలో జిల్లాలోని మొత్తం జర్నలిస్టులు పాల్గొంటారని భూమయ్య స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన జర్నలిస్టులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. జర్నలిస్టుల కుటుంబాలకు నివాస అవసరాలు తీర్చడంలో ప్రభుత్వం జోక్యం చేసుకోవాల్సిన ఆవశ్యకతను ఈ నిరసన కార్యక్రమం మరోసారి నొక్కి చెప్పింది. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా కన్వీనర్ డి యోగేష్ కుమార్, జిల్లా సంయుక్త కార్యదర్శి జల్ద మనోజ్, సభ్యులు డిఎస్ మధు, శివరాజూ కుమార్, లింగేశ్వర్, రమణ తదితరులు పాల్గొన్నారు

## సొంత భవనంలోకి సంసాయి బజాజ్ సర్వీస్ షోరూం



మీ వార్త ఆగస్టు 25 సూర్యపేట జిల్లా ప్రతినిధి జహీర్

సూర్యాపేట జిల్లా కేంద్రం... సంసాయి బజాజ్ సర్వీస్ సెంటర్ ను సొంత భవనంలోకి మార్చడం అభినందనీయమని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రం కలెక్టరేట్ రోడ్డు, త్రిబుల్ ఆర్ ఫంక్షన్ హాల్ ఎదురుగా సంసాయి బజాజ్ సర్వీస్ సెంటర్ ను ప్రారంభించారు. సందర్భంగా మాట్లాడుతూ 90 సంవత్సరాల పైన బజాజ్ షోరూం కంపెనీ వాళ్లకు అనుభవం ఉందని తెలిపారు. 70 దేశాలకు పైగా బజాజ్ షోరూం విస్తరించి ఉందని, ప్రపంచంలోనే నెంబర్ వన్ కంపెనీ బజాజ్ షోరూం అని తెలిపారు.ఇక్కడ శిక్షణ పొందిన మెకానికులు ఉంటారని బజాజ్ సంబంధించిన బండ్లకు ఏటువంటి సమస్య ఉన్న ఈ షో రూమ్ లో పరిష్కారం ఉంటుందని తెలిపారు. మంచి సర్వీసు ఇచ్చి కస్టమర్ల మన్ననలను పొందాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి చకీలం రాజేశ్వరరావు,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజద్ అలీ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, చివ్వేంల మండల పార్టీ అధ్యక్షుడు ధరావత్ వీరన్న నాయక్, సూర్యాపేట మండల పార్టీ అధ్యక్షుడు కోతి గోపాల్ రెడ్డి, దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగెళ్ల కర్ణాకర్ రెడ్డి, నాగుల వాసు, మాజీ కౌన్సిలర్లు వేములకొండ పద్మ, పోలగాని బాలు గౌడ్, మద్దిబోయిన శ్రీనివాస్, కోమరాజు శివ,సంజయ్, బజాజ్ సర్కిల్ హెడ్ రాజేష్ కుమార్, బజాజ్ సర్వీస్ మేనేజింగ్ డైరెక్టర్ విజయ మోహన్, వినీల రెడ్డి, ఏఎస్ఎం వెంకట బాలాజీ, ఏజీఎం రాజేష్, సర్వీస్ మేనేజర్ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రీ ప్రైమరీ, పియం శ్రీ విద్యను

# అంగన్‌వాడీ కేంద్రాలలోనే నిర్వహించాలి

అంగన్‌వాడీలకు కనీస వేతనం, పెన్షన్ చెల్లించాలి

ఐసిడిఎస్ ను పర్మినెంట్ చేయాలి

బొమ్మెనసురేష్ CITU జిల్లా ప్రధాన కార్యదర్శి

నిర్మల్ జిల్లా (ఆగస్టు 25) మీ వార్త ప్రతినిధి

పోషన్ ట్రాకర్ యాప్ లో ఎఫ్ ఆర్ ఎస్ (ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్) విధానాన్ని రద్దు చేయాలని, ప్రీ ప్రైమరీ, పీఎం శ్రీ (ప్రైం మినిస్టర్స్ స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా) విద్యను అంగన్వాడి సెంటర్స్ లోనే నిర్వహించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు నిర్మల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చి అనంతరం ధర్నా నిర్వహించారు. బొమ్మెనసురేష్ మాట్లాడుతూ ఎఫ్ఆర్ఎస్ వ్యవస్థ పని చేయడానికి మంచి ఇంటర్నెట్ సిగ్నల్, డివైసులు అవసరమని గ్రామీణ ప్రాంతాల్లో ఇవి లేకపోవడం వల్ల ఆహార పంపిణీలో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి అన్నారు. ఎఫ్ఆర్ఎస్ విధానం వల్ల గర్భిణీ స్త్రీలు, పిల్లల ముఖ చిత్రాలు సేకరించడం, ఆధార్ లింక్‌తో ఓటీపీ ధృవీకరణ వంటి వాటివలన డేటా దుర్వినియోగం, సైబర్ మోసాల ప్రమాదం పెరిగే అవకాశం ఉందన్నారు.



పియం శ్రీ విద్యను, ప్రీ-స్కూల్ విద్యను స్కూల్స్‌కు మార్చితే, పిల్లలు అంగన్వాడి సెంటర్స్ లో నిర్వహించే పోషకాహారం, ఆరోగ్య పరీక్షలు కోల్పోతారన్నారు. అంగన్వాడీ కేంద్రాలు పిల్లలకు చదువుతో పాటు ఆహారం, ఆరోగ్య సంరక్షణ కలిపి ఇస్తాయి, ఇది పిల్లల ఆకలి, ఆరోగ్య సమస్యలను తగ్గిస్తుందన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు చిన్న పిల్లల చదువు బోధనలో శిక్షణ పొంది ఉన్నారు. పల్లెల్లో లక్షలాది అంగన్వాడీలు ఉండటం వల్ల పేద, గ్రామీణ పిల్లలు సులభంగా అంగన్‌వాడీ కేంద్రాలలో చేరి, అందరికీ చదువు అందుతుందన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి లలిత, ఉపాధ్యక్షులు గంగమని, రాజమణి,తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపాల ఏర్పాటుకు అనుమతులు

# తప్పనిసరి జిన్నారం సీఐ నయమొద్దీన్ హత్నూర ఎస్సై శ్రీధర్ రెడ్డి

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం ఆగస్టు 25 మీ వార్తా ప్రతినిధి విష్ణు

వచ్చే వినాయక చవితి పండుగ సందర్భంగా హత్నూర మండలం పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల్లో వినాయక మండపాల ఏర్పాటుకు నిర్వహకులు తప్పనిసరిగా ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవాలని అనుమతులు పొందాలని జిన్నారం సీఐ నయమొద్దీన్ హత్నూర ఎస్సై శ్రీధర్ రెడ్డి తెలిపారు. సోమవారం పోలీస్ స్టేషన్లో ఆయన మీడియాతో మాట్లాడుతూ వినాయక మండపాలు ఏర్పాటు చేసే ప్రతి ఒక్కరూ పోలీసుల అనుమతి తప్పని సరిగా తీసుకోవాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మండపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు ఇలాంటి రుసుములు చెల్లించాల్సిన అవసరం లేకుండా సులువుగా అనుమతులు పొందేందుకు పోలీస్ శాఖ ప్రత్యేకంగా గణేష్ ఉత్సవ నెట్ వెబ్సైట్ అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. దరఖాస్తుదారులు వారి చిరునామా మండపం ఏర్పాటు చేసే ప్రదేశం కమిటీ సభ్యులు ఫోన్ నెంబర్లు నిమజ్జనం తేదీ సమయం విగ్రహాన్ని ఏ వాహనంలో తీసుకెళ్తారనే వివరాలు నమోదు చేయాలని ఎస్సై పేర్కొన్నారు. ఈ వివరాల మేరకు క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనలకు అనుగుణంగా ఉన్న మండపాలకు అనుమతిరిస్తామన్నారు. పోలీసులు జారీ చేసే నిరభ్యంతర పత్రాన్ని దరఖాస్తుదారు నేరుగా ఈ వెబ్సైట్ నుంచే డౌన్లోడ్ చేసుకోవచ్చని ఉత్సవ నిర్వహకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై కోరారు. ప్రధాన రోడ్లలో మండపాలను ఏర్పాటు చేయవద్దని రహదారులను క్లియర్గా ఉంచాలన్నారు. విద్యుత్ కలెక్షన్ సురక్షితగా అమర్చాలని అగ్ని ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఇటువంటి సందేహాలు ఉన్న హత్నూర పోలీస్ స్టేషన్ నెంబర్ కి 871 2656 752 కి ఫోన్ చేయాలని తెలిపారు. అదేవిధంగా పోలీసుల తక్షణ సహాయం కోసం డయల్ 100 కి కాల్ చేసి ఉపయోగించుకోవాలని సూచించారు. నిమజ్జనం రోజు ప్రజలను ఇబ్బందులు పెట్టే విధంగా ప్రవర్తించకూడదని డీజేలు అశ్లీల నృత్యాలు రికార్డింగ్ డాన్స్ లు అనుమతించబోమని చెప్పారు. ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే లౌడ్ స్పీకర్లను వినియోగించుకోవాలన్నారు. రాత్రి వేళ మండపాల వద్ద కమిటీ సభ్యులు కాపలా ఉండాలని ఊరేగింపులో బాణాసంచా కాల్చరాదన్నారు. పెద్ద విగ్రహాలు ఏర్పాటు చేసే మండపాల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఊరేగింపు సమయంలో యువత డ్రింకింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని






ఎస్సై హెచ్చరించారు.

# ఆశా వర్కర్లు కు ఫిక్సిడ్ వేతనం రూ.18,000/లు ఇవ్వాలి

స్పూటం డబ్బాల టార్గెట్ రద్దు చేయాలి ,

ANC విధానాన్ని రద్దు చేయాలి

సమస్యలు వెంటనే పరిష్కరించాలని CITU డిమాండ్

నిర్మల్ జిల్లా (ఆగస్టు 25) మీ వార్త ప్రతినిధి






బొమ్మెనసురేష్ CITU జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ...రాష్ట్రంలో పనిచేస్తున్న ఆశా వర్కర్లు అనేక సంవత్సరాల నుండి సమస్యలతో సతమతమౌతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఫిక్స్ వేతనం రూ.18,000/-లు, ఇతర డిమాండ్స్ తొందరగా పరిష్కారం చేయాలని వెయ్యి కళ్ళతో ఎదురు చూస్తున్నారు. ఇలాంటి సమయంలో ఆశాల పట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఖరి సరైందిగా లేదు. 20 సం?రాల నుండి ఎనోచ్ఎం స్కీమ్లో భాగంగా ఆశాలు రాష్ట్రంలో పని చేస్తున్నారు. పారితోషికం ఉన్నవి, లేనివి అన్ని పనులు ఆశాలు చేస్తున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు సబ్ సెంటర్ డ్యూటీలు, సర్వేలు తదితర అనేక పనులు చేస్తున్నారు. పని భారం అనేక రెట్లు పెరిగి ఇబ్బందులు పడుతున్నారు. ఇంత పనిచేస్తున్న ఆశాలను సరిగా పని చేయడం లేదని, పని తగ్గిందని, పారితోషికాలు తగ్గిస్తామని ప్రభుత్వం ఆలోచించడం అన్యాయం. ఈ విధానాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలి. పారితోషికాలు తగ్గించకుండా మొత్తం యదావిధిగా ప్రతినెల చివరి నాటికి అకౌంట్లో వేయాలని కోరుతున్నాము. తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్లు ఫిక్సిడ్ వేతనం రూ.18,000/-లు, ఇతర సమస్యలు వరిష్కరించాలని కోరుతూ 2023 సెప్టెంబర్ అక్టోబర్ నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా 15 రోజులు ఆశా వర్కర్లు నిరవధిక సమ్మె చేశారు. సమ్మె సందర్భంగా ఆనాటి ఉన్నతాధికారులు ఆశా యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీతో జరిపిన చర్చలు ఇచ్చిన కొన్ని నిర్దిష్టమైన హామీలను ఇప్పటికే అనేకసార్లు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చాము, గత ప్రభుత్వం ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలతో పాటు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు వేతనాలు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఇచ్చిన హామీలను కూడా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి అనేక విజ్ఞప్తులు చేశాము, సమస్యల పరిష్కారం కోసం కోరి వద్ద జరిగిన ధర్నాల సందర్భంగా రాష్ట్ర ఉన్నతాధికారులు రూ.50 లక్షల ఇన్సూరెన్స్ ఇస్తామని, మట్టి ఖర్చులు రూ.50 వేలు ఇస్తామని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, సెలవులు ఇస్తామని, టార్గెట్స్ రద్దు చేస్తామని, ప్రమోషన్స్ కల్పిస్తామని నిర్దిష్టమైన హామీలు ఇచ్చారు. ఇతర సమస్యల పైన ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలియజేశారు. అయినా పై సమస్యలు నేటికీ రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారం చేయలేదు. ఈ సమస్యలు పరిష్కారం చేయాలని అసెంబ్లీ ఎన్నికల నాటి నుండి నేటి వరకు ఆశా వర్కర్లు ప్రభుత్వానికి అనేక విజ్ఞప్తులు చేశారు. నిరంతరం అనేక ఆందోళనా - పోరాటాలు నిర్వహిస్తున్నారు. అయినా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడంతో తీవ్రమైన ఆందోళనకు అశా వర్కర్లు గురవుతున్నారు.

1ఆశా వర్కర్లు పని చేయడం లేదని, పారితోషికాలు తగ్గించాలనే వ్యతిరేక విధానాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలి. 2 పారితోషికాలు తగ్గించకూడదు. గతంలో చెల్లించినట్లు మొత్తం డబ్బులు ప్రతినెలా చివరి నాటికి ఆశాల అకౌంట్లో వేయాలి.

3. కేంద్రం పెంచిన పారితోషికాలను రాష్ట్ర ప్రభుత్వం యదావిధిగా అమలు చేయాలి.

4. ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.18,000/-లు ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలి. పిఎఫ్. ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలి.

5. 2021 జూలై నుండి డిశెంబర్ వరకు 6 నెలల పిఆర్సి ఎరియర్స్ వెంటనే చెల్లించాలి.

6. ఏఎన్ఎం, జిఎన్ఎం ట్రైనింగ్ పూర్తి చేసిన ఆశాలకు, ఏఎన్ఎం. జిఎన్ఎం పోస్టుల్లో డైరెక్ట్ ప్రమోషన్ సౌకర్యం కల్పించాలి లేదా వెయిటేజీ మార్కులు వెంటనే నిర్ణయించాలి.

7. గత 15 రోజుల సమ్మె హామీలు, కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పొందుపర్చిన హామీలు, 2024 ఫిబ్రవరి 9న జూలై 30న డిశెంబర్ 10న గత ఆరోగ్య శాఖ కమీషనర్ గారు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి.

8. గతంలో ఇచ్చిన హామీ ప్రకారం ఆశాలకు ఇన్సూరెన్స్ రూ.50 లక్షలు చెల్లిస్తూ వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలి.

9 గతంలో ఇచ్చిన హామీ ప్రకారం ఆశాలకు మట్టి ఖర్చులు రూ.50 వేలు చెల్లిస్తూ వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలి.

10. డిశెంబర్ 10న ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి ఆదివారం మరియు పండుగలకు సెలవులు నిర్ణయిస్తూ వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలి.

11 డిసెంబర్ 10న ఇచ్చిన హామీ ప్రకారం ఏఎన్సీ, పిఎన్సి తదితర టార్గెట్స్ ను రద్దు చేస్తూ వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలి.

12. రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు చెల్లించాలి. ఇస్తున్న పారితోషికాల్లో సగం పెన్షన్ నిర్ణయించాలి.

13. ఆశాలకు ప్రతి సంవత్సరం 20 రోజులు వేతనంతో కూడిన క్యాజువల్ సెలవులు ఇవ్వాలి. 6 నెలలు వేతనంతో కూడిన మెడికల్ సెలవులు ఇవ్వాలి.

14. గత ప్రభుత్వ హామీ ప్రకారం ప్రసూతి సెలవులు కల్పిస్తూ వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలి.

15. ఆశాలకు పూనమ్ క్లాత్తో కూడిన క్వాలిటీ యూనిఫామ్ మరియు ఎండాకాలంలో కాటన్ యూనిఫామ్ ఇవ్వాలి.

16. ఆశాలు చేస్తున్న పారితోషికం లేని పనులన్నింటినీ రాష్ట్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవాలి.

17 . 2022, 2023, 2024 సం?ల లెప్రసీ సర్వే పెండింగ్ డబ్బులు పెండింగ్ జిల్లాలకు వెంటనే చెల్లించాలి.

18. ఇప్పటివరకు లేని ఆసుపత్రుల్లో వెంటనే ఆశాలకు రెస్ట్రూం ఏర్పాటు చేయాలి. ఇప్పటికే కేటాయించిన ప్రాంతాల్లో ఇతరులకు ప్రవేశం ఉండకూడదని ఆదేశాలు జారీ చేయాలి.

19. ఆశాలకు పని భారం తగ్గించాలి. పారితోషికం లేని పనులు చేయించకూడదు.

20. ఆశాలకు రక్షణ కల్పించాలి. డ్యూటీలు వేసే సందర్భంగా వెహికల్తో పాటు సిబ్బందిని ఏర్పాటు చేయాలి.

ఈ కార్యక్రమం CITU జిల్లా అధ్యక్షులు పి గంగమని, ఆశ వర్కర్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బి.సుజాత, జిల్లా ఉపాధ్యక్షులు చంద్రకళ, విజయ, అనసూర్య సరిత ఇంద్రమాల, నంద జిల్లా సహాయ కార్యదర్శులు సులోచన మౌనిక విజయ, శ్యామల పద్మ సుగుణ, కమల,జ్యోతి, లక్ష్మి కోశాధికారి రామలక్ష్మి ఇతరులు పాల్గొన్నారు

## టై, బెల్టులు, పౌచ్ కిట్స్ అందజేయడం అభినందనీయం



మీ వార్త ఆగస్టు 25 సూర్యాపేట జిల్లా ప్రతినిధి జహీర్

అక్షర ఫౌండేషన్ సూర్యాపేట ఆధ్వర్యంలో సీనియర్ సర్జన్, డాక్టర్ రాజమనోహర్ రెడ్డి, బాలాజి హాస్పిటల్ ,సూర్యాపేట వారి సౌజన్యంతో ప్రాథమిక పాఠశాల నూతనకల్ విద్యార్థులకు టై అండ్ బెల్టులు, పౌచ్ కిట్స్ నూతనకల్ మండల విద్యాధికారి బానోతు రాములు నాయక్ అందజేశారు. మండల విద్యాధికారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సామాజిక స్పృహ కలిగి ఉండాలని, సామాజిక సేవలో ఉన్న ఆనందం ఎక్కడ దొరకదని తెలిపారు. విద్యార్థుల చదువుకు ప్రాథమిక పాఠశాలే పునాది అని చక్కటి భవిష్యత్తు ఇక్కడే ప్రారంభమవుతుందని, విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత తల్లిదండ్రులు ఉపాధ్యాయులదే అన్నారు. విద్య, వైద్య, క్రీడా, సాంస్కృతిక, సామాజిక రంగాలలో విశేష సేవలందిస్తున్న అక్షర ఫౌండేషన్ ను మరియు బాలాజీ హాస్పిటల్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కామనిపల్లి విద్యాసాగర్, అక్షర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు యాస రాంకుమార్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ గౌతమ్, డాక్టర్ స్పందన, ఇరుగు సోమయ్య, యాదగిరి, నాగిరెడ్డి శ్రీలత, నాగరాజు, రేణుక, జయమ్మ, సిరి చందనలు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు :-

- ఆదివాసీలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం :-

- 980 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ :





నిర్మల్ జిల్లా (ఆగస్టు 25) మీ వార్త ప్రతినిధి

ఉట్నూర్ మండల కేంద్రంలోని కేబీ కాంప్లెక్స్ లో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేసిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రం అబివృద్ధి చెందుతోందని , ఏజెన్సీ ప్రాంతాల్లో ఐటిడిఎ పరిధిలో గిరిజనుల కోసం ప్రత్యేక కోట ద్వారా అత్యధిక ఇందిరమ్మ ఇండ్లు మంజూరు మన ప్రజా ప్రభుత్వం తోనే సాధ్యం అని ఆయన అన్నారు , ప్రతి ఒక్కరు సకాలంలో సొంతింటి కల నెరవేర్చుకోవాలని , త్వరగా ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు . ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీఓ ఖుష్బు గుప్తా , సబ్ కలెక్టర్ , ఎంపిడిఓ , సంబధిత అధికారులు , కాంగ్రెస్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు..

## ప్రమాదకర స్థాయిలో విద్యుత్ తీగలు

విద్యుత్ అధికారులు సకాలంలో స్పందించి తగు చర్యలు తీసుకోవాలి

నిర్మల్ జిల్లా (ఆగస్టు 25) మీ వార్త ప్రతినిధి




నిర్మల్ జిల్లా బైంసా మండలం మహాగం - పార్డి మార్గంలో గోపాల్ రావ్ పటేల్ డిగ్రీ కాలేజీ వద్ద విద్యుత్ తీగలు పాఠశాల, RTC, బస్సులకు పైభాగంలో తగిలేటట్లు ప్రమాదకర స్థితిలో ఉన్నాయి. కాబట్టి విద్యుత్ అధికారులు సకాలంలో స్పందించి సరి చేయగలరు..ఎందుకంటే .. ఈ రహదారి పొడుగునా వాహనాలు అనేక సంఖ్యలో పెద్దపెద్ద వాహనాలునీ ప్రయాణిస్తుంటాయి ప్రస్తుతం వినాయకచవితి సందర్భంగా పెద్ద, పెద్ద విగ్రహాలు వెళ్లే అవకాశం ఉంది విద్యుత్ అధికారులు సకాలంలో స్పందించి సరిచేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## భారత భద్రతా నిబంధనలతోనే స్టార్‌లింక్ సేవలకు గ్రీన్‌సిగ్నల్!




బిలియనీర్ ఎలాన్ మస్క్ నేతృత్వంలోని స్టార్‌లింక్ సంస్థకు స్థానికంగా శాటిలైట్ ఆధారిత బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందించేందుకు భారత్ అనుమతించింది. అయితే భారతీయ వినియోగదారుల డేటాను విదేశాలకు రూటింగ్ చేయడం, కాపీ చేయడం, డీక్రిప్ట్ చేయడం వంటివి నిషేధమని కేంద్రం స్పష్టం చేసింది. యూజర్ ట్రాఫిక్ ఎక్కడా విదేశీ సర్వర్‌లకు మిర్రర్ అవకుండా ఉండేందుకు దేశంలోనే ఎర్త్ స్టేషన్ గేట్‌వేలను ఏర్పాటు చేయాలని షరతులు విధించింది. ఈ నిబంధనలకు అంగీకరించిన తర్వాతే టెలికమ్యూనికేషన్ విభాగం. స్టార్‌లింక్‌కి యూనిఫైడ్ లైసెన్స్ మంజూరు చేసినట్లు కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. భద్రతా నిబంధనల ప్రకారం భారత్‌లో ఎర్త్ స్టేషన్ గేట్‌వేలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాల్సి ఉంటుందని పెమ్మసాని చెప్పారు. వీటి ప్రకారం.. భారతీయ వినియోగదారుల శాటిలైట్ కమ్యూనికేషన్ ట్రాఫిక్ ఏ విధంగానూ విదేశాల్లోని గేట్‌వేల ద్వారా వెళ్లకూడదు. భారతీయ డేటాను విదేశాల్లో కాపీ చేయడం, డీక్రిప్ట్ చేయడం పూర్తిగా నిషేధం.

## కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలి



నిర్మల్ జిల్లా (ఆగస్టు 25) మీ వార్త ప్రతినిధి

ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కుబీర్ మండల బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఎమ్మార్వో శివరాజుకు వినతిపత్రం అందజేశారు. నాయకులు మాట్లాడుతూ.. అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. రైతు భరోసా అమలు, మహిళలకు రూ.2,500, వృద్ధులకు పింఛన్లు పెంచకుండా మోసం చేసారన్నారు. ప్రజల నుంచి వస్తున్న వ్యతిరేకతతో స్థానిక ఎన్నికలు నిర్వహించాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం బయటపడుతుందని ఎద్దేవ చేశారు. గ్రామాల్లో కాంగ్రెస్ హామీలపై ప్రజలు నిలదీస్తున్నారని అన్నారు. డబుల్ బెడ్ రూం ఇళ్ల బిల్లులు కూడా ఇవ్వడం లేదని మండిపడ్డారు. రుణమాఫీ కాక అన్నదాతలు అవస్థలు పడుతున్నారని చెప్పారు. సంపూర్ణ రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఏశాల దత్త్రాత్రి, వైద్యనాథ్, శేఖర్, పండిత్ జాదవ్, గులాబ్ నాయక్, సాయినాథ్, కమలేష్, శంకర్, అశోక్, రాజు, కనోబా, నర్సప్ప, ఆనంద్ రావ్, ప్రసాద్, సురేష్, ప్రతాప్ సింగ్, మొతిరాం, సందీప్, లక్మన్, వెంకటేష్, బాలాజీ, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, బీజేపీ సీనియర్ నాయకులు ఉన్నారు.

## ఆరు గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్

బిజెపి రాష్ట్ర నాయకులు రఘునాథ్ వెరబెల్లి




ఉమ్మడి ఆదిలాబాద్ (మీ వార్త జిల్లా ప్రతినిధి) దండేపల్లి ఆగస్టు 25

మంచిర్యాల జిల్లా దండేపల్లి మండల రెవెన్యూ తాసిల్దార్ కార్యాలయం ఎదుట రఘునాథ్ వీరబెల్లి నాయకత్వంలో నిరసన కార్యక్రమంలో చేపట్టారు. రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ.... ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ రైతులకు 2 లక్షల రుణ మాఫీ చేస్తామని చెప్పి కేవలం కొందరికి మాత్రమే రుణ మాఫీ చేసి, రైతులను మోసం చేసిందని రఘునాథ్ అన్నారు. మహిళలకు నెలకు 2500, కౌలు రైతులకు ఏడాదికి 12,500 రూ,, , కల్యాణ లక్ష్మి కింద తులం బంగారం వంటి అనేక హామీలు ఇచ్చి పేద ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందిని అదే విధంగా స్థానికంగా ఉన్న సాగు నీరు సమస్య పరిష్కరించాలని, ఉన్నత విద్యకు డీగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ తహసీల్దార్ కి వినతి పత్రం అందజేశాను. కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలను అమలు చేసే వరకు బీజేపీ పోరాటం ఆగదని ఆయన అన్నారు. నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు కార్యకర్తలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

## యూఎస్ ఓపెన్‌లో హై డ్రామా.. ఫస్ట్ రౌండ్‌లోనే మెద్వదేవ్ ఓటమి.. రాకెట్‌ను విరగొట్టిన రష్యన్



**న్యూయార్క్ :** యూఎస్ ఓపెన్ టెన్నిస్ టోర్నీలో హైడ్రామా చోటుచేసుకున్నది. గ్రాండ్ స్లామ్ ఫస్ట్ రౌండ్‌లోనే మాజీ చాంపియన్ డానియల్ మెద్వదేవ్ ఓటమి పాలయ్యాడు. రసవత్తరంగా సాగిన మ్యాచ్‌లో ఫ్రెంచ్ ప్లేయర్ బెంజిమన్ బాంజీ విజయం సాధించాడు. అయితే ఈ మ్యాచ్‌లో ఓ నాటకీయ పరిణమాం చోటుచేసుకున్నది. మూడవ సెట్‌లో మెద్వదేవ్ ఓడిపోతున్న సమయంలో.. ఓ ఫోటోగ్రాఫర్ గ్రౌండ్‌లోకి వచ్చాడు. దీంతో చైర్ అంపైర్ మరోసారి బాంజీకి ఫస్ట్ సర్వ్ చేసే అవకాశం ఇచ్చాడు. అప్పుడు 3-6, 5-7, 4-5 స్కోరుతో బాంజీ చాంపియన్‌షిప్ పాయింట్ కోసం ఎదురుచూస్తున్నాడు. ఫోటోగ్రాఫర్ అడ్డురావడంతో ఆ సమయంలో మెద్వదేవ్ మైదానంలో హంగామా చేశాడు. ప్రత్యర్థికి మళ్లీ ఫస్ట్ సర్వ్ ఇవ్వడాన్ని అడ్డగించాడు. ఆ తర్వాత తన అరుపులతో స్టేడియంలోని ప్రేక్షకుల్ని రెచ్చగొట్టాడు. కాసేపు ప్రేక్షకులు మెద్వదేవ్‌కు అనుకూలంగా అరిచారు. సుమారు ఆరున్నర నిమిషాల పాటు మ్యాచ్ ఆగిపోయింది. అయితే ఆ కీలకమైన మూడవ సెట్‌లో బ్రేక్ పాయింట్ సాధించిన మెద్వదేవ్ ఆ తర్వాత ఆ సెట్‌ను సొంతం చేసుకున్నాడు. ఇక నాలుగో సెట్‌లో రష్యన్ ప్లేయర్ దూకుడు ప్రదర్శించాడు. 0-6 స్కోరుతో ఆ సెట్‌ను సొంతం చేసుకున్నాడు. ఒక్కసారి మ్యాచ్ ఉత్కంఠకు చేరింది. దాదాపు ఓటమి ఖాయనుకున్న దశలో మెద్వదేవ్.. వరుసగా రెండు సెట్లు కొట్టేసి .. మ్యాచ్‌ను టైబ్రేకర్‌కు తీసుకెళ్లాడు. అయితే చివరి సెట్‌లో మాత్రం ఫ్రెంచ్ ఆటగాడు బెంజిమన్ బాంజీ తన సత్తా చాటాడు. 6-4 స్కోరుతో ఆ సెట్‌ను సొంతం చేసుకున్నాడు. దీంతో మెద్వదేవ్ ఫస్ట్ రౌండ్‌లోనే యూఎస్ ఓపెన్ నుంచి నిష్క్రమించాల్సి వచ్చింది. ఓడిన ఆవేశంలో మెద్వదేవ్ తన వద్ద ఉన్న రాకెట్లను విరగొట్టాడు. ప్లేయర్ల కుర్చీపై కూర్చుని తీవ్ర అసహనంతో రగిలిపోయాడు. రాకెట్‌ను నేలకేసి కొట్టాడు.

## దమ్ముంటే నిరూపించు లేదా పిసిసి పదవికి రాజీనామా చేయాలి - చిట్యాల సురేష్

మీ వార్త ఆగస్టు 25 మేడిపల్లి ప్రతినిధి

జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గ మేడిపల్లి మండలం కేంద్రంలో జరిగిన ప్రజా హిత కార్యక్రమంలో కరీంనగర్ ఎంపీ కేంద్ర హెూం శాఖ సహాయక మంత్రి బండి సంజయ్ గెలుపు పై తెలంగాణ కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ బండి సంజయ్ దొంగ ఓట్లతో గెలిచారని ఎలాంటి ఆధారాలు లేకుండా చేసిన అనుచిత వ్యాఖ్యలను మేడిపల్లి భీమారం మండలాల బిజెపి అధ్యక్షులు తీవ్రంగా ఖండించారు . సోమవారం మేడిపల్లి మండల కార్యాలయంలో మేడిపల్లి భీమారం మండలాల బీజేపీ అధ్యక్షులు చిట్యాల సురేష్ నాగం శివ కుమార్ లు మాట్లాడుతూ మహేష్ కుమార్ తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు హెూదాలో ఉండి ఇలాంటి అర్థం పర్థం ఆధారాలు లేని మాటలు మాట్లాడం తగదని చిట్యాల సురేష్ అన్నారు. చొప్పదండి హుస్నాబాద్ వేములవాడ నియోజక వర్గాలు కూడా కరీంనగర్ పార్లమెంటు పరిధిలోకి వస్తాయని అక్కడ గెలిచిన మీ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కూడా దొంగ ఓట్లు తోనే గెలిచారా అని ప్రశ్నించారు.

అసత్య ప్రచారాలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ నిజాలను నిరూపించాలని లేదంటే పిసిసి అధ్యక్ష పదవికి రాజీనామా చేయాలని లేదా తెలంగాణ ప్రజలకు భేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. క్షమాపణలు చెప్పని ఎడల వారు చేపట్టిన ప్రజాహిత యాత్రను ఎక్కడిక్కడే ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ రెండు మండల అధ్యక్షులతో పాటు మండల ప్రధాన కార్యదర్శి గోస్కి మధు సీనియర్ నాయకులు ఎస్ ఎన్ రెడ్డి తౌటి తిరుపతి రెడ్డి మామిడి ధర్మారెడ్డి రాచర్ల హనుమాండ్లు బూత్ అధ్యక్షులు కార్యకర్తలు బీజేపీ సోషల్ మీడియా కన్వీనర్ నీలం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎంపీ బూర నర్సయ్య గౌడ్

మీ వార్త ఆగస్టు 25 నల్గొండ జిల్లా ప్రతినిధి

ఆగస్టు 25: చౌటుప్పల్ నల్గొండ జిల్లా, మునుగోడు నియోజకవర్గం చౌటుప్పల్ మండలంలో నూతన భారతీయ జనతా పార్టీ కార్యాలయాన్ని మాజీ పార్లమెంట్ సభ్యులు డా. బూర నర్సయ్య గౌడ్ ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సాహాన్ని ప్రదర్శించారు. కార్యాలయ ప్రారంభం అనంతరం జరిగిన మీడియా సమావేశంలో డా. బూర నర్సయ్య గౌడ్ గారు మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో త్రాగునీటి సమస్యలు, రోడ్ల దుస్థితి, సాగు నీటి కొరత, యువతకు ఉద్యోగ అవకాశాల లోపం – ఇవన్నీ రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య ఫలితమే. ప్రజలు అభివృద్ధి కోసం ఎదురు చూస్తున్నారు. కేంద్రం సహకరించడానికి సిద్ధంగా ఉన్నా, రాష్ట్ర ప్రభుత్వం అడ్డు తగులుతోంది" అని అన్నారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వైఖరిని ఆయన తీవ్రంగా విమర్శిస్త మంత్రి పదవి, మంత్రి పదవి అని అడుక్కుంటూ నల్గొండ జిల్లా పరువు తీస్తున్నారు
నల్గొండ ప్రజల కోసం జిల్లా అభివృద్ధి గురించి అడగకుండా మంత్రి పదవి అడుక్కోవడం ఏంటి ఆయన తీరు చూస్తుంటే నల్గొండ వాసులుగా మాకే సిగ్గనిపిస్తుంది .రాజగోపాల్ రెడ్డికి అంత సత్తా ఉంటే పదవికి రాజీనామా చేసి సొంతగా నిలబడాలి అంత గౌరవం లేని చోట ఉండటం ఎందుకు.కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై కూడా ఆయన ఘాటుగా స్పందిస్తూ – "ఓటు చోరీ... ఓటు చోరీ అంటూ ఆధారాలు లేకుండా మాట్లాడటం మతిస్థిమితం లేనట్టే. కాంగ్రెస్ నాయకులు నిజాయితీగా ఉంటే ముందుగా తమ పదవులకు రాజీనామాలు చేసి తర్వాతే నైతికత గురించి మాట్లాడాలి" అని డిమాండ్ చేశారు. బీజేపీ లక్ష్యాలపై మాట్లాడుతూ –"ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ గ్లోబల్ స్థాయిలో ఎదుగుతోంది. అభివృద్ధి, పారదర్శకత, దేశ భద్రత బీజేపీ ప్రభుత్వ ప్రధాన ధ్యేయాలు. కాంగ్రెస్ మాత్రం అబద్ధాల ప్రచారంలోనే మునిగిపోయింది. మునుగోడు నియోజకవర్గంలో బీజేపీ వేగంగా బలపడుతోంది. కొత్త కార్యాలయం పార్టీకి మరింత బలాన్ని, ప్రజలకు నమ్మకాన్ని ఇస్తుంది" అని నమ్మకం వ్యక్తం చేశారు.



## టీమిండియా స్పాన్సర్‌షిప్ నుంచి తప్పుకున్న డ్రీమ్11.. ధ్రువీకరించిన బీసీసీఐ!

టీమిండియా స్పాన్సర్‌షిప్ నుంచి డ్రీమ్11 తప్పుకుంది. బీసీసీఐతో జరిగిన రూ.358కోట్ల ఒప్పందం నుంచి గడువుకు ముందు అర్ధాంతరంగా డ్రీమ్11 రద్దు చేసుకుంది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో 'ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు 2025ని ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఒప్పందం నుంచి వైదొలగాలని ఫాంటసీ స్పోర్ట్స్ కంపెనీ నిర్ణయించుకుంది. బీసీసీఐతో ఒప్పందాన్ని రద్దు చేసుకున్న విషయాన్ని బీసీసీఐ ధ్రువీకరించింది. బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా మాట్లాడుతూ.. ఆన్‌లైన్ గేమింగ్ ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ బిల్ 2025 ఆమోదం నేపథ్యంలో ఒప్పందం ముగిసిందన్నారు. భవిష్యత్‌లో ఆ సంస్థతో బీసీసీఐకి ఒప్పందం ఉండదన్నారు. ఇదిలా ఉండగా.. ఇటీవల డ్రీమ్ 11 ప్రతినిధులు బీసీసీఐ కార్యాలయానికి చేరుకొని టీమిండియా ప్రధాన స్పాన్సర్‌గా ఇకపై కొనసాగలేమని సీఈవో హేమంగ్ అమీన్ అధికారికంగా బీసీసీఐకి వెల్లడించారు. ఒప్పందం రద్దయిన నేపథ్యంలో రాబోయే ఆసియా కప్‌లో భారత జట్టు డ్రీమ్ 11 లోగో లేకుండానే మైదానంలోకి దిగబోతున్నది. బీసీసీఐ త్వరలోనే కొత్త స్పాన్సర్ కోసం టెండర్ జారీ చేసే అవకాశం ఉంది. బైజు స్థానంలో 2023లో బీసీసీఐ స్పాన్సర్ హక్కులను డ్రీమ్ 11 సొంతం చేసుకుంది. ఈ స్పాన్సర్ ఒప్పందం విలువను రూ..358 కోట్లుగా నిర్ణయించారు. కానీ, ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో కంపెనీ ఒప్పందం నుంచి వైదొలిగింది. ఈ నిర్ణయం భారతదేశంలో క్రికెట్ నియంత్రణ మండలిపై మాత్రమే కాకుండా క్రీడా ప్రపంచంపై ప్రభావం కనిపించనున్నది. ఐపీఎల్ ఫ్రాంచైజీలకు స్పాన్సర్‌గా ఉంది. డ్రీమ్ 11కు పలువురు క్రికెటర్లు బ్రాండ్ అంబాసిడర్లుగా ఉన్నారు. ఇందులో మహేంద్ర సింగ్ ధోని, రోహిత్ శర్మ, హార్దిక్ పాండ్యా, రిషబ్ పంత్, జస్‌ప్రీత్ బుమ్రా వంటి అగ్ర క్రికెటర్లు ఈ జాబితాలో ఉన్నారు. 2020లో భారత్-చైనా మధ్య ఉద్రిక్తతల సమయంలో వీవో ఐపీఎల్ టైటిల్ స్పాన్సర్‌షిప్‌ను వదులుకున్న సమయంలో డ్రీమ్11 కొంతకాలం టైటిల్ స్పాన్సర్‌గా వ్యవహరించింది. తాజాగా డ్రీమ్11 అకస్మాత్తుగా స్పాన్సర్‌షిప్ నుంచి తప్పుకోవడం బీసీసీఐకి ఇబ్బందికరంగా మారింది. కొత్త స్పాన్సర్‌ను వెతికిపట్టుకోవడం సవాల్‌గా మారింది. అయితే, దాని ప్రభావం ప్రపంచవ్యాప్తంగా అనేక లీగ్‌లు, ఆటగాళ్లపై కనిపించనున్నది. ఆసియా కప్ ఈ ఏడాది సెప్టెంబర్ రెండోవారం చివరలో మొదలుకానున్నది. దాంతో బీసీసీఐకి స్పాన్సర్స్‌ను తక్కువ సమయంలో వెతకాల్సి ఉంది. ప్రస్తుతానికి ఆటగాళ్ల జెర్సీలపై లోగో కనిపించదు. ఇది బ్రాండ్ విలువ, ఆదాయం రెండింటిని ప్రభావితం చేయనున్నది. 2020లో వివో వైదొలిగిన తర్వాత డ్రీమ్-11 ఐపీఎల్ టైటిల్ స్పాన్సర్‌షిప్‌గా వ్యవహరించిన సమయంలో ఇదే పరిస్థితి నెలకొంది. డ్రీమ్ 11 ఈ కంపెనీ అనేక ఐపీఎల్ ఫ్రాంచైజీలకు, అనేక మంది స్టార్ ఆటగాళ్లకు స్పాన్సర్‌గా ఉంది. కరేబియన్ ప్రీమియర్ లీగ్ భాగస్వామి. అదే సమయంలో న్యూజిలాండ్ దేశీయ లీగ్ 'సూపర్ స్మాష్' టైటిల్ స్పాన్సర్ కూడా. ఈ చిన్న టోర్నమెంట్‌లకు ఐపీఎల్ తరహాలో బలమైన ఆర్థిక మద్దతు లేదు.




### టీమిండియా జెర్సీ కొత్త స్పాన్సర్‌గా టొయోటా..?

ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు 2025 అమల్లోకి వచ్చిన నేపథ్యంలో భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ) తమ జట్లకు జెర్సీ స్పాన్సర్‌గా ఉన్న ప్రధాన గేమింగ్ ప్లాట్‌ఫాం డ్రీమ్11తో ఒప్పందాన్ని ఉన్నపళంగా రద్దు చేసుకుంది. దీంతో ప్రస్తుతానికి భారత క్రికెట్ జట్ల జెర్సీలకు అధికారిక స్పాన్సర్ లేకుండా పోయారు. త్వరలో ప్రారంభం కానున్న ఆసియా కప్‌లో కూడా టీమిండియా జెర్సీ స్పాన్సర్ లేకుండానే బరిలోకి దిగవచ్చు. ఈలోపు కొత్త జెర్సీ స్పాన్సర్ దొరికితే వారి లోగోతో ఉన్న జెర్సీలతో టీమిండియా ఆటగాళ్లు ఆసియా కప్ బరిలోకి దిగుతారు. డ్రీమ్11 స్థానంలో టీమిండియా జెర్సీని స్పాన్సర్ చేసేందుకు టొయోటా మోటార్ కార్పొరేషన్ ఆసక్తి చూపుతోంది. టొయోటాతో పాటు ఓ ఫిన్‌టెక్ స్టార్టప్, టాటా గ్రూప్, రిలయన్స్, అదానీ గ్రూప్ వంటి సంస్థలు కూడా బీసీసీఐకి తమ ఆసక్తిని తెలిపాయని సమాచారం. జెర్సీ స్పాన్సర్‌షిప్‌ను అధికారిక టెండర్ ప్రక్రియ ద్వారా నిర్ణయిస్తారు. ఇది ఇంకా ప్రారంభం కాలేదు. బీసీసీఐ త్వరలో కొత్త స్పాన్సర్ కోసం టెండర్లను ఆహ్వానించనుంది. కాగా, 2023లో రూ. 358 కోట్లతో మూడేళ్ల కాలానికి బీసీసీఐతో డ్రీమ్11 ఒప్పందం కుదుర్చుకుంది. ఎడ్-టెక్ దిగ్గజం బైజూస్ స్థానాన్ని డ్రీమ్11 భర్తీ చేసింది. తాజాగా భారత ప్రభుత్వ నిర్ణయంతో డ్రీమ్11-బీసీసీఐ అగ్రిమెంట్ మధ్యలోనే క్యాన్సిల్ అయ్యింది.





# కొబ్బరి నీళ్లు - నిమ్మకాయ నీరు.. ఆరోగ్యానికి ఏది మంచిది?

కాలంతో సంబంధం లేకుండా శరీరానికి మేలు చేసే పానీయాల గురించి మాట్లాడుకుంటే.. కొబ్బరి నీరు, నిమ్మకాయ నీరు ముందు వరుసలో ఉంటాయి. ఈ రెండూ ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరమైనవి. అయితే ఈ రెండింటిలో ఏది ఎక్కువ ఆరోగ్యకరమైనది అనే ప్రశ్న చాలామందికి వస్తుంది. హైడ్రేషన్ – ఎలక్ట్రోలైట్స్: కొబ్బరి నీటిలో అధిక నీటి శాతం ఉంటుంది. ఇది శరీరాన్ని వేగంగా రీహైడ్రేట్ చేస్తుంది. అంతేకాకుండా ఇందులో మెగ్నీషియం, పొటాషియం వంటి అవసరమైన ఎలక్ట్రోలైట్లు పుష్కలంగా ఉంటాయి. ఇది కండరాల నొప్పులను తగ్గిస్తుంది. డీహైడ్రేషన్‌ను నివారిస్తుంది. ఎలక్ట్రోలైట్ అసమతుల్యత ఉన్నవారికి ఇది చాలా మంచిది. బరువు తగ్గడం: బరువు తగ్గాలనుకునే వారికి కొబ్బరి నీరు ఒక మంచి ఎంపిక. ఇందులో ట్రాన్స్‌ఫ్యాట్, కొలెస్ట్రాల్, తక్కువ కేలరీలు ఉంటాయి. ఇది మంచి శక్తిని అందిస్తుంది. ఆకలిని తగ్గించి..అనవసరమైన ఆహారం తీసుకోవడాన్ని నివారిస్తుంది. రక్తపోటు నియంత్రణ: కొబ్బరి నీటిలో ఉండే అధిక పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. రక్తపోటు సమస్యలు ఉన్నవారికి ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. రోగనిరోధక శక్తి: కొబ్బరి నీటిలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీవైరల్, యాంటీ ఫంగల్ లక్షణాలు ఉంటాయి. ఇది శరీర రోగనిరోధక శక్తిని పెంచుతుంది మరియు అనేక వ్యాధుల నుండి రక్షణ కల్పిస్తుంది. ఇది మూత్రపిండాల ఆరోగ్యానికి కూడా మంచిది.విటమిన్ సి – శక్తి: నిమ్మకాయ నీటిలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచడానికి, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి ఉపయోగపడుతుంది. ఇది మానసిక అలసటను తగ్గిస్తుంది, శరీరానికి కొత్త శక్తిని ఇస్తుంది. జీర్ణక్రియ – బరువు తగ్గడం: నిమ్మకాయ నీరు జీర్ణక్రియను మెరుగుపరచడంలో, కడుపు ఉబ్బరం, అజీర్ణం వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. కొబ్బరి నీటి మాదిరిగానే ఇది కూడా జీర్ణక్రియను వేగవంతం చేసి, కేలరీలను బర్న్ చేయడంలో సహాయపడుతుంది. ఆకలిని నియంత్రించి బరువు తగ్గడానికి తోడ్పడుతుంది. కొబ్బరి నీరు, నిమ్మకాయ నీరు రెండూ జీర్ణక్రియను మెరుగుపరచడం, బరువు తగ్గడంలో సహాయపడటం వంటి వాటిలో సారూప్య ప్రయోజనాలను కలిగి ఉంటాయి. అయితే మీకు అధిక ఎలక్ట్రోలైట్లు అవసరం అయితే కొబ్బరి నీరు మంచి ఎంపిక. మీకు విటమిన్ సి, రోగనిరోధక శక్తి పెంచుకోవాలనుకుంటే నిమ్మకాయ నీరు సరైనది. కాబట్టి మీ శరీరానికి ఏది అవసరమో దాని ఆధారంగా ఈ రెండు ఆరోగ్యకరమైన పానీయాలలో ఒకదాన్ని ఎంచుకోవచ్చు.



# ఉదయాన్నే ఈ టైమ్‌లో నిద్ర లేస్తే ఏమవుతుంది?



ఆహారం, నీరు, గాలి లాగే సరైన నిద్ర కూడా ఆరోగ్యానికి చాలా అవసరం. ప్రతి ఒక్కరూ రోజుకు కనీసం ఏడు నుండి ఎనిమిది గంటలు నిద్రపోవాలని నిపుణులు సూచిస్తున్నారు. అయితే మంచి నిద్రతో పాటు, ఉదయం సరైన సమయంలో నిద్ర లేవడం కూడా శారీరక, మానసిక ఆరోగ్యానికి అత్యంత కీలకం. సాధారణంగా పెద్దలు త్వరగా పడుకుని త్వరగా లేవాలని చెబుతుంటారు. ఈ నియమం వెనుక శాస్త్రీయ కారణాలు కూడా ఉన్నాయి. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఉదయం 5 గంటలకు లేవడం అత్యుత్తమ సమయం. ఒకవేళ 5 గంటలకు సాధ్యం కాకపోతే ఉదయం 6 గంటలకు తప్పనిసరిగా లేవాలి. 5, 6 గంటల మధ్య సమయం మేల్కొనడానికి అత్యంత అనుకూలమైనదిగా చెబుతారు. ఈ సమయంలో వాతావరణం ప్రశాంతంగా, కాలుష్యం లేకుండా ఉంటుంది. త్వరగా లేవడం వల్ల శరీరంలో శక్తి స్థాయి పెరుగుతుంది, ఇది రోజంతా మిమ్మల్ని ఉత్సాహంగా ఉంచుతుంది. ఉదయం 9, 10 గంటల తర్వాత నిద్ర లేచే వ్యక్తులు తరచుగా బద్ధకం, చిరాకు వంటి సమస్యలను ఎదుర్కొంటారని నిపుణులు చెబుతున్నారు. ఆలస్యంగా లేవడం వల్ల ఏ పనిపైనా దృష్టి పెట్టలేకపోవడం, ప్రొడక్టివిటీ తగ్గడం జరుగుతుంది. అంతేకాకుండా ఉదయం లభించే సహజ సూర్యరశ్మి, స్వచ్ఛమైన గాలిని కోల్పోవడం వల్ల విటమిన్ డి లోపం, మానసిక ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు పడతాయి. ఇది ఊబకాయం, మధుమేహం, గుండె జబ్బుల వంటి అనేక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. శక్తి, మానసిక ఆరోగ్యం: ఉదయం త్వరగా లేవడం వల్ల శరీరంలో శక్తి స్థాయి పెరుగుతుంది. స్వచ్ఛమైన గాలి పీల్చుకోవడంతో పాటు ఇది మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది. మెరుగైన ఫలితాలు: రోజు కోసం మీ లక్ష్యాలను సాధించడానికి ఎక్కువ సమయం లభిస్తుంది. ఇది ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది. పనిలో మెరుగైన ఫలితాలు ఇస్తుంది. శారీరక ఆరోగ్యం: త్వరగా లేవడం వల్ల శారీరక శ్రమకు సమయం దొరుకుతుంది. ఇది అధిక రక్తపోటు, కొలెస్ట్రాల్, గుండె సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. కాబట్టి ఆరోగ్యకరమైన మరియు ఉత్సాహభరితమైన జీవితం కోసం, ఉదయం త్వరగా నిద్ర లేవడాన్ని ఒక అలవాటుగా చేసుకోవడం మంచిది. ఇది మీ జీవితంలో సానుకూల మార్పులను తీసుకువస్తుంది.

# ఖాళీ కడుపుతో మెంతి నీళ్లు తాగితే ఏమవుతుంది?



షుగర్ కంట్రోల్ : జర్నల్ ఆఫ్ ఫుడ్ కంపోజిషన్ అండ్ అనాలిసిస్ ప్రచురించిన ఒక అధ్యయనం ప్రకారం.. మెంతి నీరు రక్తంలో చక్కెర స్థాయిలను సమర్థవంతంగా నియంత్రించడంలో సహాయపడుతుంది. మెంతిలో ఉండే కొన్ని సమ్మేళనాలు ఇన్సులిన్ పనితీరును మెరుగుపరుస్తాయి. తద్వారా సహజంగానే రక్తంలో చక్కెర నియంత్రణ సాధ్యమవుతుంది. అంతేకాకుండా ఇందులో ఉండే కరిగే ఫైబర్ చక్కెర శోషణను నెమ్మదిస్తుంది. దీనివల్ల భోజనం తర్వాత రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరగకుండా నివారించవచ్చు. జీర్ణక్రియ – బరువు కంట్రోల్ : మెంతి నీరు జీర్ణ వ్యవస్థకు చాలా మేలు చేస్తుంది. ఇందులో అధికంగా ఉండే ఫైబర్ కడుపు నిండిన అనుభూతిని ఇస్తుంది. తద్వారా ఆకలిని తగ్గిస్తుంది. ఇది బరువు నియంత్రణకు సహాయపడుతుంది. అదనంగా ఈ నీరు మలబద్ధకం, కడుపు నొప్పి, ఆమ్లత్వం వంటి జీర్ణ సమస్యలను తగ్గించడంలో కూడా తోడ్పడుతుంది. గుండె ఆరోగ్యం – రక్తపోటు : మెంతి నీటిని క్రమం తప్పకుండా తాగడం వల్ల చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్ల స్థాయిలు తగ్గుతాయి. ఇది రక్తపోటును నియంత్రించడంలో రక్త ప్రసరణను మెరుగుపరచడంలో, ధమనులలో ఫలకం ఏర్పడకుండా నిరోధించడంలో సహాయపడుతుంది. మచ్చలేని చర్మం – మెరిసే జుట్టు : మెంతి నీరు చర్మం, జుట్టు ఆరోగ్యానికి కూడా ఉపయోగపడుతుంది. ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, ఖనిజాలు చర్మం రంగును మెరుగుపరిచి, మొటిమలు, మచ్చలను తగ్గిస్తాయి. సహజమైన మెరుపును ఇస్తాయి. అంతేకాకుండా ఇది చుండ్రును తగ్గించి, ఆరోగ్యకరమైన తల చర్మం పనితీరుకు మద్దతు ఇస్తుంది. రోగనిరోధక శక్తి పెంపు : మెంతి నీరు రోగనిరోధక శక్తిని పెంచుకోవడానికి కూడా ఉపయోగపడుతుంది. ఇందులో ఉండే ఫైటోఈస్ట్రోజెన్ హార్మోన్ల హెచ్చుతగ్గులను నియంత్రించడంలో సహాయపడుతుంది. అంతేకాకుండా ఫ్లేవనాయిడ్లు, పాలీఫెనాల్స్ వంటి యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండటం వల్ల మెంతి నీరు రోగనిరోధక శక్తిని పెంచి, శరీరాన్ని అంటువ్యాధుల నుండి రక్షించడంలో సహాయపడుతుంది.

# యాలకులు మీ డైట్‌లో ఉంటే.. అనారోగ్యాన్ని పాతాళానికి తొక్కినట్టే..



యాలకులలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇది శరీరంలో రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. ఏలకులు నమలడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. ఏలకులు మనస్సు, శరీరాన్ని సంతోషంగా ఉంచుతాయి. యాలకులు అనేక రకాల యాంటీఆక్సిడెంట్లను కలిగి ఉంటాయి. ఇవి శరీరంలో రక్తపోటును నియంత్రిస్తాయి. యాలకులు నమలడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. యాలకులు మనస్సు, శరీరాన్ని సంతోషంగా ఉంచుతాయి. యాలకులు తీసుకోవడం వల్ల ఆందోళన, డిప్రెషన్ నుండి ఉపశమనం పొందవచ్చు. ఏలకులను నీటిలో వేసి మరిగించి తాగితే మంచిది. దీని వాసన మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. అదనంగా, యాలకులలోని యాంటీఆక్సిడెంట్ లక్షణాలు ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుంచి చర్మాన్ని రక్షించడంలో సహాయపడతాయి. అలాగే శరీరంలోని టాక్సిన్స్‌ని తొలగించి, చర్మానికి మెరుపునిస్తుంది. వర్షాకాలంలో దగ్గు, ముక్కు కారటం, గొంతు నొప్పితో బాధపడుతుంటే యాలకులు టీ తాగడం మంచిది. యాలకులలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి అన్ని రకాల గొంతు సంబంధిత సమస్యలను నయం చేయడంలో సహాయపడతాయి. అంతేకాదు ఆస్తమా, బ్రాంకైటిస్ వంటి శ్వాసకోశ వ్యాధుల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. పీరియడ్స్ సమయంలో తీవ్రమైన కడుపునొప్పి, కండరాల తిమ్మిరితో బాధపడే వారికి యాలకుల నీరు చాలా మేలు చేస్తుంది. యాలకుల నీటిలో యాంటిస్పాస్మోడిక్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి హార్మోన్ల అసమతుల్యత నుంచి ఉపశమనం కలిగిస్తుంది.

## అధిక బరువు ఐస్‌లా ఇట్టే కరిగిపోతుంది



ఈ మధ్య కాలంలో చాలా మంది అధిక బరువు సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. ఆహారపు అలవాట్లు, ఒత్తిడి, ఆందోళన, సమయానికి తినకపోవడం, మారిన లైఫ్ స్టైల్ వంటి కారణాల వల్ల ఈజీగా బరువు పెరిగిపోతున్నారు. ఈ క్రమంలోనే బరువు తగ్గేందుకు ఎంతో కృషి చేయాల్సి ఉంటుంది. వ్యాయమం వంటివి చేయడానికి కూడా సరైన సమయం లేకపోవడంతో నానా తిప్పలు పడుతున్నారు. కొంత మంది బరువు తగ్గేందుకు సప్లిమెంట్స్ తీసుకుంటున్నారు. ఇది చాలా తప్పని నిపుణులు అంటున్నారు. మనం తీసుకునే ఆహారాలతోనే మనం ఈజీగా వెయిట్ లాస్ అవ్వొచ్చు. అలాగని ప్రోటీన్ ఫుడ్స్, ఖరీదైన ఆహారాలు తీసుకోవాల్సిన అవసరం లేదు. మన ఇంట్లో నిత్యం ఉపయోగించే వాటతోనే బరువు తగ్గవచ్చు. బరువును తగ్గించడంలో అల్లం ఎంతో చక్కగా సహాయ పడుతుంది. ప్రతి రోజూ పాలు, పంచదార వేయకుండా అల్లం టీ తయారు చేసుకుని తాగడం వల్ల బరువు తగ్గొచ్చు. ఇలా వారం రోజులు ఉదయం, సాయంత్రం తాగితే.. మీ బరువు ఖచ్చితంగా మార్పు కనిపిస్తుంది. అదే విధంగా పరగడుపున అల్లం డీటాక్స్ వాటర్ తాగడం వల్ల కూడా బరువు తగ్గేందుకు హెల్ప్ అవుతుంది. ఊబకాయం కూడా తగ్గుతుంది. బరువు తగ్గాలంటే.. నీటిలో అల్లం వేసి బాగా మరిగించి అందులో నిమ్మరసం పిండి.. పరగడుపున తాగాలి. వ్యాయామం కూడా చేస్తే మంచి రిజల్ట్స్ కనిపిస్తాయి.

మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం



# ఒక్క లాఠీ పడినా చూస్తూ ఊరుకోం

**హైదరాబాద్ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీ పర్యటన సందర్భంగా విద్యార్థులను ముందస్తుగా అరెస్ట్ చేయడాన్ని రాష్ట్ర మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్రంగా ఖండించారు. ఇది అప్రజాస్వామికం, పిరికిపంద చర్య అని ఆయన వ్యాఖ్యానించారు. వెంటనే విద్యార్థులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. "ఒక్క విద్యార్థిపై లాఠీ పడినా తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకోదు. ఇందుకేనా విద్యాశాఖ, హోంశాఖలను మీ వద్ద ఉంచుకున్నది?" అని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. "ఓయూ విద్యార్థులు మాత్రమే కాదు, యావత్ తెలంగాణ మీ మోసపూరిత హామీల గురించి నిలదీస్తోంది. మొత్తం సమాజం మీద నిషేధాజ్ఞలు విధిస్తారా? ఏడో గ్యారంటీ పేరుతో ప్రజాస్వామ్యం చెప్పి, ఎమర్జెన్సీ రోజులను తిరిగి తెచ్చారు రేవంత్ రెడ్డి," అని ఎద్దేవా చేశారు.తెలంగాణ సీఎంగా కేసీఆర్ సమయంలో ఇచ్చిన ఉద్యోగాల నియామక పత్రాలు ఇవ్వడం, కేసీఆర్ హయాంలో ప్రారంభించిన



నిర్మాణాలను పూర్తి చేయడం తప్ప 22 నెలల పాలనలో ముఖ్యమంత్రి ఏమి సాధించలేదని హరీశ్ రావు విమర్శించారు. "జాబ్ క్యాలెండర్‌ని జాబ్‌లెస్ క్యాలెండర్‌గా మార్చారు. మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాల మోసం చేసారు. నిరుద్యోగ భృతి పేరిట వంచన చేశారు. 22 నెలల్లో 10 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వకుండా 60 వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారు," అని ఆరోపించారు.

"విద్యార్థులు, నిరుద్యోగులు ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నారు. నోటిఫికేషన్ల కోసం నెలల తరబడి ఎదురు చూస్తున్న విద్యార్థులు ఉన్నా, సీఎం మాత్రం ఢిల్లీ చక్కర్లు కొడుతూ కాలం గడుపుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వమే లైబ్రరీల్లో పోలీసు లాఠీ చార్జీలు జరిపించి, విద్యార్థులు, నిరుద్యోగుల వీపులు పగుల గొట్టిన చరిత్ర కలిగినదని హరీశ్ రావు పేర్కొన్నారు. "ఆంక్షలతో, నిషేధాలతో నిరుద్యోగుల నిరసన జ్వాలను ఆర్పలేరు. ఇనుప కంచెలు, బ్యారికేడ్లతో ప్రజా తిరుగుబాటును ఆపలేరు. పోలీసు బలంతో విద్యార్థుల గళాన్ని అణగదొక్కలేరు" అని హరీష్ రావు స్పష్టం చేశారు."ఉస్మానియా విద్యార్థులు, నిరుద్యోగులు సింహాల్లా గర్జిస్తారు. ఉద్యోగాల పేరిట చేసిన మోసాన్ని ఎక్కడికక్కడ నిలదీస్తారు. విద్యార్థులకు క్షమాపణలు చెప్పి, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బీఆర్ఎస్ పక్షాన మేము డిమాండ్ చేస్తున్నాం," అని హరీశ్ రావు హెచ్చరించారు.

# పీసీసీ చీఫ్ వ్యాఖ్యలపై భగ్గుమన్న కొత్తపల్లి బిజెపి శ్రేణులు

**మహేష్ గౌడ్ దిష్టిబొమ్మ దహనం**

**కరీంనగర్ :** బిజెపి పార్టీపై , కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పై పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ చేసిన వ్యాఖ్యలపై కొత్తపల్లి బిజెపి మండల పార్టీ నాయకులు కార్యకర్తలు భగ్గుమన్నారు. మహేష్ గౌడ్ వ్యాఖ్యలను నిరసిస్తూ, ఖండిస్తూ సోమవారం రోజున ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల అధ్యక్షులు కుంట తిరుపతి మాట్లాడుతూ పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కు మతిభ్రమించినట్లు ఉందన్నారు. బిజెపిపై, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పై మహేష్ గౌడ్ చేసిన వ్యాఖ్యలను మండల శాఖ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. ఓట్ చోరీతో బిజెపి గెలిస్తే, కాంగ్రెస్ కూడా ఓట్ చోరీతో గెలిచిందా అనే విషయంపై మహేష్ గౌడ్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మహేష్ గౌడ్ వి దిమాక్ లేని మాటలని , ఓట్ చోరీ జరిగితే తెలంగాణలోబీజేపీ 8 పార్లమెంట్ సీట్లు ఎందుకు వస్తాయి..?అని ఆయన ఘాటుగా విమర్శించారు. ప్రజల కోసం, హిందుత్వం కోసం , దేశం కోసం , దేవుళ్ళ కోసం బిజెపి ఆలోచన చేస్తుంది , కొట్లాడుతుంది. వీటి కోసం బీజేపీ పని చేయడం తప్పు...? బిజెపి గురించి దేశ ప్రజలకు అర్థమైంది కాబట్టి వరుసగా మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిందని తెలిపారు. 55 ఏళ్లు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ గురించి ప్రజలకు అర్థమైంది కాబట్టి కాంగ్రెస్ అడ్రస్సును ప్రజలు దేశవ్యాప్తంగా గల్లంతు చేశారన్నారు. ఆరూ గ్యారంటీలు, 420 హామీలతో ప్రజలను నమ్మించి మోసం చేసి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్ మోసం ప్రజలకు అర్థమైందని, ప్రజలు కాంగ్రెస్ పై తిరగబడే స్థితులు నేడు



రాష్ట్రంలో ఉన్నాయన్నారు. అందుకే ప్రజల దృష్టిని మరల్చడానికి జనహిత యాత్ర పేరిట కాంగ్రెస్ దొంగ నాటకాలు మొదలుపెట్టిందని ఆయన మండిపడ్డారు. యాత్రలో కాంగ్రెస్ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి, ప్రజలకు చేసిన మేలు ఏది లేక , బిజెపిపై అనవసర వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. ముఖ్యంగా కరీంనగర్లో కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ గెలుపు పై మహేష్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు ఆక్షేపనీయమన్నారు. కరీంనగర్ పార్లమెంటు సర్వతో ముఖ అభివృద్ధి కోసం కృషి చేస్తూ, వేలకోట్ల నిధులతో కరీంనగర్ పార్లమెంటు ముఖచిత్రాన్ని బండి సంజయ్ కుమార్ మారుస్తున్నారని తెలిపారు. కరీంనగర్ పార్లమెంట్ ప్రజల ఆశీస్సులుబండి సంజయ్ కుమార్కు ఉండడంతోనే రెండవసారి భారీ మెజారిటీ తో గెలుపొందారని తెలిపారు. అలాంటి గెలుపును , కరీంనగర్ పార్లమెంట్ ప్రజల తీర్పును అపహాస్యం చేసే విధంగా మహేష్ గౌడ్ వ్యాఖ్యలు చేయడానికి సిగ్గుండాలన్నారు. మహేష్ గౌడ్ వెంటనే కరీంనగర్ పార్లమెంటు ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

# రైతులకు ఎరువులను అందించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

**సిపిఎం ఆధ్వర్యంలో మంథని ఫ్యాక్స్ కార్యాలయం ముందు ధర్నా**

**మంథని :** సకాలంలో రైతులకు ఎరువులను అందించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ విమర్శించారు. సోమవారం మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎదుట సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ రైతులకు ఎరువుల సరఫరా విషయంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకుంటున్నాయని,కానీ క్షేత్రస్థాయిలో రైతాంగానికి ఎరువులు అందడం లేదని విమర్శించారు. రైతు సహకార సంఘంలో యూరియా అందుబాటులో ఉన్నదని యూరియా కొరత లేదని రాష్ట్రంలో మంత్రులు, అధికార పార్టీ నాయకులు, అధికారులు పత్రికలలో ప్రకటనలు ఇస్తూ సోషల్ మీడియాలో పోస్టులు




పెడుతున్నారని కానీ ఈరోజు మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఒక్క యూరియా బస్తా లేదని ఆరోపించారు.రైతులు వ్యవసాయ పనులు వదులుకొని ఉదయం నుండి సహకార సంఘాల చుట్టూ తిరుగుతూ పడిగాపులు కాస్తున్నారని అన్నారు. కోరమండల్ మరియు ఇతర ఫెర్టిలైజర్ షాపు యజమానులు ఇతర ఎరువుల బస్తాలు కొనుగోలు చేస్తేనే యూరియా బస్తాలు ఇస్తామని షరతులు పెడుతున్నారని ఇతర పెస్టిసైడ్ మందులను అంటగడుతున్నారని ఆరోపించారు. అధికారులు ఫెర్టిలైజర్ షాప్ యజమానులు కుమ్మక్కై రైతుల నోట్ల మట్టి కొడుతున్నారని అన్నారు. రైతులకు అన్యాయం జరిగితే సహించేది లేదని ఇప్పటికైనా అధికార యంత్రాంగం దృష్టిసారించి రైతాంగానికి యూరియా అందించాలని లేనిపక్షంలో రైతులతో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఆర్ల సందీప్, గొర్రెంకల సురేష్ రైతులు పాల్గొన్నారు.

# బ్లూ కోల్ట్స్ కానిస్టేబుల్స్‌తో పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం సమావేశం

**కరీంనగర్ :** కరీంనగర్ పోలీస్ కమిషనర్ శ్రీ గౌష్ ఆలం ఐపీఎస్ సోమవారంనాడు కమిషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలులో బ్లూ కోల్ట్స్ కానిస్టేబుల్స్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల నుండి డయల్ 100 ద్వారా వచ్చిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని ఆదేశించారు. పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ బ్లూ కోల్ట్స్ కానిస్టేబుల్స్ వారి వారి పరిధిలోని పాయింట్ బుక్‌లను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని సూచించారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల సంఘవిద్రోహ వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచాలని, వారి సమాచారాన్ని నమోదు చేసుకోవాలని తెలిపారు. రాబోయే వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మరింత అప్రమత్తంగా ఉండాలని ఆయన బ్లూ కోల్ట్స్ కానిస్టేబుల్స్‌కు సూచించారు.




గణేష్ మండపాల నిర్వాహకులకు పోలీసులు సూచించిన నిబంధనలు పాటించాలని తెలియజేయాలన్నారు. ( ప్రతి మండపంలో కనీసం ఒక్క కెమెరా ) తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించుకునేలా చూడాలని సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనరేట్ తరపున 50 సీసీ కెమెరాలను కొనుగోలు చేశామని, మరో 50 కెమెరాలను కొనుగోలు చేయనున్నామని, వాటిని ముఖ్య కూడళ్లు, సున్నితమైన ప్రాంతాల్లో ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ఈ కెమెరాలను అమర్చడం, జియో టాగింగ్ చేయడం, అవసరమైనప్పుడు ఫుటేజ్ సేకరించడం వంటి విషయాలపై బ్లూ కోల్ట్స్ అధికారులకు శిక్షణ ఇచ్చామని సీపీ తెలిపారు. శాంతియుత వాతావరణంలో పండుగ జరుపుకునేలా చూడాలని ఆయన పోలీసులకు సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఏసీపీ సీసీఆర్బీ శ్రీనివాస్ జి, ఇన్‌స్పెక్టర్లు సరిలాల్, వెంకటేష్ లు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పందిరిని తొలగించే యత్నంలో విద్యుత్ షాక్ ఒకరు మృతి

**సికింద్రాబాద్ :** శుభకార్యం కోసం వేసిన పందిరిని తొలగిస్తున్న క్రమంలో విద్యుతఘాతానికి గురై ఒక వ్యక్తి మృతి చెందిన ఘటన తిరుమలగిరి పిఎస్ పరిధిలోని సరస్వతి నగర్ లో చోటుచేసుకుంది. విద్యుత్ షాక్ తో ఒక వ్యక్తి మృతి చెందగా..మరో ముగ్గురికి గాయాలయ్యాయి. విద్యుతఘాదానికి గురైన వీడియోలు సీసీ కెమెరాలు నమోదయ్యాయి.రిసాలా బజారుకు చెందిన విజయ్ విష్ణు లక్కీ అనే ముగ్గురు వ్యక్తులు దీపక్ అనే వ్యక్తి వద్ద జీవనోపాధి కోసం టెంట్ హౌస్ వద్ద విధులు నిర్వహిస్తున్నారు. సరస్వతి నగర్ లో శుభకార్యం నిమిత్తం వేసిన టెంట్ తీస్తున్న క్రమంలో విద్యుతఘాతంతో విజయ్ అనే వ్యక్తి మృతి చెందగా..లక్కీ,విష్ణులకు గాయాలు అయ్యాయి. టెంట్ హౌస్ యజమాని దీపక్ ఆదేశాల మేరకు నిచ్చెన వేసుకుని టెంట్ తొలగిస్తున్న క్రమంలో టెంట్ హౌస్ ఇనుప రాడ్ కు విద్యుత్ తీగలు తగలడంతో ఒక్కసారిగా విద్యుతఘాతం జరిగింది. నిచ్చెన పైన ఉన్న విజయ్ కి తీవ్రగాయాలు కాగా నిచ్చెన పట్టుకొని ఉన్న విష్ణు,లక్కీలకు గాయాలు కావడంతో స్థానికులు వెంటనే అంబులెన్స్ సమాచారం అందించారు. హుటాహుటిన వారిని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ విజయం మృతి చెందాడు. కేసు నమోదు చేసుకున్న తిరుమలగిరి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

## ఉస్మానియా యూనివర్సిటీలో సీఎం రేవంత్ రెడ్డి సొల్లు పురాణం మాట్లాడారు

**ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కుమార్ విమర్శ**

**హైదరాబాద్ :** ఉస్మానియా యూనివర్సిటీలో సీఎం రేవంత్ రెడ్డి సొల్లు పురాణం మాట్లాడారని ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కుమార్ విమర్శించారు. సోమవారం బీఆర్ఎస్ భవన్‌లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అంటే అందరికి ఆత్మీయత ఎక్కువ. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్సావాస దోషాలతో రేవంత్ రెడ్డి లైన్‌లో నడుస్తున్నారన్నారు. అప్పులపై స్పీకర్ అబద్దాలు చెప్పారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో చేసిన రూ.3 లక్షల 50 వేల 520 కోట్లు అని పార్లమెంటులో కేంద్రమంత్రి అన్నారు. రేవంత్ రెడ్డిని సీఎం పదవి నుంచి దింపి స్పీకర్ ప్రసాద్ కుమార్ సీఎం కావాలన్నారు.ర్లమెంట్‌లో రఘునందన్ రావు అడిగిన ప్రశ్నకు కేంద్రమంత్రి అప్పులపై సమాధానం ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణ కోసం యాదయ్య, శ్రీకాంతాచారి ఆత్మబలిదానాలు చేసుకుంటే రేవంత్ మాత్రం చంద్రబాబు నాయుడు సంకలో ఉన్నారని ఎద్దేవా చేశారు. నేను కుమార్‌ను ఓయూ వైస్ ఛాన్సలర్ ను చేశామని రేవంత్ రెడ్డి అన్నారు. దీంతో రేవంత్ రెడ్డి ఫ్యూడలిజం, భూస్వామ్య మనస్తత్వం బయటప డిందన్నారు. ఓయూలో కాళేశ్వరం గురించి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారు . జీవో 29 పేరు మీద రేవంత్ రెడ్డి విధ్వంసానికి పాల్పడ్డారని ఆరోపించారు.

## భర్త భార్యను చంపాడు కానీ అతి కిరాతకంగా చంపాడు

**మల్కాజిగిరి డిసిపి పద్మజా రెడ్డి**



**హైదరాబాద్ :** భార్యను హతమార్చి ముక్కులు ముక్కలు చేసి మూసి నదిలో పడేసిన కేసు వివరాలు మల్కాజిగిరి డీసీనీ పద్మజా రెడ్డి మీడియాకు వెల్లడించారు. స్వాతి, మహేంద్ రెడ్డి ఇద్దరు లవ్ మ్యారేజ్ చేసుకున్నారు. పెళ్లి అయిన తర్వాత ఇద్దరు మధ్య నాలుగు సార్లు గొడవలు జరిగాయి. ఒక సంవత్సరం క్రితం అమ్మాయి కి అబార్షన్ చేయించాడు. స్వాతి మళ్ళీ గర్భవతి అయింది. మెడికల్ చెకప్ తర్వాత ఇంటకి వెళ్తా అనగానే గొడవ పడి ఆమెను కొట్టాడు. బయటకు వెళ్లి ఇంటికి వచ్చాడు. ఆ తర్వాత ఆమెను కొట్టగా కళ్ళు తిరిగి కోమాలో పోయింది. ఆ తర్వాత గొంతు నులిమి చంపేశాడు బాడీ పార్ట్స్ అన్ని కోసేసి మూసి నదిలో పడేశాడని అన్నారు. మూడు సార్లు మూసి వద్దకు వెళ్లి శరీర భాగాలు పడేసాడు. ఆ తర్వాత తన భార్య కనబడటం లేదని మహేందర్ తన చెల్లికి విషయాన్ని చెప్పాడు. మహేందర్ చెల్లి భర్త నరేందర్ రెడ్డి కి అనుమానం కలిగి మిస్సింగ్ కింద పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. మహేందర్ బంధువు ఇచ్చిన ఇన్ఫర్మేషన్ తో మహేందర్ రెడ్డిని అరెస్ట్ చేశాం. ఘటన జరిగిన స్థలంలో పలు ఆధారాలు సేకరించడనీ జరిగింది. స్వాతి బాడినా లేదా ర మరో మహిళ అని నిర్ధారణకు డిఎన్ఎ టెస్ట్ నిర్వహిస్తాం. గతంలో గొడవలు విషయంలో వికారాబాద్ సొంత గ్రామంలో పోలీస్ కేసు నమోదు అయింది. పెద్దల సమక్షంలో గొడవ రాజీ కుదిరింది, ఆపై హైదరాబాద్ కు వచ్చారు. మహేందర్ రెడ్డి రాపిడో డ్రైవర్ గా పని చేస్తున్నాడు. గతంలో అమ్మాయి కాల్ సెంటర్లో పనిచేసేది తరచుగా ఫోన్ మాట్లాడుతుంటే అనుమానం వ్యక్తం చేశాడు. కేసును అన్ని కోణాల్లోనూ దర్యాప్తు చేస్తున్నామని డీసీపీ వెల్లడించారు.

## నూతన అడిషనల్ డీసీపీ అడ్మిన్‌గా బాధ్యతలు స్వీకరించిన సిహెచ్. కుశల్కర్



**సిద్దిపేట :** నూతన అడిషనల్ డీసీపీ అడ్మిన్ గా బాధ్యతలు స్వీకరించిన సిహెచ్. కుశల్కర్, పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేను అందజేశారు. కమిషనర్ అడిషనల్ డీసీపీ అడ్మిన్ గా బాధ్యతలు స్వీకరించినందుకు అభినందించారు.సిహెచ్. కుశల్కర్, 1995 ఎస్ఐగా పోలీస్ డిపార్ట్మెంట్లో అరంగేట్రం చేసినారు. ఉమ్మడి నిజాంబాద్ జిల్లాలో పనిచేశారు,2008 సంవత్సరంలో సీఐగా ప్రమోషన్ పొంది ఉమ్మడి నిజాంబాద్, మరియు హైదరాబాద్ సిటీలో పనిచేశారు. 2018 సంవత్సరంలో ఎసిపి గా ప్రమోషన్ పొంది సిసిఎస్ హైదరాబాద్ సిటీ, షాద్ నగర్, మహేశ్వరం ట్రాఫిక్ ఏసిపి గా పనిచేస్తూ అడిషనల్ ఎస్పీగా ప్రమోషన్ పొందారు.సిద్దిపేట అడిషనల్ డీసీపీ అడ్మిన్ గా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏఓ యాదమ్మ, గజ్వేల్ ఏసిపి నరసింహులు, సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, మొగిలి, శ్రీధర్ గౌడ్, ఇన్స్పెక్టర్లు వాసుదేవరావు, విద్యాసాగర్, ఉపేందర్, శ్రీను, మరియు కమిషనర్ కార్యాలయ సిబ్బంది తదితరులు మరియు పోలీస్ అధికారులు సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలు అందజేశారు.

# ఈ వయస్సులోను నాగార్జున ఇంత బిజీనా.. ఒకవైపు షోస్, మరోవైపు సినిమాలు



కెరీర్‌ని ఎప్పుడు ఎలా మలచుకోవాలో నాగార్జునకి తెలిసినంతగా ఎవరికి తెలియకపోవచ్చు. ఆయన ఫ్లాపులు వచ్చిన అధైర్యపడరు. ఈ వయస్సులోను కూడా ఉత్సాహంగా సినిమాలు, టీవీ షోస్, యాడ్స్‌తో బిజీ బిజీగా గడిపేస్తున్నారు. ఈ ఏడాది మల్టీ-స్టారర్ ప్రాజెక్టులు, పవర్‌ఫుల్ పాత్రలతో తెరపై ఆకట్టుకుంటూ, వెర్సటైల్ యాక్టింగ్‌తో సత్తా చాటుతున్నారు నాగ్. హీరోగా కాకుండా సపోర్టింగ్ పాత్రలు చేసిన కూడా అవి ప్రేక్షకులని ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. ఈ ఏడాది నాగార్జున కుబేర, కూలీ చిత్రాలతో ప్రేక్షకులని పలకరించగా, కుబేరలో పాజిటివ్ షేడ్స్ ఉన్న దీపక్ పాత్రలో నటించారు. కూలీ లో మాత్రం పవర్ ఫుల్ నెగటివ్ రోల్ సైమన్ గా కనిపించారు. స్టార్డమ్‌ను పక్కన పెట్టి, ఇతర హీరోల సినిమాల్లో ముఖ్యమైన పాత్రలు చేయడమంటే చిన్న విషయం కాదు. కానీ నాగార్జున ఆ ఛాలెంజ్ స్వీకరించి సత్తా చాటుతున్నారు. ఈ రెండు పాత్రల ద్వారా ఆయనకు టాలీవుడ్‌తో పాటు ఇతర ఇండస్ట్రీల్లోనూ మార్కెట్ పెరిగింది. ఇప్పుడు నాగార్జున తన కెరీర్‌లో ఓ మైలురాయిగా నిలవబోయే 100వ సినిమా కోసం సిద్ధమవుతున్నారు. ఈ సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇటీవల ఓ టాక్ షోలో మాట్లాడిన నాగార్జున, తన 100వ సినిమాకు తమిళ డైరెక్టర్ కార్తీక్ ను ఎంపిక చేసినట్టు తెలిపారు. ఈ సినిమా త్వరలోనే పూజా కార్యక్రమాలతో ప్రారంభం కానుంది. ప్రస్తుత సమాచారం ప్రకారం, ఇది యాక్షన్-ప్యాక్డ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా తెరకెక్కబోతోంది. "కింగ్ 100" అనే టైటిల్ పరిశీలిస్తున్నట్టు ప్రచారం జరుగుతుంది. మరోవైపు నాగార్జున బిజీ షెడ్యూల్ ఇక్కడితోనే ఆగలేదు. బిగ్ బాస్ సీజన్ 9 కు కూడా హోస్ట్‌గా కూడా వ్యవహరించనున్నారు. సెప్టెంబర్‌లో ఇది మొదలు కానుంది. ఒకవైపు రియాలిటీ షో షెడ్యూల్, మరోవైపు సినిమా షూటింగ్.. రెండింటినీ సమాంతరంగా నిర్వహించేందుకు నాగార్జున ప్లాన్ చేసుకున్నట్టు తెలుస్తుంది. మొత్తానికి 2025లో నాగ్ బిజీయెస్ట్ స్టార్‌గా మారారు. నాగార్జున తన 100వ సినిమాలో చాలా డైనమిక్ పాత్రలో కనిపించనున్నారట. ఎమోషన్స్, యాక్షన్, ఫ్యామిలీ డ్రామా అన్నీ కలగలిసిన ఈ చిత్రం ఆయన కెరీర్‌కు మైల్ స్టోన్‌గా మారాలని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు.

# బాలీవుడ్‌లో చాలా తక్కువ పారితోషికం.. పెద్ద సినిమాల్లో ఛాన్సుల్లేవ్!



హీరోయిన్ సిమ్రాన్ ఇండస్ట్రీకి వచ్చి నేటి(ఆగస్టు 25)కి 30 ఏళ్లు పూర్తవుతుంది. హర్‌జై అనే హిందీ చిత్రంతో 1995లో కెరీర్ ప్రారంభించింది సిమ్రాన్. బాలీవుడ్‌లో కన్నా సౌత్‌లోనే ఎక్కువ స్టార్‌డమ్ తెచ్చుకుంది. తెలుగు, తమిళ భాషల్లో అనేక సినిమాలు చేసింది. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. హిందీలో నేను గుల్మొహర్ అనే సినిమా చేశాను. ఆ మూవీ టీమ్ అంతా కూడా చాలామంచివారు. అదే సమయంలో మరో ప్రాజెక్ట్ కూడా చేశాను. కానీ, అక్కడ ఎవరితోనూ కనెక్ట్ కాలేకపోయాను. పైగా ఇక్కడ పాత్రకు నేను సూట్ అవుతానా? లేదా? అని లుక్ టెస్ట్ చేస్తుంటారు. అందుకు నేను అభ్యంతరమేమీ చెప్పను. ఓకే కానీ, కొందరు నాగురించి తెలియక.. పాత్రకు సరిపోతానో? లేదోనని వీడియో చేసి పంపించమంటారు. అంతేకాకుండా.. సౌత్ ఇండస్ట్రీలో ఇచ్చే రెమ్యునరేషన్‌లో పదో వంతు మాత్రమే చెల్లిస్తారు. అందుకే నా గురించి పూర్తిగా తెలుసుకున్నవారి దగ్గరే సినిమాలు చేయాలని నిర్ణయించుకున్నాను. టూరిస్ట్ ఫ్యామిలీ తర్వాత చిన్న, మధ్య తరహా సినిమా అవకాశాలు చాలానే వచ్చాయి. అందులోనూ మహిళా ప్రాధాన్యత ఉన్న స్క్రిప్టులే ఎక్కువ! కానీ, పెద్ద ప్రొడక్షన్ హౌస్ నుంచి, బడా దర్శకనిర్మాతల నుంచి మాత్రం ఒక్క ఆఫర్ కూడా రాలేదు. నా కెరీర్‌లో చాలా హిట్లు ఉన్నాయి. ఎంతోమంది యంగ్ టాలెంట్ నన్ను ఆదర్శంగా తీసుకుంటున్నందుకు సంతోషంగా ఉంది అని చెప్పుకొచ్చింది. ఈ ఏడాది సిమ్రాన్ ఫుల్ బిజీ. శబ్ధంతో అలరించిన ఆమె గుడ్ బ్యాడ్ అగ్లీలో అతిథి పాత్రలో మెరిసింది. టూరిస్ట్ ఫ్యామిలీతో సూపర్ హిట్టు అందుకుంది. ప్రస్తుతం ద లాస్ట్ వన్ అనే మూవీలో యాక్ట్ చేస్తోంది. విక్రమ్ సరసన నటించిన ధ్రువ నక్షత్రం ఇప్పటికీ విడుదలకు నోచుకోలేదు.



# పెద్ది సినిమాను తిరస్కరించిన నటి

ప్రస్తుతం ఇండియాలోనే టాప్ స్టార్లలో ఒకడు రామ్ చరణ్. ఆర్‌ఆర్‌ఆర్ సినిమాతో అతను అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు సంపాదించాడు. అలాంటి హీరో సినిమాలో కీలక పాత్ర చేయమంటే ఏ నటి అయినా సంతోషంగా ఒప్పుకుంటుంది. కానీ మలయాళ నటి స్వశిక మాత్రం చరణ్ కొత్త చిత్రం పెద్ది కోసం అడిగితే నో చెప్పేసిందట. ఆ చిత్ర బృందం నుంచి తనను మళ్లీ మళ్లీ అడిగినా ఆ సినిమా చేయను అనేసిందట. ఇంత క్రేజీ ప్రాజెక్టులో నటించడానికి ఆమెకు వచ్చిన అభ్యంతరం ఏంటి అనిపించడం సహజం. ఐతే ఇందులో ఆమెకు ఆఫర్ చేసింది చరణ్ తల్లి పాత్ర అట.స్వశిక వయసు ప్రస్తుతం 33 ఏళ్లే. రామ్ చరణ్‌కేమో 40 ఏళ్లు వచ్చేశాయి. స్వశిక తమిళ, మలయాళ భాషల్లో కొన్ని మిడిలేజ్డ్ పాత్రలు చేసిన మాట వాస్తవం. ఆమె ఎక్కువగా క్యారెక్టర్ రోల్సే చేస్తోంది. అంత మాత్రాన చరణ్ కంటే ఏడేళ్లు తక్కువ వయసున్న అమ్మాయిని తనకు తల్లిగా నటించమని అంటే ఫీలవ్వకుండా ఉంటుందా? తాను ఇప్పుడే ఆ తరహా పాత్రలు చేయాలనుకోవడం లేదని.. అందుకే ఆ సినిమాకు ఎన్నిసార్లు అడిగినా ఓకే చెప్పలేదని స్వశిక వెల్లడించింది. స్వశిక 2009 నుంచి సినిమాల్లో నటిస్తోంది. తమిళంలో వాగై అనే చిత్రంతో ఆమె కథానాయికగా పరిచయం అయింది. తర్వాత తమిళం, మలయాళంలో పలు చిత్రాల్లో నటించింది. తెలుగులోనూ ఎటు చూసినా నువ్వే అనే చిన్న సినిమాలో నటించింది స్వశిక. ఐతే ఈ మధ్య తమిళం, మలయాళంలో ఆమె చేసిన కొన్ని క్యారెక్టర్ రోల్స్ బాగా క్లిక్ అయ్యాయి. ముఖ్యంగా సూరి హీరోగా చేసిన మామన్ చిత్రంలో ఆమె చేసిన అక్క పాత్రకు చాలా పేరొచ్చింది. అదే సమయంలో ఆమె తెలుగులోకి తమ్ముడు చిత్రంతో రీ ఎంట్రీ ఇచ్చింది. ఇందులో అడవిలో ట్రక్కు నడిపే వెరైటీ పాత్రలో నటించింది స్వశిక. కానీ ఆ చిత్రం డిజాస్టర్ కావడంతో ఆమెకు తెలుగులో బ్రేక్ రాలేదు. చరణ్ సినిమాలో తల్లి పాత్ర చేస్తే మంచి పేరే వచ్చేదేమో కానీ.. అది తన వయసుకు తగ్గ పాత్ర కాకపోవడంతో నో చెప్పింది. ప్రస్తుతం తమిళంలో ఆమె సూర్య హీరోగా నటిస్తున్న కరుప్పు చిత్రంలో ఓ కీలక పాత్రలో నటిస్తోంది. తమిళం, మలయాళంలో ఆమె చేతిలో చాలా సినిమాలే ఉన్నాయి.

# కూలీ, వార్ 2 చిత్రాలు ఆ చిన్న సినిమా ముందు తేలిపోయాయా.. ఇది కదా సక్సెస్ అంటే..




ఇప్పుడు సినిమా ఇండస్ట్రీలో ఒక కొత్త ట్రెండ్ నెలకొంది . పెద్ద హీరోలు, భారీ బడ్జెట్, గ్రాండియర్ సెట్‌లు, హైఎండ్ గ్రాఫిక్స్, పాన్ ఇండియా రిలీజ్‌లతో తెగ హంగామా చేస్తున్నారు. కానీ ఈ డిజైన్‌లో ఒక పెద్ద లోపం కనిపిస్తోంది, అదే "కథ". సినిమాకు ప్రాణం కథే అయినా, ఈ మధ్యకాలంలో దాన్ని పక్కనబెట్టి మార్కెటింగ్ అండ్ మ్యాగ్నిట్యూడ్ మీదే ఫోకస్ పెరిగిపోతోంది. ఫలితంగా, వందల కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన సినిమాలు కథ లేకపోవడంతో డిజాస్టర్‌గా మిగులుతున్నాయి. అదే సమయంలో మంచి కథతో రూపొందిన చిన్న సినిమాలు మాత్రం ప్రేక్షకులని ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. ఆ కోవలోకే వస్తుంది సు ఫ్రమ్ సో. సు ఫ్రమ్ సో , ఓ కన్నడ హారర్ కామెడీ చిత్రం కాగా, ఆగస్టు 8న విడుదలైన ఈ సినిమా తెలుగులో మైత్రి మూవీ మేకర్స్ ద్వారా ప్రేక్షకుల ముందుకొచ్చింది. పెద్ద హైప్ లేకుండా రిలీజైనప్పటికీ, సినిమా విడుదలైన మొదటి రోజు నుంచే బలమైన మౌత్ టాక్‌ను సంపాదించింది. కేవలం రూ.6 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం ఇప్పటివరకు రూ.35 కోట్లు వసూలు చేయడం గమనార్హం. అది కూడా ఎక్కువగా కన్నడ వెర్షన్ నుంచే. తెలుగులోనూ ఈ సినిమాకు భారీ స్పందన లభిస్తోంది. మూడు వారాలు దాటినా ఇంకా థియేటర్లలో హౌస్‌ఫుల్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. వార్ 2 (ఎన్టీఆర్ -హృతిక్ రోషన్ కాంబో) ,కూలీ (రజినీకాంత్ %-% నాగార్జున కాంబో) వంటి పాన్ ఇండియా బిగ్గీలను కూడా బాక్సాఫీస్ పరంగా పక్కకు నెట్టి సు ఫ్రమ్ సో చిత్రం బాక్సాఫీస్‌ని షేక్ చేస్తుంది. రెండు భారీ పాన్ ఇండియా చిత్రాల నడుమ విడుదలైన ఈ చిత్రం లాభాల బాట పట్టడం నిజంగా గొప్ప విషయం. సు ఫ్రమ్ సో సినిమా విషయానికి వస్తే.. జెపి తుమినాడ్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో జెపి తుమినాడ్, షనీల్ గౌతమ్, రాజ్ బి శెట్టి, ప్రకాష్ తుమినాడ్, సంధ్య అరకెరె లు కీలక పాత్రలు పోషించారు. అలాగే ఈ సినిమాని కన్నడలో శశిధర్ శెట్టి బరోడా, రవి రాయ్ కైలాస, రాజ్.బి. శెట్టి లు నిర్మించగా తెలుగులో మైత్రి మూవీ మేకర్స్ విడుదల చేసారు.. చిన్న సినిమాగా వచ్చిన ఈ చిత్రం మంచి విజయం సాధించడంతో ఇది కదా అసలైన సక్సెస్ అంటే అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS. published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512